నమస్తే తెలంగాణ ఖమ్మం

వాతావరణం
గరిష్ఠం 31°
కనిష్ఠం 09°

ఆదివారం 7, జనవరి 2018 ntnews.com ntkhammam.com పేజీలు : 20

భూసర్వేకు రైతులు సహకరించాలి

- తహసీల్దార్ జీ. కృష్ణ
- జాతీయ రహదారి నిర్మాణానికి సర్వే పనులు షురూ
- త్వరలో నష్టపరిహారం కోసం రైతులతో అధికారుల సమావేశం

5



భూసేకరణ సర్వే చేస్తున్న రెవెన్యూ బృందం





అశ్వాపురం మండల కుమ్మరిగూడెం గ్రామం వద్ద మిషన్ భగీరథ పైపులైన్ పనులు పరిశీలిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, (ఇన్‌సెట్‌లో) తిరుమలాయపాయం మండలంలోని మాదిరిపురంలో జరిగిన మిషన్‌భగీరథ పనుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న వైస్ చైర్మన్ వేముల ప్రశాంతరెడ్డి వేదికపై మంత్రి తుమ్మల, వైరా, డోర్నకల్ ఎమ్మెల్యేలు మదన్‌లాల్, రెడ్యానాయక్, జడ్పీ చైర్‌పర్సన్ కవిత

భగీరథ.. మహాయజ్ఞం..

24 వేల ఆవాసాలకు స్వచ్ఛమైన తాగునీరు...

వివరాలు మధ్యపేజీలో..

- రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల
- ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన నీరు సీఎం కేసీఆర్ సంకల్పం..
- పనులు అత్యంత వేగంగా పూర్తయ్యేలా చర్యలు...
- ఈ నెల 25లోగా పనులు పూర్తిచేయాలి...
- భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి
- ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటన
- తిరుమలాయపాలెం, మణుగూరు, అశ్వాపురం మండలాల్లో భగీరథ పనుల పరిశీలన.. అధికారులతో సమీక్ష

రాష్ట్ర ప్రభుత్వం మహాయజ్ఞంలా చేపట్టిన మిషన్ భగీరథతో 24 వేల ఆవాసాలకు తాగు నీరందించనున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం మంత్రి తుమ్మల, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్ రెడ్డి, సీఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్ ఖమ్మం జిల్లా తిరుమలాపాలెం మండలం మాదిరిపురం వద్ద, మణుగూరు, అశ్వాపురం మండలాల్లో మిషన్ భగీరథ పనులు పరిశీలించారు. అనంతరం పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మాదిరిపురం భగీరథ పనుల తీరుపై ప్రశాంత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు నత్తనడకగా సాగడంపై అధికారులను నిలదీశారు. పనులు చేయలేకపోతే వెళ్లిపోవాలని హెచ్చరించారు. ప్రతి ఇంటికీ నల్లా ద్వారా సురక్షిత నీరు అందజేయాలనేదే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పమని అన్నారు. అటవీ అనుమతులన్నీ వచ్చాయని పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ నెల 25లోగా సాధ్యమైనంత వరకు పూర్తిచేయాలని మిగిలిన పనులను వచ్చే నెల మొదటి వారం లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.
–మణుగూరు/తిరుమలాయపాలెం, నమస్తేతెలంగాణ

2

క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకోవద్దు

సీపీ తఫ్సీర్ ఇక్బాల్



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీపీ తఫ్సీర్ ఇక్బాల్

- తిరుమలాయపాలెంలో ఆత్మహత్యల నివారణపై అవగాహన సదస్సు
- హాజరైన డ్వాక్రా మహిళలు, ఉద్యోగులు, విద్యార్థులు

గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపుతాం

- కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీలో ఎంపీ పొంగులేటి, ఎమ్మెల్యే అజయ్‌కుమార్
- లబ్ధిదారుల ఇంటికి వెళ్లి చెక్కుల అందజేత
- 'పాలెం'లో రెండో రోజుకు చేరిన మహాకార్యం
- వాడవాడలా హారతులు పట్టి స్వాగతం పలుకుతున్న మహిళలు

13



కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందిస్తున్న ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే అజయ్


మధ్యాహ్న భోజన వర్కర్ల మధ్య విభేదాలు

భోజనం లేక ఇబ్బంది పడిన విద్యార్థులు

అల్పాహారం తయారుచేసి పెట్టిన ఉపాధ్యాయులు



ఇరువర్గాలతో మాట్లాడుతున్న ఎస్సై



అల్పాహారాన్ని వడ్డిస్తున్న ఉపాధ్యాయులు

బోనకల్లు, జనవరి 6 : పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారుచేసే విషయంలో మధ్యాహ్న భోజన వర్కర్ల మధ్య వివాదాలు చోటుచేసుకోవడంతో 236 మంది విద్యార్థులు శనివారం అర్ధాకలితో అలమటించారు. వివరాల్లోకెళ్తే.. మండల పరిధిలోని జానకీపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం గ్రామంలోని సంధ్యా గ్రూపు సభ్యులు తయారుచేస్తున్నారు. గత రెండుసంవత్సరాలుగా ఈ గ్రూపుసభ్యుల్లోని బొల్లెపోగు పద్మ, విజయమ్మ, మార్తమ్మలు తయారుచేస్తున్నారు. అయితే ఈ గ్రూపులోని మరో ఏడుగురుసభ్యులు తాము కూడా మధ్యాహ్నభోజనం తయారు చేస్తామని చెప్పడంతో వీరిమధ్య గత కొన్నినెలలుగా విభేదాలు తలెత్తాయి. ఎస్ఎంసీ కమిటీలో చిలకా మంగమ్మ, బొల్లెపోగు సీతమ్మ, పున్నమ్మ, రుద్రపోగు ఈశ్వరమ్మ, కోట సుశీల, గద్దల వీరమ్మ, సుశీలను ఈ ఏడాది ఏప్రిల్ 23వరకు మధ్యాహ్నభోజనం తయారుచేయాలని తీర్మానం చేసుకున్నారు. అప్పటినుంచి శుక్రవారం వరకు భోజనాన్ని తయారు చేస్తున్నారు. మరో ముగ్గురుసభ్యులు మొదటినుంచి తామే భోజనం తయారు చేస్తున్నామని, తమకే హక్కు కల్పించాలని మరోసారి ఎస్ఎంసీ కమిటీతో తీర్మానం చేయించుకున్నారు. ఈ క్రమంలో శనివారం ఉదయం పాఠశాల ప్రారంభంకాగానే రెండువర్గాల వారు భోజనం తయారు చేసేందుకు పాఠశాలకు చేరుకున్నారు. తామే భోజనం వండుతామని ఒకరికొకరు ఇన్‌చార్జి హెచ్ఎం హరిప్రసాద్‌ను కోరారు. ఈ విషయంతో ఇరువర్గాల మధ్య వాగ్వివాదం చోటుచేసుకోవడంతో గ్రామంలోని రాజకీయ పార్టీల నాయకులు రంగప్రవేశం చేశారు. దీంతో వివాదం మరింత పెరిగింది. ఈక్రమంలో బోనకల్లు ఎస్సై ఇంద్రసేనారెడ్డి పాఠశాలకు చేరుకొని ఇరువర్గాలను పాఠశాల నుంచి వెళ్లగొట్టారు. దీంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కాస్తా నిలిచిపోయింది. ఈ విషయాన్ని ఎస్సై ఇంద్రసేనారెడ్డి, ఇన్‌చార్జి హెచ్ఎం హరిప్రసాద్‌లు ఎంఈవోకు సమాచారాన్ని తెలియజేశారు. మధ్యాహ్న భోజనం సమయం మించిపోతుండడంతో పాఠశాల ఉపాధ్యాయులే ముందుకొచ్చి అల్పాహారాన్ని వారే తయారుచేసి స్వయంగా విద్యార్థులకు పెట్టారు. మధ్యాహ్నం సమయంలో ఆకలితో ఉన్న విద్యార్థులకు ఈ అల్పాహారం చేయడంతో అర్ధాకలితో ఇబ్బందులు పడ్డామని విద్యార్థులు ఆవేదన వ్యక్తంచేశారు. ఇంత జరుగుతున్నా మండల అధికారులు రాకపోవడంతో విద్యార్థి తల్లిదండ్రులు అధికారులపై, మధ్యాహ్న భోజనవర్కర్లపై మండిపడ్డారు.

13న తిరుమలాయపాలెం మండలంలో...

మంత్రి హరీష్‌రావు పర్యటన

మంత్రి తుమ్మల నాగేశ్వరావు వెల్లడి



మాదిరిపురంలో మండల టీఆర్ఎస్ నాయకులతో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

తిరుమలాయపాలెం, జనవరి 6 : రాష్ట్ర భారీ నీటి పారుదలశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఈనెల 13వ తేదీన తిరుమలాయపాలెం మండలంలో పర్యటించనున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. మండలంలోని మాదిరిపురంలో శనివారం టీఆర్ఎస్ మండల నాయకుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. శ్రీభక్తరామదాసు ఎత్తిపోతల పథకం రెండోదశ గ్రామాల్లో మంత్రి హరీష్‌రావు పర్యటిస్తారని చెప్పారు. సుబ్లేడు గ్రామపంచాయతీ శివారు గోనే తండ వద్ద శ్రీభక్తరామదాసు ఎత్తిపోతల పథకం రెండోదశ పంప్‌హౌజ్‌ను పరిశీలిస్తారని తెలిపారు. అనంతరం మండలంలోని కాకరవాయి చెరువులో పూజలు చేస్తారని వివరించారు. తర్వాత సభలో ప్రసంగిస్తారని పేర్కొన్నారు. మంత్రి హరీష్‌రావు పర్యటనకు తగిన ఏర్పాట్లుచేయాలని నాయకులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి పర్యటన ఏర్పాట్లపై నాయకులతో సమీక్షించారు. అనంతరం టీఆర్ఎస్ నాయకులు కాకరవాయి వెళ్లి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు నల్లమల్ల వెంకటేశ్వరావు, సాధు రమేష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు బోడ మంగీలాల్, కొండబాల వెంకటేశ్వర్లు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ మద్దినేని మదు, మండల పార్టీ నాయకులు కట్యూరి శ్రీనివాసరెడ్డి, సోమయ్య, కాకరవాయి సర్పంచ్ నల్లగట్టు యల్లయ్య పాల్గొన్నారు.

క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకోవద్దు...

పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్

తిరుమలాయపాలెం, జనవరి 6 : క్షణికావేశంలో ఎవ్వరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని ఖమ్మం పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ ఉద్బోధించారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో శనివారం తిరుమలాయపాలెంలో ఆత్మహత్యల నివారణపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఏవైనా ఇబ్బందుల వల్ల మానసికంగా వత్తిడి ఏర్పడినప్పటికి ఓపిక, సహనం వహించాలని సూచించారు. సమస్యలు ఎదురైనప్పుడు వాటిని ఎదుర్కొని పరిష్కారానికి కృషిచేయాలని విజ్ఞప్తిచేశారు. క్షణికావేశానికి లోనై ఆత్మహత్యలకు పాల్పడితే బంగారు జీవితం పోగుట్టుకుంటారని, వీరిపై ఆధారపడేవారు వీధిన పడాల్సివస్తుందని వివరించారు. క్షణకావేశానికి లోనైన వారిపట్ల ప్రేమ, జాలి అనురాగంతో వ్యవహరిస్తే వారిని ఆత్మహత్యల నుంచి కాపాడవచ్చునని తెలిపారు. మానసిక వైద్యనిపుణులు బాలచంద్ర సుంకు, సతీష్ బాబు మాట్లాడుతూ ప్రజల ఆత్మహత్యలకు కారణాలు, వాటి నివారణకు తీసుకోవల్సిన చర్యలను వివరించారు. ఈ సదస్సులో ఖమ్మంరూరల్ ఏసీపీ పి.నరేష్‌రెడ్డి, రూరల్ సీఐ తిరుపతిరెడ్డి, తిరుమలాయపాలెం ఎస్ఐ సర్వయ్య పాల్గొన్నారు. డ్వాక్రా మహిళలు, ప్రజలు, ఉద్యోగులు అధికసంఖ్యలో సదస్సుకు హాజరయ్యారు.

ఈనెల 21, 22 తేదీల్లో ఉద్యోగుల ఆటలపోటీలు

పద్మను హత్యచేసిన భర్తను కఠినంగా శిక్షించాలి

టీఎన్‌జీవో నగర కమిటీ సమావేశంలో రామయ్య



సమావేశంలో మాట్లాడుతున్న రామయ్య

ఖమ్మం సిటీ, జనవరి 6 : తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ నగర కమిటీ కార్యవర్గ సభ్యులు జిల్లా కార్యవర్గానికి వెన్నుదన్నుగా నిలవాలని టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షులు పొట్టపెంజర రామయ్య పేర్కొన్నారు. శనివారం టీఎన్‌జీవోస్ ఫంక్షన్‌హల్‌లో జరిగిన ఖమ్మం నగర కమిటీ కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలో ఉద్యోగుల సంఖ్య అధికంగా ఉన్నారు. కావున నగర కమిటీ వారి పూర్తి వివరాలను సేకరించి ఉంచాలని, వారి సమస్యల పట్ల ఎల్లప్పుడు అందుబాటులో ఉండి పరిష్కరించాలని ఆయన పేర్కొన్నారు. ఈనెల 21, 22తేదీలలో జరుగబోయే ఉద్యోగుల ఆటల పోటీలలో నగర కమిటీ ఉద్యోగులు ముఖ్య పాత్ర పోషించాలని ఆయన అన్నారు. టీఎన్‌జీవోస్ ఖమ్మం నగర కమిటీ టేబుల్ క్యాలెండర్ తయారీకి పూర్తి సమాచారం జిల్లా కమిటీకి అందజేయాలని ఆయన కోరారు. నగర కమిటీ చేపట్టబోయే కార్యక్రమాలపై చర్చించారు. టీఎన్‌జీవోస్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ల తయారీ కొరకు నిధులకు సంబంధించి వారు చర్చించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలోని ఇందిరానగర్‌కు చెంఇన బీ పద్మ మరణం పట్ల సంతాపం తెలిపారు. ఖమ్మం జిల్లా పరిషత్ కార్యాలయంలో టైపిస్టుగా విధులు నిర్వర్తిస్తున్న పద్మను పాశవికంగా హతమార్చిన ఆమె భర్తను కఠినంగా శిక్షించి పద్మ ఆత్మకు శాంతి చేకూరేల చర్యలు తీసుకోవాలని అధికారులను జేఏసీ చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యులు బీ వెంకటేశ్వరరావు, టీఎన్‌జీవోస్ నగర అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాస్, కార్యదర్శి శ్రీధర్, ట్రెజరర్ దస్రూ, టీఎన్‌జీవోస్ జిల్లా కార్యదర్శి బాలకృష్ణ, జయపాల్, కే శ్రీనివాస్, ఆయూష్ ప్రకాష్, రమణయాదవ్, చందూ, శ్రీకాంత్, నగర కమిటీ సభ్యులు రాజు, రామకృష్ణ, అఖిల్, రాంకుమార్, ప్రచార కార్యదర్శి ఎడ్లపల్లి రమేష్‌కుమార్, సమంత, జరీనాబేగం, ఉషారాణి, సువర్చల తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే వాహనాలు సీజ్..

ట్రాఫిక్ ఏసీపీ సదానిరంజన్



సమావేశంలో మాట్లాడుతున్న ట్రాఫిక్ ఏసీపీ సదానిరంజన్

ఖమ్మం క్రైం, జనవరి 6 : ఖమ్మం నగరంలో రోజురోజకు పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా దుకాణాల ఎదుట పార్క్ చేసే వాహనాలు నిబంధనలు అతిక్రమిస్తే సీజ్ చేస్తామని ట్రాఫిక్ ఏసీపీ సదానిరంజన్ అన్నారు. శనివారం కస్బాబజార్ ప్రాంతంలో గల భవన, దుకాణ యజమానులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కస్బాబజార్ ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యల పట్ల వారికి సూచనలు చేశారు. రోడ్డుకు ఇరువైపుల ఎనిమిది అడుగుల దూరంలో తెలుపురంగు గీతలను, 10అడుగుల దూరంలో పసుపు రంగు గీతలను మార్క్ చేయాలన్నారు. పసుపురంగు గీతలోపల టూవీలర్స్ 45 డిగ్రీ కోణంలో పార్క్ చేయాలని సూచించారు. ఫోర్ విల్లర్స్ వాహనాలను తెలుగురంగు గీతలోపల మాత్రమే పార్క్ చేయాలన్నారు. ప్రతిషాపులోపలికి వెళ్లడానికి 3అడుగుల మార్గాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మార్కింగ్ జరిగిన తర్వాత గీతలు అతిక్రమించి పార్క్‌చేసిన వాహనాలను సీజ్ చేసి జరిమానా విధిస్తామన్నారు. ట్రాఫిక్ సమస్యలను అధిగమించడానికి దుకాణదారులు, ప్రజలు సహకరించాలని కోరారు.


రేషన్ బియ్యం పట్టివేత



బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న డీటీ

సత్తుపల్లి రూరల్, జనవరి 6 : పట్టణ పరిధిలోని మహాత్మగాంధీ రోడ్డులో అక్రమంగా నిల్వఉంచిన మూడుక్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై డీటీ రాములు శుక్రవారం రాత్రి పట్టుకున్నారు. వీధికి చెందిన కే.వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఇంట్లో నిల్వఉంచిన బియ్యాన్ని సమాచారం మేరకు తెలుసుకున్న సంఘటనస్థలాన్ని చేరుకుని బియ్యాన్ని స్వాధీనం చేసుకుని వెంకటేశ్వర్లుపై 6ఏ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కోర్టును తనిఖీ చేసిన జిల్లా అదనపు జడ్జీ



జడ్జీకి గౌరవ వందనం చేస్తున్న పోలీసు సిబ్బంది

మధిర, నమస్తేతెలంగాణ, జనవరి 6 : మధిర మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టును శనివారం ఖమ్మం జిల్లా అదనపు జడ్జీ ఎన్.ప్రేమలత తనిఖీ చేశారు. మధిర మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టుకు వచ్చిన ఆమెకు పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతరం ఆమె కోర్టులోని రికార్డులను తనిఖీచేశారు. సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వారికి పలుసూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో మధిర మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రధాన జడ్జీ బీ.రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్యంతో ముత్తారం వీఆర్ఏ మృతి



హుస్సేన్ (ఫైల్)

ముదిగొండ, జనవరి 6 : మండల పరిధిలోని ముత్తారం గ్రామ వీఆర్ఏ(షేక్‌సింద్) షేక్ హుస్సేన్(72) అనారోగ్యంతో శనివారం మృతిచెందాడు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. హుస్సేన్ మృతిచెందిన విషయం తెలిసిన వెంటనే తహసీల్దార్ ఎం రమాదేవి, నయాబ్ తహశీల్దార్ టీ కరుణాకర్‌రెడ్డి వనం వారికృష్ణాపురంలోని ఆయన స్వగృహంలో హుస్సేన్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబీకులను ఓదార్చారు. శాఖాపరంగా హుస్సేన్ కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన వీఆర్ఏలు, వీఆర్‌వోలు, ముత్తారం గ్రామ సర్పంచ్ తుపాకుల యెలగొండస్వామి, ముదిగొండ సొసైటీ చైర్మన్ బత్తుల వెంకట్రావు, మాజీ సర్పంచ్ ముంద్ర అప్పారావు తదితరులు హుస్సేన్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

సంక్షేమ పథకాలకు చిరునామా తెలంగాణ

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో ఎంపీ పొంగులేటి, ఎమ్మెల్యే పువ్వాడ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం వ్యవసాయం, జనవరి6 : ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేసే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్‌లు అన్నారు. శనివారం సాయంత్రం నగరంలోని ఎంపీ పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఎంపీ పొంగులేటి, ఎమ్మెల్యే పువ్వాడ ఆధ్వర్యంలో సంయుక్తంగా రూపొందించిన 2018 సంవత్సర క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ పొంగులేటి మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల సమస్యలను అధ్యయనం చేసిన సీఎం కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కార్మికులు మొదలు కొని పారిశ్రామికుల వరకు అన్ని వర్గాల వారికి పథకాలలో సముచిత స్థానం కల్పించడం జరిగిందన్నారు. తాను, ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ సంయుక్తంగా 25వేల క్యాలెండర్లను రూపొందించడం జరిగిందన్నారు. ప్రతి ఇంటికి ఈ క్యాలెండర్‌ను అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మరి కొద్ది రోజుల్లోనే మరిన్ని క్యాలెండర్లను ముద్రించి ప్రజలకు అందజేయడం జరుగుతుందన్నారు. 2018 సంవత్సరంలో ప్రజలందరు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్పొరేషన్ ఉపమేయర్ బత్తుల మురళీప్రసాద్, కార్పొరేటర్లు కమర్తపు మురళి, పగడాల నాగరాజు, చావా నారాయణరావు, కర్నాటి కృష్ణ, కూరాకుల వలరాజు, మందడపు మనోహర్, నీలం జయమ్మ, దోరేపల్లి శ్వేత, లక్ష్మీసుజాత, రుడావత్ రమాదేవి, మేడా ప్రశాంతలక్ష్మి, పోట్ల శశికళ, కొత్తపల్లి నీరజ, హనుమాన్, చేతుల నాగేశ్వరరావు, గాజుల వసంత, ఆళ్ల నిరీషారెడ్డి, వీరస్వామి రమణమ్మ, కొప్పెర సరమిత, రుద్రగాని శ్రీదేవి, కనకం లక్ష్మి, పోతుగంటి వాణి, నాయకులు ఆకుల మూర్తి, కృష్ణచైతన్య, బచ్చు విజయ్‌కుమార్, రమేష్, ప్రసాద్, రామకృష్ణారెడ్డి, శేషగిరిరావు, కీసర పద్మాజారెడ్డి, లింగాల కమల్‌రాజు, బొర్రా రాజశేఖర్, మాటేటి రామారావు, పొట్ల వీరేందర్, రవికాంత్, కొల్లి పద్మ, షర్మిళాసంపత్, కొంగర జ్యోతిర్మయి, వడ్డెబోయిన శ్రీనివాస్‌తో పాటు ఆయా డివిజన్లకు చెందిన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కిమ్స్ వైద్యశాలలో అరుదైన ఆపరేషన్..

క్యాన్సర్ సోకిన కిడ్నీ పూర్తిగా తొలగించిన వైద్యులు

వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ గంగరాజు


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ గంగరాజు బృందం

ఖమ్మం, నమస్తేతెలంగాణ : ఖమ్మంలోని కిమ్స్ హాస్పిటల్‌లో అరుదైన శస్త్ర చికిత్సల పరంపర కొనసాగుతున్నది. హైదరాబాద్ తరహాలో అన్నిరకాల ఆపరేషన్స్ ఖమ్మంలోనే నిర్వహిస్తూ అనేకమందికి ప్రాణం పోస్తున్నరు. ఇటీవల నాలుగు రోజుల క్రితం మహబూబాబాద్ జిల్లా కాంపెల్లి మండలం సీరోలు గ్రామానికి చెందిన బాణోత్ కాంతి (55) అనారోగ్యంతో కిమ్స్ దవాఖానాకు వచ్చింది. అన్నిరకాలుగా పరీక్షించిన వైద్యులు ఆమె కుడి కిడ్నీకి క్యాన్సర్ సోకిందని తేల్చారు. ఇక్కడే ఆపరేషన్ నిర్వహించాలని సదరు రోగి కుటుంబ సభ్యులు కోరారు. తక్షణమే స్పందించిన కిమ్స్ వైద్యులు డాక్టర్ గంగరాజు నేతృత్వంలో ఆపరేషన్ నిర్వహించి, రోగి కుడి కిడ్నీని పూర్తిగా తొలగించారు. యూరాలజిస్ట్ డాక్టర్ అశోక్, అనస్తీషియా డాక్టర్ రవి, నెఫ్రాలజిస్ట్ డాక్టర్ మురళి దాదాపు నాలుగు గంటలు శ్రమించి విజయవంతంగా సర్జరీ నిర్వహించారు. ప్రస్తుతం రోగి క్షేమంగా ఉన్నదని కిమ్స్ వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ గంగరాజు మాట్లాడుతూ రోగి కుడి కిడ్నీకి క్యాన్సర్ సోకి ఆమె ప్రాణానికి ప్రమాదమని తెలిసికూడా ప్రతిష్టాత్మకంగా ఆపరేషన్ నిర్వహించామన్నారు. హైదరాబాద్ తరహాలో వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతోనే తమ దవాఖానా వైద్యులు కష్టపడి నిరుపేద కుటుంబానికి చెందిన బీ కాంతి అనే మహిళకు ప్రాణదానం చేశారని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లో పేద, మధ్యతరగతి వర్గాలకు తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో డాక్టర్ అశోక్, డాక్టర్ పవన్, డాక్టర్ గౌతం పాల్గొన్నారు.

అడ్తీ వ్యాపారుల సమస్యల పట్ల

మంత్రి హరీష్‌రావు సానుకూల స్పందన


వినతిపత్రం అందిస్తున్న వ్యాపారులు

ఖమ్మం వ్యవసాయం : వ్యవసాయ మార్కెట్‌లలో అడ్తీదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి టీ హరీష్‌రావు హామీ ఇవ్వడం జరిగిందని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ దిగుమతి శాఖ అధ్యక్షుడు వీరెల్లి యుగంధర్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌లో మంత్రి హరీష్‌రావును రాష్ట్ర అడ్తీదారుల సంఘం నాయకులతో కలుసుకుని వినతిపత్రం అందించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 58 ద్వారా ఎదురయ్యే కొన్ని ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. సమస్యలను సానుకూలంగా ఆలకించిన మంత్రి తప్పకుండా న్యాయం జరిగే విధంగా చూస్తానని తెలియజేయడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వంతోనే అడ్తీదారుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే పువ్వాడ

అజయ్ నేటి పర్యటనలు..



ఖమ్మం నమస్తే తెలంగాణ : ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ ఆదివారం పలు కార్యక్రమాలలో పాల్గొంటారని ఆయన వ్యక్తిగత సహయకుడు రవికిరణ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:30గంటలకు రఘునాథపాలెం, చింతగుర్తి, వేపకుంట్ల గ్రామాలలో షాదీముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తారు. సాయంత్రం 5:30గంటలకు నగరంలోని 8,22,23,24,25,26 డివిజన్‌లలో ముగ్గుల పోటీల బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. రాత్రి 7:30గంటలకు షాదీఖానాలో జాతీయ కరాటే పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేస్తారు. 8గంటలకు భక్తరామదాసు కళాక్షేత్రంలో జరిగే స్వరరాగసుధా ఆధ్వర్యంలో జరిగే సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటారు.

ప్రభుత్వ పాఠశాలలో 'వెజ్ బిర్యాని'


విద్యార్థినులకు బిర్యానీ తినిపిస్తున్న ఎమ్మెల్యే పువ్వాడ అజయ్

రఘునాథపాలెం, జనవరి6 : ప్రభుత్వ పాఠశాలల్లో చదివుకునే విద్యార్థులకు మంచి విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేసింది. ఇంటిని మరిపించి ప్రభుత్వ పాఠశాలలో చదువుతో పాటు విద్యార్థులకు మంచి ఆహారాన్ని అందించే భాగంగా వెజ్ బిర్యాని కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ మేరకు శనివారం మండలంలోని రాంక్యాతండా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వెజ్ బిర్యాని అందించే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. విద్యార్థులకు వడ్డించిన వెజ్ బిర్యాని ముందుకు ఎమ్మెల్యే ఆరగించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అంతేకాక విద్యార్థులకు ఎమ్మెల్యే స్వయంగా తన చేతులతో తినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాలోతు శాంత, జడ్పీటీసీ అజ్మీరా వీరునాయక్, ఎంపీడీవో ఏలూరి శ్రీనివాసరావు, తహసీల్దార్ తిరుమలాచారి, పాఠశాల హెచ్‌ఎం పీ జయరాజు తదితరులు ఉన్నారు.

ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావుకు సన్మానం..


ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావును సన్మానిస్తున్న బాబునాయక్

ఖమ్మం కమాన్‌బజార్, జనవరి6 : ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావుకు ఘన సన్మానం లభించింది. శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఆడిటోరియంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్ ఖమ్మం బ్రాంచ్ ఆధ్వర్యంలో కేంద్ర కమిటీ సభ్యులు బాబునాయక్ సీఎండీ ప్రభాకర్‌రావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాబునాయక్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పుడు విద్యుత్ రంగం లోటులో ఉండేదని సీఎండీ ప్రభాకర్‌రావు విద్యుత్ రంగ అభివృద్ధికి కృషి చేసి ప్రస్తుతం మిగులు విద్యుత్ దిశగా తీర్చిదిద్దారన్నారు. ఈ కార్యక్రమంలో టీఈఏ సంఘం నాయకులు రమేష్ తదితరులున్నారు.

'బ్లూమింగ్ మైండ్స్'లో ఘనంగా ఫ్రూట్స్ ఫెస్టివల్ డే


ఫ్రూట్ ఫెస్టివల్ డే కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

రఘునాథపాలెం, జనవరి6 : ఖమ్మం నగరం ఒకటవ డివిజన్ పరిధిలో గల బ్లూమింగ్ మైండ్స్ సెంట్రల్ స్కూల్‌లో శనివారం ఫ్రూట్స్ ఫెస్టివల్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రకాల పండ్లు ప్రదర్శనలో ఉంచి వాటి పేర్లను చిన్నారులకు తెలియజేశారు. ఏఏ పండు ఆరోగ్యానికి ఏ విధంగా మేలు చేస్తుందో పాఠశాల కరస్పాండెంట్ అశోక్‌రెడ్డి చిన్నారులకు వివరించారు. చిన్నారులు వివిధ పండ్ల ఆకారాలను ధరించి ప్రదర్శనగా చూపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఆయాలకు ముగిసిన శిక్షణ తరగతులు..

రఘునాథపాలెం : ఖమ్మం నగరం టేకులపల్లి ప్రాంతం శ్రీదుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా ప్రాంగణంలో గత రెండు రోజులుగా నూతన అంగన్‌వాడీ ఆయాలకు జరుగుతున్న శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. మహిళా శిశు సంక్షేమ శాఖలో ఇటీవలే జరిగిన అంగన్‌వాడీ ఎంపికల్లో జిల్లా వ్యాప్తంగా 7ప్రాజెక్టుల పరిధిలో 139మందిని ఆయాలుగా ఎంపిక చేశారు. ఈ మేరకు నూతనంగా ఎంపికైన ఆయాలకు రెండు రోజులుగా టేకులపల్లి మహిళా ప్రాంగణంలో శిక్షణ అందిస్తున్నారు. చివరిరోజ శిక్షణ కార్యక్రమంలో డీడబ్ల్యూవో రాయపూడి వరలక్ష్మి పాల్గొని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆయాలు నిర్వర్తించాల్సిన విధులు, చిన్నారులు ఆడించే విధానాలపై శిక్షణ అందించారు. చిన్నారులను ఆడించే ఆటలను ప్రత్యక్షంగా చేసి చూపారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో విష్ణువందన, సిబ్బంది పాల్గొన్నారు.

అబ్బురం..స్వదేశీ చేనేత హస్తకళ..


వస్తు ప్రదర్శనలో పాల్గొన్న వినియోగదారులు

ఖమ్మం కల్చరల్ : కలంకారి కళాఖండాలు...కొయ్యబొమ్మలు...హైద్రాబాద్ ముత్యాలు..రోజ్‌వుడ్, ఇత్తడి వస్తువులు, అనేక రకాల చేనేత వస్త్రాలు, హస్త కళలు గ్రామీణ కళాకారుల నైపుణ్యాన్ని చాటుతున్నాయి. స్వదేశీ హ్యాండీక్రాఫ్ట్ సొసైటీ ఆధ్వర్యంలో నగరంలోని టీటీడీ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న చేనేత హస్తకళా ప్రదర్శన సందర్శకులను ఆకట్టుకుంటోంది. గద్వాల్, వెంకటగిరి, జరీ చీరలు మగువ మదిని దోచేస్తున్నాయి. సుమారు వంద స్టాల్స్‌లో ఏర్పాటు చేసిన పలు రకాల చేనేత వస్త్రాలు, హస్త కళల స్టాల్స్‌లో సందర్శకులు కిటకిటలాడుతున్నారు. ఈ ప్రదర్శన ఈనెల 10 వరకు కొనసాగుతుందని, జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కళాకారులను ప్రోత్సహించాలని ఎగ్జిబిషన్ నిర్వాహకులు చిరంజీవి, రాంబాబులు కోరారు. కనుమరుగవుతున్న గ్రామీణ కళలను ఆదరించి, కళాకారులను ఆదుకోవాలని వారు కోరారు.

రేషన్ షాపుల్లో పక్కాగా 'ఈ-పాస్'

రఘునాథపాలెం, జనవరి6 : రేషన్ దుకాణాల్లో సరుకులు పక్కదారి పట్టకుండా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న బయోమెట్రిక్ విధానం రేషన్ షాపుల్లో పక్కాగా అమలౌతోంది. ఈ-పాస్ విధానాన్ని వినియోగదారులకు చేరువ చేసి రేషన్ అక్రమాలను అరికట్టేందుకు అధికారులు అన్ని షాపుల్లో అమలు చేస్తున్నారు. కాగా ఖమ్మం జిల్లాలో జనవరి 1వ తేదీ నుంచి ఈ విధానం రేషన్‌షాపుల్లో అమలవుతుండగా సివిల్ సప్లై అధికారులు షాపులన్నీ పర్యటించి ఈ పాస్ విధానాన్ని ప్రారంభిస్తున్నారు. ఇప్పటికే ఖమ్మం అర్బన్ పరిధిలో 60కి పైగా షాపుల్లో ఈ బయోమెట్రిక్ విధానం అమలువుతున్నట్లు ఖమ్మం అర్బన్ సవిల్ సప్లై డీటీ విజయ్‌బాబు తెలిపారు. రోజుకు 10-15షాపులు పర్యటించి ఈ పాస్ మిషన్లలో సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టాల్ చేసి డీలర్లకు రేషన్ పంపిణీ విధానాన్ని చూపెడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం నాయకులు షేక్ ఇబ్రహీం, షేక్ ఉస్మాన్, షేక్ జాని తదితరులు ఉన్నారు.



పాండురంగాపురంలో బయోమెట్రిక్ ద్వారా రేషన్ పంపిణీని ప్రారంభిస్తున్న డీటీ విజయ్‌బాబు

విద్యార్థినులు ధైర్యంగా ఫిర్యాదు చేయండి : సీఐ అంజలి

ఖమ్మం క్రైం, జనవరి6 : విద్యార్థినీలు ఈవ్ టీజింగ్‌పై ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, మహిళలకు అండగా షీబృందాలు ఎప్పుడు అందుబాటులో ఉంటాయని షీటీమ్ ఇన్‌చార్జ్ సీఐ అంజలి అన్నారు. శనివారం నగరంలోని నయాబజార్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో షీటీమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి షీటీమ్ ఇన్‌చార్జ్ సీఐ అంజలి, ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మహిళల భద్రతకు రాష్ట్రప్రభుత్వం పెద్దపీఠ వేసిందని, దీనిలో భాగంగా షీటీమ్‌లు ఏర్పాటు చేసి కళాశాలలు, పాఠశాలలు, రద్దీ ప్రాంతాలు, బస్టాండ్, రైల్వే స్టేషన్‌లలో ఈవ్‌టీజింగ్‌కు పాల్పడే వ్యక్తులపై నిఘా వేయడంతో పాటు యువతులను వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థినీలు సమస్య తలెత్తితే తల్లిదండ్రులు, అధ్యాపకుల సహాయంతో షీటీమ్‌లు సంప్రదించాలని వారు తెలిపారు. అనంతరం హ్యాక్ ఐ యాప్ గురించి విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నవీనజ్యోతి, త్రీటౌన్ ఎస్సై శ్రీనివాసరావు, షీటీమ్ బృందం ఎస్‌డీ రంజాన్, సీహెచ్ ప్రభాకర్‌రావు, వీ విమల, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతున్న సీఐ అంజలి

క్షణికావేశంలో ఆత్మహత్యలొద్దు..

రఘునాథపాలెం : క్షణకావేశానికి గురై ఆత్మహత్యలు చేసుకొని నమ్ముకున్న కుటుంబాలకు తీరని శోకాన్ని మిగల్చవద్దని ఖమ్మం అర్బన్ సీఐ కత్తురోజు నాగేంద్రాచారి సూచించారు. ఖమ్మం అర్బన్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం నగర శివారు బొమ్మ ఇంజనీరింగ్ కళాశాలలో ఆత్మహత్యల నివారణపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా అర్బన్ సీఐ నాగేంద్రాచారి పాల్గొని ఆత్మహత్యలతో జరిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. క్షణకావేశానికి లోనైన వారిపట్ల ప్రేమ, జాలి అనురాగంతో వ్యవహరిస్తే వారిని ఆత్మహత్యల నుంచి కాపాడవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మ కళాశాల యాజమాన్యం బొమ్మ రాజేశ్వరరావు, బొమ్మ సత్యప్రసాద్, లెక్చరర్లు పాల్గొన్నారు.

సైకిల్ షెడ్డు నిర్మాణానికి భూమిపూజ..

రఘునాథపాలెం : ఖమ్మం నగరం వెలుగుమట్ల అర్బన్ పార్క్‌లో సైక్లింగ్‌కు అవసరమైన సైకిల్ షెడ్డు నిర్మాణానికి శనివారం జిల్లా ఫారెస్ట్ అధికారి సునీల్ హెరామత్ భూమిపూజ చేశారు. జిల్లా కలెక్టర్ నిధులతో 50సైకిళ్లను కొనుగోలు చేసి పార్క్‌ను సందర్శించే వారికి అందుబాటులో ఉంచనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాగా సైకిళ్లను పార్క్ చేసేందుకు అవసరమైన షెడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీవో ప్రకాశరావు, ఎఫ్‌ఆర్‌వో ప్రసాదరావు, ఎఫ్‌ఎస్‌వో ఎం వేణు తదితరులు పాల్గొన్నారు.

10వ తేదీన 37వ డివిజన్‌లో ముగ్గుల పోటీలు

మామిళ్లగూడెం : సంక్రాంతి పురస్కరించుకొని 10న నగరంలోని 37వ డివిజన్‌లో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు డివిజన్ టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు పసుమర్తి రాంమోహన్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు పోటీలు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. పాల్గొనే మహిళలు ముగ్గులకు సంబంధించిన మెటీరియల్ వెంట తెచ్చుకోవాలన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను దక్కించుకున్న వారికి రూ.3,116, 2,116, 1,116ల చొప్పున అందజేయడం జరుగుతుందన్నారు. పాల్గొనే ప్రతి ఒక్కరి కన్సోలేషన్ అందిస్తామన్నారు. విజేతలుగా నిలిచిన వారికి ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామన్నారు. ఆసక్తి గల మహిళలు ఈనెల 9వ తేదీలోపు సెల్ నెం 98666 43022, 99515 34267 నందు సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

'ఎస్‌ఎఫ్‌ఎస్'లో కంటి వైద్య శిబిరం విజయవంతం



చిన్నారులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

రఘునాథపాలెం : బల్లేపల్లిలో గల ఎస్‌ఎఫ్‌ఎస్‌లో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. నగరానికి చెందిన అఖిల కంటి వైద్యశాల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలను నిర్వహించారు. 13వందల మంది విద్యార్థులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించినట్లు కరస్పాండెంట్ అల్లం ప్రతాప్‌రెడ్డి తెలిపారు. విద్యార్థి దశలోనే కంటి సమస్యలను గుర్తించి పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని పాఠశాల ప్రిన్సిపాల్ బొంతు ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువులు జోసఫ్, అఖిల కంటి వైద్యశాల వైద్యులు డాక్టర్ రాజేష్, రవికిరణ్, సరిత, కో-ఆర్డినేటర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

'టీ మాస్' ఫోరంతో మాకు ఏ సంబంధం లేదు..

మామిళ్లగూడెం, జనవరి6 : తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక (టీ-మాస్‌ఫోరం)తో మాకు ఎలాంటి సంబంధం లేదని గంగపుత్ర సంఘం నాయకులు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 7న నగరంలోని 48వ డివిజన్‌లో సమావేశం ఉందని, కరపత్రిక రూపొందించడం జరిగిందని, దానిలో తమ సంఘం నాయకుల పేర్లను ముద్రించడం సరికాదని వారు ఖండించారు. తమ అనుమతి లేకుండా ఇలాంటి పేర్లు పెట్టడం సమంజసం కాదని 46వ డివిజన్ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు, గంగపుత్ర సంఘం ప్రధాన కార్యదర్శి కన్నం ప్రసన్నకృష్ణ ఆరోపించారు. రానున్న రోజుల్లో తమ అనుమతి లేకుండా పేర్లను కాని, సంఘం నాయకుల పేర్లను కాని ప్రచురించవద్దని సూచిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో గంగపుత్ర సంఘం నాయకులు బీ గోపాల్, ఉపేందర్ తదితరులున్నారు.

టీఈఈఏ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్ఈ రమేష్

ఖమ్మం కమాన్‌బజార్, జనవరి6 : తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్ 2018 డైరీని ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ రమేష్ ఆవిష్కరించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎన్‌పీడీసీఎల్ సర్కిల్ కార్యాలయంలో టీఈఈఏ కేంద్ర కమిటీ సభ్యులు బాబునాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. సందర్భంగా ఎస్ఈ రమేష్ మాట్లాడుతూ..విద్యుత్ రంగంలో ఇంజనీర్స్ కష్టపడి పనిచేసి ప్రజల ఆదరాభిమానాలను పొందాలన్నారు. జిల్లాలో ఉద్యోగులందరి కృషి మూలంగానే 24 గంటల విద్యుత్ సరఫరా అందించగలిగామని తెలిపారు. కార్యక్రమంలో డీఈ టెక్నికల్ నంబూరి రామారావు, ట్రాన్స్‌కో డీఈలు తిరుపతి, వేణుగోపాల్, టీఈఈఏ బ్రాంచ్ సెక్రటరీ కే రాకేష్, ఏఈటీ రూప, ఎస్‌పీఎం ఏడీఈ రమేష్, ఏఈ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

అనాథ శవానికి అంత్యక్రియలు..

మామిళ్లగూడెం : గత కొద్ది రోజులుగా ధీర్ఘకాల వ్యాధితో బాధపడుతున్న ఓ అనాథ మహిళ మృతి చెందగా, అన్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో కొద్ది రోజులుగా దీర్ఘకాల వ్యాధితో బాధపడుతున్న మహిళ మృతి చెందడంతో సదరు మహిళ మృతదేహాన్ని వైద్యశాల సిబ్బంది మార్చురీలో భద్రపరిచారు. ఈ మృతురాలికి సంబంధించి ఎవరు రాకపోయినందున ఓపీ పోలీసులు అన్నం ఫౌండేషన్‌కు సమాచారం అందజేశారు. ఈ సమాచారాన్ని అందుకున్న అన్నం ఫౌండేషన్ నిర్వాహకుడు అన్నం శ్రీనివాసరావు సిబ్బంది సహాయంతో మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ సిబ్బంది నాగుల్‌మీరా, ముస్తఫా, సాగర్, రాంబాబు, ఉషారాణి, మంగమ్మ, లక్ష్మి, వీరభద్రం, రవి పాల్గొన్నారు.

న్యాయపరమైన హక్కుల సాధనే లక్ష్యం..

మయూరిసెంటర్ : ముస్లింల న్యాయపరమైన హక్కుల సాధన కోసం ముస్లిం హక్కుల పోరాట సమితి నిరంతరం పనిచేస్తుందని సంఘాన్ని విస్తరింపచేయడంలో భాగంగా కమిటీలను నియమించడం అభినందనీయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ ఖమర్ అన్నారు. శనివారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2008 ఎంహెచ్‌పీఎస్ ఆవిర్భవించిందని, రాష్ట్ర కన్వీనర్ సయ్యద్ రహీమ్ పటేల్ సారథ్యంలో రాష్ట్రంలో గల అన్ని జిల్లాల్లో జిల్లా కమిటీల ఏర్పాటులో భాగంగా జిల్లా కన్వీనర్‌గా సలీమ్ అహ్మద్, నగర అధ్యక్షునిగా నసీర్ అజామ్, ప్రధాన కార్యదర్శిగా రియాసత్, ఉపాధ్యక్షులుగా సయ్యద్ ఫారూఖ్, ఇలియాజ్‌లను నియమించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర సలహాదారుడు సయ్యద్ జాని పాల్గొన్న ఈ విలేకరుల సమావేశంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

'మహాజన మహిళ శక్తి' సంఘం కమిటీ ఎన్నిక

మయూరిసెంటర్, జనవరి6 : మహాజన బిల్డింగ్ వర్కర్స్ యూనియన్‌కు అనుబంధ సంఘమైన మహాజన మహిళ శక్తి సంక్షేమ సంఘం జిల్లా కమిటీని ఎన్నుకున్నట్లు బిల్డింగ్ వర్కర్ రాష్ట్ర అధ్యక్షుడు సంజీవరావు, మహిళ జిల్లా కన్వీనర్ కనకం ధనలక్ష్మిలు పేర్కొన్నారు. శనివారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మహిళ స్థితిగతులు మెరుగుపడేందుకు ఈ సంఘం ద్వారా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కమిటీలను వేయడం జరిగిందని వారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సంఘం గౌరవ సలహాదారులు నాగయ్య, నాగభూషణరావు, నర్సమ్మ, ఉమ, ఉప్పమ్మ, రోజ, ఆశాకుమారి, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

అనాథ చిన్నారులకు హెచ్‌డీబీ ఔదార్యం..

మయూరిసెంటర్ : అనాథ చిన్నారులను ఆదుకునేందుకు హెచ్‌డీబీ ఫైనాన్స్ సర్వీస్ ముందుకు వచ్చి తమ ఔదార్యాన్ని చాటుకుంది. శనివారం నగరంలోని థెరిస్సా సేవా సంస్థలో గల అనాథ చిన్నారులకు ఒక నెల ఆహార సముదాయాలు, పండ్లు, రొట్టెలను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో బ్యాంక్ సేల్స్ మేనేజర్ మురళి, ఎమ్మార్పీఎస్ కేంద్ర సంఘం నాయకులు బచ్చలకూర వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు నర్సింహారావు, సంస్థ కో ఆర్డినేటర్ రాజేష్, రాజు, కోటయ్య పాల్గొన్నారు.

అర్చక ఉద్యోగుల పట్ల అలసత్వం వీడాలి..

ఖమ్మం కల్చరల్ : అర్చక ఉద్యోగుల పట్ల సానుకూల వైఖరితో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వరాలిచ్చి, వేతన వ్యవస్థను తీసుకొచ్చినప్పటికీ దానిని అమలు చేయడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగుల జాక్ కన్వీనర్ గంగు భానుమూర్తి విమర్శించారు. శనివారం నగరంలోని కాల్వొడ్డు ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాపడారు.జీఓ 577ను ఈనెల 10 వరకు పూర్తి స్థాయిలో అమలు చేయకుంటే ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు పాల్గొన్నారు.

కేంద్రం తీరుకు నిరసనగా రిలే దీక్షలు..

మయూరిసెంటర్, జనవరి6 : ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదింపచేస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం నేటి వరకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని, అందుకు నిరసనగా తెలంగాణ మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో విడతల వారీగా ఆయా ప్రాంతాలలో ఒక్క రోజు రిలే దీక్షలను చేపట్టనున్నట్లు తెలంగాణ మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు చారి శ్రీరామ్ అన్నారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం ఆనాడు మాయమాటలు చెప్పి బిల్లును ఆమోదించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు.

జక్కేపల్లి ఎంపీటీసీ బరిలో 'ఆ ఇద్దరు'

- టీఆర్ఎస్ అభ్యర్థిగా వీరభద్రమ్మ
- సీపీఎం అభ్యర్థిగా బానోతు భారతి


టీఆర్ఎస్ అభ్యర్థి బానోతు వీరభద్రమ్మ


సీపీఎం అభ్యర్థి బానోతు భారతి

కూసుమంచి, నమస్తే తెలంగాణ, జనవరి 6 : జక్కేపల్లి ఎంపీటీసీ ఉప ఎన్నికకు ఇద్దరు అభ్యర్థులు బరిలో ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ధన్‌రాజ్ తెలిపారు. జక్కేపల్లి ఎంపీటీసీ ఉప ఎన్నికకు డిసెంబర్ 27నుంచి జనవరి 2వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగగా, నలుగురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు. టీఆర్ఎస్ అభ్యర్థిగా బానోతు వీరభద్రమ్మ, టీడీపీ అభ్యర్థిగా బానోతు సక్కి, సీపీఎం అభ్యర్థిగా బానోతు భారతి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బోడా ఉపేంద్రమ్మలు నామినేషన్ దాఖలు చేశారన్నారు. ఆ తరువాత జనవరి 5న టీడీపీ అభ్యర్థి బానోతు సక్కి, కాంగ్రెస్ అభ్యర్థి బోడా ఉపేంద్రమ్మలు ఉపసంహరించుకున్నారని తెలిపారు. ఈనెల 6న శనివారం ఎవరు నామినేషన్‌ను ఉపసంహరించుకోలేదని దీంతో ఇద్దరు అభ్యర్థులు బరిలో ఉన్నారని తెలిపారు. టీఆర్ఎస్ నుంచి బానోతు వీరభద్రమ్మ, సీపీఎం పార్టీ అభ్యర్థిగా బానోతు భారతిలు బరిలో ఉన్నట్లు ఆర్వో ధన్‌రాజ్ ప్రకటించారు.

ఈనెల 11న పోలింగ్.. 13న ఫలితాలు

ఉపసంహరణ కార్యక్రమం ముగిసిన అనంతరం ఇద్దరు అభ్యర్థులు బరిలో ఉండటంతో ఎన్నిక జరగడం ఖాయమైంది. అప్పటివరకు టీఆర్ఎస్ పార్టీ ఏకగ్రీవం అయ్యే అవకాశాలున్నాయని భావించినప్పటికి సీపీఎం పార్టీ అభ్యర్థి విత్‌డ్రా చేసుకోకపోవడంతో ఎన్నిక అనివార్యమైంది. దీంతో సంబంధిత అధికారులు పోలింగ్‌కు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈనెల 11న పోలింగ్, 13న లెక్కింపు ఉంటుంది. అధికారులు పోలింగ్‌కు సిద్ధమవుతున్నారు.

నేటినుంచి ఎన్నికల ప్రచారం షురూ..

జక్కేపల్లి ఉపఎన్నికకు ఇద్దరు అభ్యర్థిలు బరిలో ఉండటంతో పొలింగ్ జరిగనుంది. ఈ మేరకు సంబంధిత ఆయా పార్టీల నాయకులు ఆదివారం నుంచి ప్రచారం ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అటు టీఆర్ఎస్ పార్టీ, ఇటు సీపీఎం పార్టీలు ప్రచారం ప్రారంభించనున్నారు.

రెండు గ్రామాల్లో బందోబస్తు

జక్కేపల్లి ఎంపీటీసీ ఉప ఎన్నిక ప్రచార కార్యక్రమం ఆదివారం నుంచి ప్రారంభం అవుతున్న సందర్భంలో కూసుమంచి పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నట్లు సమాచారం. జక్కేపల్లి ఎంపీటీసీ పరిధిలో మల్లేపల్లి, జక్కేపల్లి గ్రామ పంచాయతీలున్నాయి. అందులో మల్లేపల్లి హైపర్ సెన్సిటీవ్ గ్రామంగా ప్రభుత్వాధికారులు గుర్తించగా, జక్కేపల్లి సెన్సిటీవ్ గ్రామంగా గుర్తించారు. అంతేకాకుండా మంత్రి తుమ్మల నియోజకవర్గం కావడంతో ఎలాంటి అవాంచనీయ సంఘటన చోటు చేసుకుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకుగాను పోలీస్‌శాఖ బందోబస్తు ఏర్పాటుచేసే అవకాశం ఉంది. ఈమేరకు ఖమ్మం రూరల్ ఏసీపీ నరేష్‌రెడ్డి సంబంధిత కూసుమంచి ఎస్ఐ రఘుతో ఎన్నిక గురించి చర్చించినట్లు సమాచారం.

ఇద్దరూ గతంలో ఓడిన అభ్యర్థులే...

జక్కేపల్లి ఎంపీటీసీ ఉపఎన్నికకు అనుకోకుండా ఒక సంఘటన చోటు చేసుకుంది. ఉపఎన్నికకు నలుగురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా, అందులో ఇద్దరు అదే ఎంపీటీసీ స్థానానికి గత ఎన్నికల్లో వివిధపార్టీల తరుపు పోటీచేసి ఓటమిచెందిన వారు కాగా, మరో ఇద్దరు కొత్త అభ్యర్థులు. అయితే అందులో ఇద్దరు అభ్యర్థులు నామినేషన్‌ను విరమించుకోగా, గతంలో ఒకేసారి పోటీచేసిన ఇద్దరు అభ్యర్థులు బరిలో నిలవడం గమనార్హం. 2014లో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో జక్కేపల్లి ఎంపీటీసీ స్థానానికి కాంగ్రెస్ నుంచి ఆజ్మీర బుజ్జి, టీడీపీ నుంచి బానోతు వీరభద్రమ్మ, సీపీఎం నుంచి బానోతు భారతిలు పోటీపడ్డారు. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి అజ్మీర బుజ్జి టీడీపీ పార్టీ అభ్యర్థి వీరభద్రమ్మపై 77ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. సింగిల్‌గా పోటీచేసిన కాంగ్రెస్ విజయం సాధించగా, రెండవస్థానంలో టీడీపీ నిలిచింది. వైసీపీ మద్దతుతో బరిలో నిలిచిన బానోతు భారతి మూడవ స్థానంలో నిలిచింది. అయితే ఎంపీటీసీ బుజ్జి, రెండోస్థానంలో నిలిచిన వీరభద్రమ్మ టీఆర్ఎస్ పార్టీలో మంత్రి తుమ్మల సమక్షంలో చేరారు. గత కొద్దిరోజుల క్రితం బుజ్జి మృతిచెందగా అనివార్యమైన ఉప ఎన్నికకు తిరిగి ఆమెపై బరిలో నిలిచిన బానోతు వీరభద్రమ్మ టీఆర్ఎస్ తరుపున, సీపీఎం నుంచి బానోతు భారతి పోటీలో నిలిచారు.

భూసర్వేకు రైతులు సహకరించాలి : తహసీల్దార్

సూర్యాపేట టూ ఖమ్మం 'బైపాస్'

త్వరలో రైతులతో రెవెన్యూ అధికారుల సమావేశం


భూసేకరణ చేస్తున్న సర్వే బృందం

కూసుమంచి, నమస్తే తెలంగాణ, జనవరి 6 : సూర్యాపేట టూ ఖమ్మం జాతీయ రహదారి నిర్మాణంపై స్పష్టత వచ్చింది. కూసుమంచి మండలంలో బైపాస్‌గా నిర్ణయించగా, ఆ భూమి సర్వే చేసేందుకు రెవెన్యూ టీం రంగంలోకి దిగింది. సర్వేచేసి భూసేకరణ కార్యక్రమం చేపట్టాలని రెవెన్యూ అధికారులు ఏర్పాట్లుచేశారు. ఈ మేరకు మండల రెవెన్యూ సర్వే కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. సూర్యాపేట-ఖమ్మం జాతీయ రహదారి నిర్మాణం కోసం కావాల్సిన భూ సేకరణ కార్యక్రమాన్ని కూసుమంచి తహసీల్దార్ జి.కృష్ణా, సర్వేశాఖ ఏడీఏ రాము ప్రారంభించారు. కూసుమంచి మండలంలోని నాయకన్‌గూడెం నుంచి మునిగేపల్లి గ్రామం సరిహద్దు వరకు నేషనల్ హైవే అథారటీ సంస్థ నిర్ణయించిన భూ రూట్ మ్యాప్ ఆధారంగా రెవెన్యూ అధికారులు భూసేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా మునిగేపల్లి గ్రామంలో సర్వే ప్రారంభించారు. ఎన్‌హెచ్ఐఏ అధికారులు నిర్ణయించిన హద్దులలో సంబంధిత భూమిని సర్వే చేసి, ఆ రైతు పేరుతో భూసేకరణ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. సర్వే పూర్తి కాగానే ఆయా గ్రామాలకు సంబంధించిన రైతులతో రెవెన్యూ అధికారులు భూసేకరణ కార్యక్రమాన్ని చర్చించే అవకాశం ఉంది. రైతుల అభీష్టం మేరకు భూసేకరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

రోడ్డు నిర్మాణానికి సహకరించాలి : తహీసల్దార్

సూర్యాపేట టూ ఖమ్మం జాతీయ రహదారి నిర్మాణానికి రైతులు సహకరించాలని కూసుమంచి తహసీల్దార్ జి.కృష్ణ కోరారు. శనివారం మునిగేపల్లి గ్రామంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. జాతీయ రహదారి నిర్మాణం ఎన్నో ఏళ్ల నుంచి ఊరిస్తూ వచ్చిందని, ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వంలో ఆర్అండ్‌బీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పట్టుబట్టి జాతీయ రహదారిని నిర్మాణం చేయించారని అన్నారు. భూములిస్తున్న రైతులకు మంచి ధరను ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రైతులు భూసేకరణ కార్యక్రమానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ అంజన్‌రావు, గిర్ధావర్ లక్ష్మణ్, నర్సమాంబ, వీఆర్వో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

త్రీఆర్స్ నిరంతర ప్రక్రియగా సాగించాలి

- విద్యార్థుల్లో సామర్థ్యాలు పెరిగాయి...
- నివేదికల ఆధారంగా ప్రత్యేక ప్రణాళికలు
- రాష్ట్ర మానిటరింగ్ బృందం సమీక్షలో డీఈఓ వాసంతి


రాష్ట్ర మానిటరింగ్ బృందం సమీక్షలో మాట్లాడుతున్న డీఈఓ వాసంతి

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 6 : ప్రతి విద్యార్థి కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, త్రీఆర్స్(చదవడం, రాయడం, నేర్చుకోవడం)ను నిరంతర ప్రక్రియగా సాగించాలని జిల్లా విద్యాధికారి డీ వాసంతి సూచించారు. జిల్లాలో అభ్యసన అభివృద్ధి కార్యక్రమ అమలు తీరు తెన్నులపై రాష్ట్రస్థాయి మానిటరింగ్ బృందాలు రెండు రోజుల పర్యవేక్షణ జరిపిన అనంతరం శనివారం నగరంలోని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులలో తెలుగు, ఆంగ్లం, గణితం, సబ్జెక్టులలో కనీస సామర్థ్యాలు సాధించేందుకు ఆగస్టు నుంచి డిసెంబర్ వరకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఎక్కడైనా అవరోధాలు ఆటంకాలు ఉంటే వాటిని అధిగమించి కృషిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలోని పాఠశాలలపై పర్యవేక్షణ నిరంతరం జరిగేలా ప్రయత్నించాలని, వీరితో పాటు మండల విద్యాధికారులు, సెక్టోరల్ అధికారులు పాఠశాలల పర్యవేక్షణ జరపాలని స్పష్టంచేశారు. విద్యాశాఖ మార్గదర్శకాలను అనుసరించి స్కూల్స్ బ్యాగ్స్ బరువు విద్యార్థులు చదివే తరగతి వారి వయసుకు తగినట్లు ఉండాలని సూచించారు. అదనపు నోట్ పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్ లేకుండా శ్రద్ధ వహించాలని, లేకుంటే శారీరక ఎదుగుదలకు అవరోధంగా మారుతుందన్నారు.

ప్రత్యేక ప్రణాళికలు...

రెండోరోజు నగరంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, కేజీబీవీ, మోడల్ స్కూల్స్‌ను తనిఖీచేశారు. ఈ తనిఖీల్లోని అంశాలను కొన్ని స్కూల్స్‌లో రికార్డులు నిర్వహించని అంశాలను, విద్యార్థులు గైడ్‌లు వినియోగిస్తున్న అంశాలను వివరించారు. ఈఅంశాల వారిగా ఆయా పాఠశాలలో విద్యార్థులు ఇంకా మెరుగైన తీరు కనబర్చేలా ప్రత్యేక ప్రణాళికలను నివేధికల ఆధారంగా రూపొందించాలని సంబంధిత ఎంఈఓలకు, ప్రధానోపాధ్యాయులకు సూచించారు. రాష్ట్ర మానిటరింగ్ బృంద సభ్యులు నోడల్ ఆఫీసర్ జి మల్లిఖార్జున శర్మ, సీనియర్ రాష్ట్ర పరిశీలకులు వై వెంకటరెడ్డి, నారాయణ, శ్రీనివాస్, శేషు, రాంబాబు జిల్లాలో పరిశీలించిన పాఠశాలలో అమలవుతున్న అభ్యసన అభివృద్ధి కార్యక్రమం, సీసీఈ విధానం, స్కూల్ బ్యాగ్స్ బరువు, తదితర అంశాలపై విశ్లేషిస్తూ నివేదికను అందజేశారు. జిల్లా మానిటరింగ్ బృందంలో ప్రధానోపాధ్యాయుల కనపర్తి వెంకటేశ్వర్లు, ఆర్ వీరాస్వామి, వెంకట్రామిరెడ్డి, రాజేశ్వరరావు, అప్పారావు, పుల్లయ్య, యాలమూడి రవీందర్ అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ మానిటరింగ్ అధికారి ఎండీ సర్ధార్ పాష, జిల్లాలోని ఎంఈఓలు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

2.20 లక్షల టన్నుల.. పామాయిల్ గెలల సేకరణే లక్ష్యం

- 4 వేల హెక్టార్లలో సాగు విస్తీర్ణం పెంపు
- సాగుపై ఆసక్తి పెంచేందుకు రైతులకు శిక్షణ
- 18.49 ఫార్ములాతో రైతుల ఆనందం
- సంస్థ ఎండీ వీరబ్రహ్మయ్య వెల్లడి

అశ్వారావుపేట, నమస్తేతెలంగాణ, జనవరి 6 : ఈ ఏడాది 2.20లక్షల టన్నుల పామాయిల్ గెలల సేకరణ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు ఆయిల్‌ఫెడ్ ఎండీ వీరబ్రహ్మయ్య తెలిపారు. అశ్వారావుపేట ఫ్యాక్టరీకి 80వేల టన్నులు, దమ్మపేట పామాయిల్ ఫ్యాక్టరీకి 1.40లక్షల టన్నులు గెలలను కేటాయించినట్లు చెప్పారు. ఈమేరకు శనివారం ఆయన స్థానిక పామాయిల్ ఫ్యాక్టరీని సందర్శించారు. ఫ్యాక్టరీ ప్రగతిని పర్యవేక్షించారు. అనంతరం నారంవారిగూడెం పామాయిల్ నర్సరీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్నరోజుల్లో 4వేల హెక్టార్లలో పామాయిల్ సాగు విస్తీర్ణం పెంచేందుకు దృష్టి సారించామని, ఇప్పటికే 1,050హెక్టార్లు పూర్తి అయ్యిందని అన్నారు. మిగతా లక్ష్యాన్ని అతి త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. రైతులను పామాయిల్ సాగువైపు ఆసక్తి చూపించేందుకు ప్రత్యేక శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నామని, పామాయిల్ సాగు, వాటి ప్రయోజనాలు, ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు, అంతర పంటలు, అదనపు ఆదాయం వంటి అంశాలను వివరించటంతో పాటు ఫ్యాక్టరీ, పామాయిల్ తోటలను క్షేత్రస్థాయిలో ప్రదర్శించి అవగాహన కల్పించనున్నామని చెప్పారు. ఇతర జిల్లాలలోనూ పామాయిల్ సాగు విస్తీర్ణం పెంపునకు చర్యలు తీసుకుంటున్నామని, ఎంపిక చేసిన జిల్లాలోని 183మండలాల్లో సర్వే జరుగుతున్నట్లు వివరించారు. పామాయిల్ సాగుకు ప్రధానంగా భూగర్భ జలాలు అందుబాటులో ఉండాలని, నీటి సౌకర్యం ప్రధానంగా ఉండాలని తెలిపారు. పామాయిల్ గెలల ధర నిర్ణయ కమిటీ (కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ టీమ్)కు కనీస మద్దతు ధర రూ.10వేలు ఉండాలని నివేదిక అందించామని తెలిపారు. ప్రస్తుతం ఆయిల్‌ఫెడ్ నర్సరీలో రైతులకు 1.50లక్షల పామాయిల్ మొక్కలు అందుబాటులో ఉన్నాయని, వచ్చే ఏడాదికి మరో 4లక్షల మొక్కలను ఉత్పత్తి చేసేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి కోసం ప్రతిపాదనలు అందించినట్లు స్పష్టంచేశారు. ఈ సమావేశంలో ఆయిల్‌ఫెడ్ సీనియర్ మేనేజర్ సుధాకర్‌రెడ్డి, డివిజనల్ ఆఫీసర్ రాజశేఖర్‌రెడ్డి, అశ్వారావుపేట, దమ్మపేట ఫ్యాక్టరీ మేనేజర్లు బాలకృష్ణ, శ్రీకాంత్‌రెడ్డి, సబావత్ శంకర్, వెంకటేష్, ప్రవీణ్‌రెడ్డి, ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

చేతిపంపు నిర్మాణానికి శంకుస్థాపన

వైరా, నమస్తే తెలంగాణ, జనవరి 6 : వైరాలోని రాజశేఖర్‌నగర్ లోని 17వ వార్డులో చేతిపంపు నిర్మాణానికి సోమవరం (వైరా) సర్పంచ్ బానోత్ వాలి శనివారం శంకుస్థాపన చేశారు. వైరా ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ నిధులతో నూతనంగా నిర్మించే చేతిపంపు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కట్టా కృష్ణార్జున్‌రావు, తన్నీరు జ్యోతి, నాగేశ్వరరావు, మాదినేని ప్రసాద్, సూర్యదేవర శ్రీధర్, బానోత్ క్రిష్ణ, మిట్టపల్లి సత్యంబాబు, షేక్ పాషా, ముదిగొండ్ల పుల్లయ్య, లింగారావు, వెంకటగౌడ్, అప్పారావు, తిరపతిరావు, నాగేశ్వరరావు, ఇలాసాగరం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


చేతిపంపును ప్రారంభిస్తున్న సర్పంచ్ వాలి

వెంపటి క్రిష్ణ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ

వైరా, నమస్తే తెలంగాణ, జనవరి 6 : ఖమ్మం పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం గొల్లెనపాడు గ్రామంలో టీఆర్‌ఎస్ నాయకులు వెంపటి క్రిష్ణను పరామర్శించారు. ఇటీవల క్రిష్ణ మాతృమూర్తి వెంకట్రావమ్మ మరణించిన విషయం తెలుసుకున్న శ్రీనివాసరెడ్డి ఆమె దశదిన కర్మకు హాజరై వెంకట్రావమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్, మిట్టపల్లి నాగి, శ్రీరామనేని తిరపతిరావు, కమతం క్రిష్ణ, వెంపటి రాధాక్రిష్ణ, వెంపటి వెంకట్రావు, కందుల సత్యం, అమరనేని మాధవరావు, సిలివేరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


నివాళులు అర్పిస్తున్న ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థకు ఎంపీ అభినందనలు ..: వైరా మండలం అష్ణగుర్తి గ్రామంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రతినిధి బృందం గ్రామంలో పనిచేస్తున్న తీరును చూసి ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించారు. సంస్థ ద్వారా ప్రజలకు సేవలందించడం ఎంతో అభినందనీయమని ఆయన అన్నారు. అలాగే గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు సంస్థ సభ్యులు ఎంపీకి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఐ వెంపటి భాస్కర్‌రావు, బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్ తదితరులు ఉన్నారు.

ఇంటింటికీ తాగు నీరందించడమే ప్రభుత్వ లక్ష్యం

కామేపల్లి రూరల్, జనవరి 6 : ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ మాళోత్ సరిరాంనాయక్, జడ్పీటీసీ మేకల మల్లిబాబుయాదవ్ అన్నారు. మండల పరిధిలోని కొమ్మినేపల్లి పంచాయతీ పరిధి రాయిగూడెం, రుక్కితండ, బండిపాడు గ్రామాల్లో మిషన్ భగీరథ పథకం కింద రూ.24 లక్షల వ్యయంతో నిర్మించే మంచి నీటి ట్యాంకు నిర్మాణానికి శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లెల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం వినూత్న పథకాలకు శ్రీకారం చుట్టిందని, మండలంలో 3 కోట్ల 40 లక్షల వ్యయంతో 30 మిషన్ భగీరథ ట్యాంకులను నిర్మిస్తున్నారని చెప్పారు. ఆడబిడ్డలు నీటి కోసం తంటాలు పడకుండదనే తపనతోనే సీఎం కేసీఆర్ మిషన్ భగీరథ పథకానికి అంకుర్పారణ చేశారని పేర్కొన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకునేందుకు సీఎం తపిస్తున్నారని, హమీని నిలబెట్టుకునేందుకే భగీరథ ట్యాంకుల పనులు చేపడుతున్నారన్నారు. రానున్న రోజుల్లో గ్రామాల ప్రజలు నీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. త్వరలోనే ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందిస్తామని, బంగారు తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళుతుందని, ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాయల భాస్కర్, సర్పంచ్ బానోత్ కస్తూరిభాయి, ఎంపీటీసీ ధనియాకుల హనుమంతరావు, ఆర్‌డబ్ల్యుస్ ఏఈ ఎస్.వెంకటేశ్వర్లు, నాయకులు బండి ఉపేందర్, శీలం పుల్లయ్య, బానోత్ నరసింహానాయక్, బాల, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


రాయిగూడెం గ్రామంలో ట్యాంకు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

నిరంతర విద్యుత్ సరఫరాతో రైతుల్లో ఆనందం

కామేపల్లి రూరల్, జనవరి 6 : వ్యవసాయ రంగానికి 24 గంటల పాటు నిరంతరంగా విద్యుత్‌ను సీఎం కేసీఆర్ అందిస్తుండడంతో రైతులు ఆనందంగా ఉన్నారని జెడ్పీటీసీ మేకల మల్లిబాబుయాదవ్ అన్నారు. కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బండిపాడులో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఇచ్చిన హమీ మేరకు సీఎం కేసీఆర్ 24గంటల పాటు కరెంట్ సరఫరా చేస్తుండడంతో అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. అధికారం చేపట్టిన మూడున్నరేళ్లలో 60 ఏళ్ల అభివృద్ధిని సాధించిన ఘనత టీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కోతలు లేని కరెంట్ అందించిందన్నారు. అదే విధంగా పెన్షన్ పథకంలో 200 ఉంటే రూ.1000కి పెంచిందని, వికలాంగులకు రూ.500 నుంచి రూ.1500లు చేసిందన్నారు. కల్యాణలక్ష్మి ద్వారా రూ.75వేల నగదు ఆడపిల్లల పెళ్లికి ఇస్తుందన్నారు. మిషన్ కాకతీయ ద్వారా తాగునీటి వనరులను పెంచుకోవడం, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీరందించేలా చర్యలు తీసుకుందన్నారు. గ్రామాల్లో కోట్లాది రూపాయలతో రోడ్ల నిర్మాణం చేపడుతుందని, పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఇస్తుందని అన్నారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ పథకం అన్ని వర్గాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదుగుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాయల భాస్కర్, సర్పంచ్ బానోత్ కస్తూరిబాయి, నాయకులు బానోత్ నరసింహనాయక్, శీలం పుల్లయ్య, బండి ఉపేందర్, బాల తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జడ్పీటీసీ మేకల మల్లిబాబుయాదవ్

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

కామేపల్లి, జనవరి 6 : స్థానిక కేజీబీవీ పాఠశాలను రాష్ట్ర పరిశీలకుల బృందం శనివారం సందర్శించింది. ఈ సందర్భంగా పలు రికార్డులు,రిజిస్ట్రర్లను పరిశీలించారు. అనంతరం రాష్ట్ర పరిశీలకులు వెంకటప్పయ్య మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు మంచి ఆహారాన్ని అందించాలని, రానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని, విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశీలకులు అప్పారావు, ఎంఈవో పీ.ప్రసాదరావు, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సీహెచ్.స్వాతి, ఉపాధ్యాయురాలు శిరోమణి, కవిత, రజిత, జమున, పార్వతి, జ్యోతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు


ఎంపీ నిధులతో సీసీ రోడ్డు ఏర్పాటు


సీసీ రోడ్డుకు శంకుస్థాపనలో పాల్గొన్న జెడ్పీటీసీ బొర్రా ఉమాదేవి

వైరా, నమస్తే తెలంగాణ, జనవరి 6 : ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిధులతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణానికి జెడ్పీటీసీ బొర్రా ఉమాదేవి, ఎంపీపీ బొంతు సమతలు శనివారం శంకుస్థాపన చేశారు. వైరాలోని శాంతినగర్‌లో ఉన్న ఇందిరమ్మ కాలనీలో రూ.3లక్షల వ్యయంతో నిర్మించే రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లేశ్వరి, టెలికామ్ అడ్వైజరీ కమిటీ మెంబర్ సూతకాని జైపాల్, ఎంపీటీసీ ముళ్ళపాటి సీతారాములు, మోదుగు లక్ష్మయ్య, తేలప్రోలు నర్సింహారావు, మిట్టపల్లి నాగి, చింతనిప్పు సుధాకర్, కరిసె తిరుమలరావు, కొమ్ము నాగేశ్వరరావు, కరిసె రమేష్, మచ్చా రామారావు, రేచర్ల సత్యం, అయిలూరి మోహన్‌రెడ్డి, శ్రీను, శేఖర్, షేక్ ఖాదర్, ఫణితి సైదులు తదితరులు పాల్గొన్నారు.

స్టూడెంట్స్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభం

కొణిజర్ల, జనవరి 6: మండల పరిధిలోని అమ్మపాలెంలో గల విజయ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం స్టూడెంట్స్ టెక్నాలజీ సెంటర్‌ను హైదరాబాద్ స్వేచ్ఛా టీఆర్‌ఎస్‌సీసీ మెంబర్ మిరియాల సంతోష్, అనిరుధ్ లు ముఖ్యఅతిధులుగా హాజరై ప్రారంభించి మాట్లాడుతూ ఇలాంటి వాటి ద్వారా విద్యార్థుల యొక్క ఆలోచనలని ఒకరికొకరు పంచుకోవచ్చని తెలిపారు. సాఫ్ట్‌వేర్ రంగంలో కొత్త టెక్నాలజీ గురించి, ఉద్యోగ అవకాశాలని తెలుసుకోవడానికి తోడ్పడుతాయన్నారు. కళాశాల కరస్పాండెంట్ నెల్లూరి బుచ్చిరామారావు మాట్లాడుతూ ఇలాంటి టెక్నాలజీ సెంటర్‌ని కళాశాలలో ప్రారంభించడం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ వీ.చిన్నయ్య, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.


హాజరైన విద్యార్థులు

వైరా

ntnews.com ntkhammam.com

24 గంటల విద్యుత్ ఎంతో మేలు

ఏన్కూరు, జనవరి 6: దేశ చరిత్రలో ఎవరూ చేయని విధంగా 24 గంటలు కరెంటును ఉచితంగా రైతులకు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు ఎండ్రాతి మోహన్‌రావు అన్నారు. శనివారం ఇక్కడ ఆయన మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెట్టిందని, రైతులను ఆదుకునేందుకు సీఎం ఎన్నో కార్యక్రమాలను ప్రవేశపెడుతున్నారన్నారు. రాత్రి వేళల్లో కరెంటు కోసం వేసి చూసి రైతులకు నిద్ర లేకుండా చేసిన గత ప్రభుత్వాలకు ధీటుగా తెలంగాణ ప్రభుత్వం నిరంతరం విద్యుత్ అందించడం హర్షణీయమన్నారు.


మోహన్‌రావు

క్రికెట్ పోటీలు ప్రారంభం

కారేపల్లి రూరల్, జనవరి 6: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గిద్దెవారిగూడెంలో నిర్వహిస్తున్న వైరా నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను టీఆర్‌ఎస్ నాయకుడు ఇమ్మడి తిరుపతిరావు, గిద్దెవారిగూడెం సర్పంచి వాంకుడోత్ కృష్ణ శనివారం ప్రారంభించారు. ఈ క్రికెట్ పోటీల్లో మొదటి బహుమతి రూ.పదివేలు, ద్వితీయ బహుమతిగా రూ.ఐదు వేలు ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులు రవి, మోహన్, సుందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

8 నుంచి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

వైరా రూరల్, జనవరి 6: వైరా మండలం కొండకొడిమ గ్రామంలో ఈ నెల8 నుండి జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు శ్రీరామ యూత్ బాధ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. స్వర్గీయ అయిలూరి బ్రహ్మారెడ్డి, దొంతెబోయిన లక్ష్మణ్ జ్ఞాపకార్థం ఈ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ప్రథమ బహుమతి రూ.7116లు, ద్వితీయ రూ.5116లు, తృతీయ రూ.3116లు అందిస్తామని పేర్కొన్నారు. ఎ వివరాలకు 7032261433, 9000431265, 8790095308, 9849970295, 8978476908లలో సంప్రదించాలని తెలిపారు.

రేపు పీహెచ్‌సీలో కు.ని. శిబిరం

కారేపల్లి, జనవరి 6: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రేపు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు మండల వైద్యాధికారి యాసా హన్మంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ వైద్యులు హరినాధ్‌బాబు ఆధ్వర్యంలో పురుషులకు వ్యాసెక్టమీ, మహిళలకు ట్యూబెక్టమీ కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయటం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు రెండున్నర నెలల కాలంలో 115మందికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసినట్లు పేర్కొన్నారు. మహిళల కంటే పురుషులు వ్యాసెక్టమీ ఆపరేషన్లు చేపించుకొనుటకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

పోటాపోటీగా కబడ్డీ పోటీలు


కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

ఏన్కూరు, జనవరి 6: మండల పరిధి గంగుల నాచారం గ్రామంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు పోటాపోటీగా జరుగుతున్నాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో క్రీడాకారులు రావడంతో గంగుల నాచారంలో సందడి నెలకొంది. పెద్దమ్మతల్లి యూత్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు ఏర్పాట్లు చేశారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కారేపల్లి, జనవరి 6: ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ హెచ్చరించారు. స్థానిక స్టేషన్‌రోడ్‌లో శనివారం చిరువ్యాపారులు, వాహనదారులకు ట్రాఫిక్ నిబందనలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉండే రైల్వేస్టేషన్ రోడ్‌లో నిబంధనలకు విరుద్ధంగా మోటార్‌సైకిళ్లను పార్కింగ్ చేయటం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. దుకాణదారులు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వ్యాపారాలు చేసుకోవాలన్నారు.

49. ప్రపంచ మానవాభివృద్ధి సూచీలో చివరి స్థానంలో ఉన్న దేశం?
1) సియెర్రాలియోన్ 2) లిబియా
3) ఇథియోపియా 4) సూడాన్

50. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ఎన్నో అంతర్జాతీయ సమావేశం నిర్వహించనున్నారు?
1) 40 2) 42 3) 43 4) 48

51. వరల్డ్ బుక్‌ఫెయిర్ జనవరి 6 నుంచి 14 వరకు ఏ నగరంలో జరుగుతున్నది?
1) హైదరాబాద్ 2) కోల్‌కతా 3) న్యూఢిల్లీ 4) పాట్నా

52. దేశంలో పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు జాతీయ పౌష్టికాహార మిషన్ (ఎన్‌ఎన్‌ఎం)ను ఏర్పాటుచేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించి మూడేండ్లకు రూ. 9046.17 కోట్లు కేటాయించింది. అయితే ఎన్‌ఎన్‌ఎం ఏర్పాటు నిర్ణయాన్ని కేంద్రం ఎప్పుడు తీసుకుంది?
1) 2017, డిసెంబర్ 1 2) 2017, నవంబర్ 1
3) 2017, సెప్టెంబర్ 1 4) 2017, అక్టోబర్ 1

53. 2022లో 39వ జాతీయ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వనున్న రాష్ట్రం?
1) పశ్చిమబెంగాల్ 2) కేరళ 3) బీహార్ 4) మేఘాలయ

54. నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ ముసాయిదాను విడుదల చేసిన రాష్ట్రం?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) అసోం
3) హిమాచల్‌ప్రదేశ్ 4) బీహార్

For Feedback...
vijetha.nt@gmail.com



విజేత

రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించినవారు?

కరెంట్ అఫైర్స్ & జీకే

వేముల సైదులు
జీకే & కరెంట్ అఫైర్స్ నిపుణులు
ఆర్‌సీ రెడ్డి స్టడీ సర్కిల్
హైదరాబాద్



1. రాష్ట్ర ఆర్థిక సంఘం తొలి చైర్మన్ ?
1) నిరంజన్‌రెడ్డి 2) రాజేశంగౌడ్
3) ఎం చెన్నయ్య 4) శ్రీనివాస్

2. 84వ రంజీ ట్రోఫీ విజేత విదర్భ, రన్నరప్ ఢిల్లీ. అయితే ఢిల్లీ జట్టు ఎన్నిసార్లు రంజీ ట్రోఫీ విజేతగా నిలిచింది?
1) ఆరు 2) 7 3) 8 4) 9

3. కింది వాటిలో 1934-35 మధ్య ఏ టోర్నీ ప్రారంభమైంది?
1) సంతోష్ 2) రంజీ
3) విజయ్‌హజారే 4) దులీప్

4. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో 2018, జనవరి 1 నుంచి వ్యాట్ అమలులోకి వచ్చింది. మన దేశంలోని హర్యానా రాష్ట్రంలో వ్యాట్ ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 2003 2) 2004 3) 2005 4) 2006

5. స్వచ్ఛ భారత్ మిషన్ బహిరంగ మల విసర్జన రహిత నగరంగా హైదరాబాద్‌ను ప్రకటించింది. గతంలో ఈ హోదా ఏయే నగరాలకు దక్కింది?
1) విశాఖపట్నం, ముంబై 2) ముంబై, చెన్నై
3) చెన్నై, కోల్‌కతా 4) ఢిల్లీ, కోల్‌కతా

6. ప్రముఖ గాయని రాధా విశ్వనాథన్ 2018, జనవరి 3న ఏ నగరంలో మృతిచెందారు?
1) బెంగళూరు 2) చెన్నై
3) హైదరాబాద్ 4) కోల్‌కతా

7. 35 ఏండ్ల తర్వాత సౌదీ అరేబియాలో ఏ సినిమా విడుదల కానున్నది?
1) రోబో 2.0 2) రోబో
3) పద్మావతీ 4) న్యూటన్



8. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ కమిషన్‌లో సభ్యులు కాని వారు?
1) బీ విద్యాసాగర్ 2) కే నీలాదేవి
3) రామ్‌పాల్‌నాయక్ 4) పైడి నర్సింహ

9. భారత విదేశాంగ శాఖ కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే ఎంపికయ్యారు. గతంలో ఆయన ఏ దేశంలో భారత రాయబారిగా పనిచేశారు?
1) హాంకాంగ్ 2) చైనా
3) జర్మనీ 4) జపాన్

10. భారత్, చైనాల మధ్య 'డోక్లామ్' వివాదం ఎన్ని రోజుల పాటు కొనసాగింది?
1) 55 2) 56 3) 57 4) 58

11. కింది వాటిలో 2018, ఫిబ్రవరి 14 నుంచి 19 వరకు ఏ సదస్సు జరుగనున్నది?
1) ఐటీ కాంగ్రెస్ 2) బయో ఏషియన్
3) ఖనిజ సంపద 4) పర్యావరణం

12. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏ రోజు నుంచి సరఫరా చేస్తున్నది?
1) 2018, జనవరి 1 2) 2018, జనవరి 2
3) 2018, జనవరి 3 4) 2018, జనవరి 4



13. కింది వాటిలో భీమా కోరెగావ్ అల్లర్లతో సంబంధం ఉన్న రాష్ట్రం?
1) మహారాష్ట్ర 2) ఉత్తరప్రదేశ్
3) మధ్యప్రదేశ్ 4) రాజస్థాన్

14. భరిపా బహుజన్ మహాసంఘ్ ర్యాలీ కారణంగా కింది వాటిలో ఏ రాష్ట్రంలో అల్లర్లు జరిగాయి?
1) మహారాష్ట్ర 2) కర్ణాటక
3) ఉత్తరప్రదేశ్ 4) తమిళనాడు

15. కింది వాటిలో దేశంలో అత్యంత వేగంగా (గంటకు 160 కి.మీ.) నడిచే రైలు ఏది?
1) గతిమాన్ ఎక్స్‌ప్రెస్ 2) తేజస్ ఎక్స్‌ప్రెస్
3) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 4) బంధన్ ఎక్స్‌ప్రెస్

16. కింది వాటిలో కోల్‌కతా- ఢాకా మధ్య నడిచే రైలు ఏది?
1) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 2) బంధన్ ఎక్స్‌ప్రెస్
3) మాతృభూమి 4) కర్మభూమి

17. పీఎస్‌ఎల్వీ సీ-40 రాకెట్ ద్వారా ఎన్ని ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించనున్నారు?
1) 21 2) 31 3) 41 4) 28

18. 105వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో నిర్వహించనున్నారు?
1) కర్ణాటక 2) తమిళనాడు
3) తెలంగాణ 4) మణిపూర్

19. అమెరికా బయట గూగుల్ ఎక్స్‌ప్రెస్ తొలి కేంద్రం ఎక్కడ ప్రారంభించనున్నారు?
1) హైదరాబాద్ 2) విశాఖపట్నం
3) బెంగళూరు 4) మైసూరు

20. సర్కారు దవాఖానలో జన్మించే ఆడపిల్లల సంరక్షణ కోసం 'అదృష్ట లక్ష్మి' కార్యక్రమాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1న ప్రారంభించింది?
1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
3) కర్ణాటక 4) తమిళనాడు

21. బొగ్గు కుంభకోణం కేసులో తాత్కాలిక బెయిల్ పొందిన మధు కోడా ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
1) తమిళనాడు 2) ఉత్తరప్రదేశ్
3) జార్ఖండ్ 4) ఛత్తీస్‌గఢ్

22. కింది వారిలో రాష్ట్ర ఆర్థిక సంఘం కార్యదర్శి ?
1) సురేష్ చందా 2) అరవింద్‌కుమార్
3) ఒమర్ జలీల్ 4) దానకిశోర్

23. యునిసెఫ్ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా జనవరి 1న ఎంత మంది శిశువులు జన్మించారు?
1) 3.86 లక్షలు 2) 2.86 లక్షలు
3) 2.70 లక్షలు 4) 2.45 లక్షలు

24. కింది వాటిలో ఏ సంస్థ రాయబారి అద్రయ్ అజావులా?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెచ్‌వో

25. కింది ఏ సంస్థకు 1965లో నోబెల్ బహుమతి లభించింది?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెటీవో

26. ప్రపంచంలోనే అత్యంత రద్దీ గల ఎయిర్‌పోర్టు ?
1) జాన్ ఎఫ్ కెన్నడి ఎయిర్‌పోర్టు
2) ఇందిరాగాంధీ ఎయిర్‌పోర్టు
3) రాజీవ్‌గాంధీ ఎయిర్‌పోర్టు
4) షార్జా ఎయిర్‌పోర్టు

27. క్రికెట్ మ్యాచ్‌ను ఒకేసారి 50 వేల మంది ప్రేక్షకులు వీక్షించే సామర్థ్యం ఉన్న స్టేడియం ఏది?
1) వడోదర 2) దుబాయ్
3) షార్జా 4) వాంఖడే

28. రాష్ట్ర ప్రభుత్వం ఏ జాతరను జాతీయ జాతరగా గుర్తించాలని కేంద్రప్రభుత్వాన్ని కోరింది?
1) నాగోబా 2) మేడారం
3) గొల్లగట్టు 4) ఏడుపాయలు

29. చంద్రుడి ఉపరితలంపైకి ఏ దేశం రోవర్‌ను పంపనున్నది?
1) అమెరికా 2) జపాన్
3) జర్మనీ 4) చైనా

30. కేంద్ర ప్రెస్ అకాడమీ చైర్మన్?
1) ఆర్కే మాథుర్ 2) చంద్రకుమార్ మురళీప్రసాద్
3) విశ్వాస్‌కుమార్ 4) అరవింద్‌కుమార్

31. కింది వాటిలో ఏ రెండు దేశాలు 70 ఏండ్ల స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోనున్నాయి?
1) దక్షిణకొరియా, ఉత్తరకొరియా
2) ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాం
3) నమీబియా, అంగోలా
4) జపాన్, దక్షిణకొరియా

32. 2018లో 23వ వింటర్ ఒలింపిక్స్‌ను ప్యాంగ్‌చాంగ్ పట్టణంలో నిర్వహించనున్నారు. ఇందులో మొత్తం క్రీడాంశాలు ఎన్ని?
1) ఆరు 2) ఏడు 3) ఎనిమిది 4) తొమ్మిది

33. కింది వాటిలో కోకాపేటలో ఏ సామాజికవర్గానికి ప్రత్యేక భవన నిర్మాణం కోసం సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?
1) గొల్లకురుమ 2) గౌడ
3) బ్రాహ్మణ 4) పద్మశాలి

34. బేటీ బచావో బేటీ పడావో రాష్ట్ర ప్రచారకర్తగా ఎవరు నియమితులయ్యారు?
1) సమంత 2) రకుల్‌ప్రీత్‌సింగ్
3) సానియామీర్జా 4) మిథాలీరాజ్

35. నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లిలో ఏ సంస్థ నిర్మాణానికి కేంద్రప్రభుత్వం ఆమోదం తెలిపింది?
1) రైల్వేజోన్ 2) సైనిక్ స్కూల్
3) ఎయిర్‌పోర్టు 4) సాంస్కృతిక పరిషత్

36. రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించిన అన్వర్ జలాల్‌పూర్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
1) మధ్యప్రదేశ్ 2) తమిళనాడు
3) ఉత్తరప్రదేశ్ 4) రాజస్థాన్



37. కింది వాటిలో సాహిత్యరంగంతో సంబంధం లేని బహుమతి?
1) వ్యాస్ సమ్మాన్ 2) కబీర్ సమ్మాన్
3) కాళిదాసు సమ్మాన్ 4) సుధాకర్ సమ్మాన్

38. కింది వారిలో 2017కు వైద్యరంగంలో నోబెల్ బహుమతి గ్రహీతలతో సంబంధం లేనివారు?
1) జఫ్రిన్ సి ఆల్
2) మైఖేల్ డబ్ల్యూ యంగ్
3) మైఖేల్ రోష్ బాస్ 4) మైఖేల్ బరోస్

39. 2018 ఏప్రిల్ 5 - మే 4 వరకు ఆస్ట్రేలియాలో 21వ కామన్‌వెల్త్ క్రీడలు జరుగనున్నాయి. ఈ టోర్నీలో మొత్తం క్రీడాంశాలు?
1) 19 2) 18 3) 20 4) 21

40. కింది వాటిలో ఏ రాష్ట్ర శాసనసభలో సభ్యుల సంఖ్య 60 కాదు?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) త్రిపుర
3) నాగాలాండ్ 4) గోవా

41. సమాచార హక్కు చట్టం రాష్ట్ర ప్రధాన కమిషనర్ డాక్టర్ రాజా సదారాం ఏ జిల్లాకు చెందినవారు?
1) మహబూబ్‌నగర్ 2) జనగామ
3) వరంగల్ 4) భువనగిరి

42. మిస్ వరల్డ్ కిరీటం ఎన్నేండ్ల తర్వాత 2017లో భారత్‌ను వరించింది?
1) 16 2) 17 3) 18 4) 19

43. మానేరు డ్యాం ప్రాజెక్టు ఏ జిల్లాలో ఉన్నది?
1) పెద్దపల్లి 2) కరీంనగర్
3) జగిత్యాల 4) సిరిసిల్ల

44. ప్రపంచంలో తొలిసారి గూడ్స్ సర్వీస్ ట్యాక్స్(జీఎస్టీ)ని అమలు చేసిన దేశం?
1) జపాన్ 2) జర్మనీ
3) ఫ్రాన్స్ 4) అమెరికా

45. ఏ దేశ అంతరిక్ష పరిశోధన సంస్థ ఏర్పడి 60 ఏండ్లు పూర్తికావస్తున్నాయి?
1) అమెరికా 2) జపాన్
3) ఫ్రాన్స్ 4) యురోపియన్ యూనియన్

46. ట్రిపుల్ తలాక్ బిల్లుకు లోక్‌సభ ఏ తేదీన ఆమోదం తెలిపింది?
1) డిసెంబర్ 28 2) డిసెంబర్ 30
3) డిసెంబర్ 29 4) డిసెంబర్ 27

47. కింది వాటిలో జర్మనీతో సంబంధం లేని సంస్థ ?
1) వోక్స్ వ్యాగన్ 2) ఫోర్డ్
3) హీరో 4) టయోటా

48. కేంద్రప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రుల సంఖ్య?
1) 76 2) 86 3) 73 4) 78

సమాధానాలు

1-2,	2-2,	3-2,	4-1,	5-1,	6-1,
7-2,	8-4,	9-4,	10-4,	11-3,	12-1,
13-1,	14-1,	15-1,	16-2,	17-2,	18-4,
19-2,	20-3,	21-3,	22-1,	23-1,	24-2,
25-3,	26-4,	27-2,	28-2,	29-4,	30-2,
31-1,	32-2,	33-1,	34-2,	35-3,	36-3,
37-4,	38-4,	39-2,	40-4,	41-3,	42-2,
43-2,	44-3,	45-1,	46-1,	47-4,	48-1,
49-1,	50-4.	51-3	52-1	53-4	54-2

సత్తుపల్లి

ntnews.com ntkhammam.com

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎంపీ పొంగులేటి





సత్తుపల్లి: దాసరి కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న ఎంపీ, తల్లాడ: అబ్దుల్‌నబీను పరామర్శిస్తున్న పొంగులేటి

సత్తుపల్లి, నమస్తే తెలంగాణ/కల్లూరు/తల్లాడ, జనవరి 6: మండలంలోని రుద్రాక్షపల్లి గ్రామంలో అనారోగ్యంతో శుక్రవారం హైదరాబాద్‌లో మృతి చెందిన దాసరి హనుమాన్ రెడ్డి (70) కుటుంబసభ్యులను ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. ఆయన కుమారులు ప్రసాద రెడ్డిని పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి తీవ్ర సంతాపం ప్రకటించారు. ఆయన వెంట సర్పంచ్ సోయం కమల, ఎంపీటీసీ హెచ్చు శ్రీను, మాజీ ఎంపీటీసీ దాసరి సరిత శ్రీధర్‌రెడ్డి, దిశ జిల్లా కమిటీ సభ్యులు మట్టా దయానంద్ విజయ్‌కుమార్, మలిరెడ్డి మురళిరెడ్డి, జగ్గవరపు సంజీవరెడ్డి ఉన్నారు.

రాధమ్మ కుటుంబాన్ని పరామార్శ

కల్లూరు: మండలంలోని నారాయణపురం గ్రామంలో గుండెపోటుతో మరణించిన తన్నీరు రాధమ్మ మృతదేహానికి ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి శనివారం నివాళులర్పించి భర్త నారాయణ రెడ్డికి సానుభూతి తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన వెంట టీఆర్‌ఎస్ నాయకులు ఉబ్బన శ్రీనివాసరావు, నోటి కృష్ణారెడ్డి, ధరావత్ మోహన్, గ్రామస్తులు తదితరులున్నారు.

నబీని పరామర్శించిన ఎంపీ



కల్లూరు: నారాయణపురంలో..

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెంకు చెందిన అబ్దుల్‌నబీను ఆదివారం కిమ్స్ హాస్పిటల్‌లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి శనివారం పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన అబ్దుల్‌నబీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా ఎంపీ పొంగులేటి ఆయనను పరామర్శించి ఓదార్చారు. అధైర్యపడవద్దు అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు పాషా, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఖమ్మంలో పద్మశాలి ఉద్యోగుల సంఘం వార్షికోత్సవం



బోచర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

తల్లాడ: పద్మశాలి ఉద్యోగుల సంఘం 5వ వార్షికోత్సవాన్ని ఆదివారం ఖమ్మంలో నిర్వహిస్తున్నట్లు పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రచ్చ శ్రీనివాస్, పిల్లలమర్రి కొండలరావు తెలిపారు. శనివారం తల్లాడలో వారు మాట్లాడుతూ ఉద్యోగ సంఘం ఏర్పడి 5సంవత్సరాలు పూర్తయిందన్నారు. అనేక సేవాకార్యక్రమాలు చేపట్టామని, పద్మశాలి విద్యార్థులకు చదువు కోసం ఆర్థిక సాయం చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర నాయకులు బొమ్మ రాజేశ్వరరావు, టీఆర్‌ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు, కార్పొరేటర్ కమర్తపు మురళీ, జల్లా లక్ష్మీనారాయణ, ఉదారి పద్మ, వనం లక్ష్మణరావు, గాదే నాగేశ్వరరావులు పాల్గొంటారని పేర్కొన్నారు.

బయ్యన్నగూడెం దేవాలయంలో పూజలు



పెనుబల్లి, జనవరి 6: మండలంలోని బయ్యన్నగూడెం శ్రీరమాసహిత సత్యనారాయణస్వామి దేవాలయంలో శనివారం మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం పర్వదినాన 22వ పాశురం లో దేవాధిదేవ, నీ పాదాలను నమ్ముకునే కృప పొందుటకు నీలా దేవిని పూజించడం జరిగింది. మహిళలు ఉదయాన్నే స్వామివారిని దర్శించుకుని కృప పొందేందుకు, పూజల తాత్సరం చేయడం జరిగిందని ఆలయ ప్రధానార్చకులు కోటికన్యాదానం రంగాచారి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దొంతు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ ఆధ్వర్యంలో బీమా చెక్కుల పంపిణీ



బీమా చెక్కు అందజేస్తున్న సొసైటీ అధ్యక్షుడు

సత్తుపల్లి రూరల్, జనవరి 6: మండలంలోని కిష్టారం గ్రామానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు బీమా చెక్కులను శనివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన తోట సూర్యనారాయణ, కుక్కపల్లి కేశవరావు, కొనపూడి విమల, సురిటి రామకృష్ణ నాలుగునెలలు క్రితం చనిపోవడంతో, వారికి సొసైటీలో సభ్యత్వం కలిగి ఉండటంతో గ్రూపు ఇన్సూరెన్సు ద్వారా ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున వారి కుటుంబసభ్యులకు సొసైటీ అధ్యక్షులు బొమ్మారెడ్డి విజయకుమార్ రెడ్డి అందించారు. కార్యక్రమంలో సీఈఓ మందపాటి శ్రీనివాస రెడ్డి, సిబ్బంది జువ్వాది ప్రభాకర్ పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



మాట్లాడుతున్న లక్కినేని రఘు

కల్లూరు, జనవరి 6: వ్యవసాయాన్ని పండుగలా చేసుకుంటూ రైతుల కుటుంబాలు వెలుగులతో నిండాలని రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు అన్నారు. శనివారం మండలంలోని చిన్నకొరుకొండి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు రైతులకు అందించని సంక్షేమ పథకాలు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అందిస్తున్నారని, రైతులకు రుణమాఫీ, సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు, వ్యవసాయానికి ఎకరాకు రూ.4వేల పెట్టుబడి, 24 గంటల ఉచిత విద్యుత్ సౌక్యం కల్పించి దేశంలోనే అన్ని రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా ఉంచాలన్నారు. 24 గంటల ఉచిత విద్యుత్ వలన రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ఆటోస్టార్టర్లని తొలగించాల్సిన ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వరరావు, రైతు సమన్వయ సమితి గ్రామ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఏఈఓలు నరేష్, హుస్సేన్, గ్రామ రైతులు, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

యువత ఆత్మస్థైర్యంతో ఉండాలి: సీఐ



సదస్సులో మాట్లాడుతున్న సీఐ వెంకటనర్సయ్య

సత్తుపల్లి టౌన్: నేటి ఆధునిక సమాజంలో యువత ఒత్తిళ్ళకు గురై ఆత్మహత్యల దిశగా పయనిస్తున్నారని, యువత ఆత్మస్థైర్యంతో ఉండి ఆత్మహత్యలు మానుకునేలా ప్రతి ఒక్కరికి చాటి చెప్పాలని సీఐ వెంకటనర్సయ్య అన్నారు. మండలంలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జరిగిన ఆత్మహత్యల నివారణ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ నేటి యువత ఎక్కువగా ప్రేమ, పరీక్షల్లో మార్కులు తక్కువగా రావడం, ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, కళాశాల జీవితంలో విద్యార్థులు చదువుపైనే దృష్టి సారించి ప్రేమ వ్యవహారాల్లో తలదూర్చవద్దని సూచించారు. మానసిక నిపుణురాలు సుజాత మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆత్మహత్యలు చేసుకోవడంలో భారతదేశం రెండోస్థానంలో ఉందన్నారు. ఎక్కువగా 15 నుండి 40 సంవత్సరాల వారు క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, యువత మానసిక స్థితిని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీహెచ్ విజయ్‌కుమార్, డైరెక్టర్ దాసరి ప్రభాకర్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కదలాడే దైవస్వరూపుడు గురువు



ప్రసంగిస్తున్న రామకృష్ణమాచార్య

సత్తుపల్లి టౌన్: మానవుని ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి తీసుకవెళ్ళేవా రే అచార్యులని, అలాంటి అచార్యుడే కదలాడే దైవమని శ్రీమాన్ రామకృష్ణమాచార్య అన్నారు. మండలంలోని రేజర్ల సీతారామచంద్రస్వామి దేవాలయంలో టీటీడీ ఆధ్వర్యంలో జరుగుతున్న ధనుర్మాస వ్రత సహిత వేంకటేశ శరణాగతి దీక్షలలో భాగంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువు సమాజంలో మనతో పాటే ఉండి మనలో ఒకరిగానే జీవిస్తారని, అలాంటి వారిపై నమ్మకం, విశ్వాసం ఉంచాలన్నారు. అందుకే రాముడిగా వచ్చినప్పుడు వశిష్ట, విశ్వామిత్రుడు, శ్రీకృష్ణునిగా వచ్చినప్పుడు గర్గుడు, సాందీపుడు లాంటి వారు గురువులు అయ్యారన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

పరీక్షల్లో భయం వీడితేనే విజయం

సత్తుపల్లి, నమస్తే తెలంగాణ: రానున్న పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు భయం వీడి చదువుపై దృష్టి సారిస్తే విజయం సాధ్యమవుతుందని వ్యక్తిత్వ వికాస నిపుణుడు రాజులపాటి రామారావు అన్నారు. శనివారం ఆశా స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో స్థానిక బాలికల జూనియర్ కళాశాలలో జరిగిన గణిత సదస్సుతో రామారావు విద్యార్థులతో మాట్లాడుతూ రానున్న పరీక్షల్లో విజయం సాధించేందుకు ప్రణాళికబద్ధంగా చదవాలని సూచించారు. దిశ జిల్లా కమిటీ సభ్యుడు మట్టా దయానంద్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ పరీక్షల్లో భయం వీడి ముందుకు సాగితేనే జీవితంలో ఉన్నతస్థానాలకు ఎదుగుతారని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కల్లూరు మండలపరిషత్ సర్వసభ్య సమావేశం

కల్లూరు: మండలంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పథకాలపై శనివారం ఎంపీపీ వలసాల జయలక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎంపీడీవో శివకుమారి, తహసీల్దార్ నాగుభాయ్, జడ్పీటీసీ జర్పుల లీలావతిలు హాజరు కాగా మండలంలో పనిచేస్తున్న వివిధ శాఖల అధికారుల ఆయా శాఖల అభివృద్ధి నివేదికలను చదివి వినిపించారు. వైద్యాధికారిణి మాధవి మాట్లాడుతూ తమ సిబ్బంది సహకారంతో వైద్యసేవలు పూర్తిస్థాయిలో అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎంఈవో కాకర్ల రంగారావు, ఐసీడీఎస్ సీడీపీఓ ఆశ్రా అంజు, ఇంజనీరింగ్, ఆర్‌డబ్ల్యూఎస్, వ్యవసాయ శాఖలు వారి నివేదికలను అందజేశారు. వివిధ శాఖాధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అప్పిరెడ్డికి పలువురి నివాళి

తల్లాడ: మండలంలోని కుర్నవల్లిలో శనివారం అనారోగ్యంతో మృతిచెందిన గుర్రాల అప్పిరెడ్డిని రెడ్డిసంఘం జిల్లా అధ్యక్షుడు మందడపు రామకృష్ణారెడ్డి , ప్రధాన కార్యదర్శి యాతవరపు శ్రీకాంత్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను ఓదార్చారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. నివాళులర్పించిన వారిలో దగ్గుల రఘుపతిరెడ్డి, అయిలూరి వెంకటకోటారెడ్డి, దగ్గుల మాధవరెడ్డి, కర్నాటి రామిరెడ్డి ఉన్నారు.

త్వరితగతిన మరుగుదొడ్లు నిర్మించాలి : ఎంపీడీవో

వేంసూరు, జనవరి 6: మండలంలో గ్రామాల వారీగా లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేసి మరుగుదొడ్లు నిర్మించాలని ఎంపీడీవో బీ.గోవిందరావు ఆయా గ్రామాల స్పెషలాఫీసర్లకు సూచించారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలో లక్ష్యాన్ని అధిగమించేందుకు చేరువలో ఉన్నామని, ఇప్పటికే రామన్నపాలెం గ్రామపంచాయితీని ఓడీఎఫ్‌గా ప్రకటించుకోవడం జరిగిందని, మరో నాలుగైదు రోజుల్లో కొన్ని గ్రామపంచాయితీలు లక్ష్యాన్ని పూర్తి చేసి ఓడీఎఫ గ్రామపంచాయితీలుగా ప్రకటించేందుకు సంసిద్ధంగా ఉన్నామన్నారు. త్వరలోనే మండలాన్ని ఓడీఎఫ్ మండలంగా ప్రకటించేందుకు ఈజీఎస్ సిబ్బంది ద్వారా గ్రామాల్లో సర్పంచ్‌ల సహకారంతో ముమ్మరంగా మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతంగా చేయడం జరుగుతుందన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న ఎంపీపీ సరికొండ లక్ష్మీపద్మావతి

తల్లాడ, జనవరి 6: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎంపీపీ సరికొండ లక్ష్మీ పద్మావతి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. మిషన్‌భగీరథ, కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, ఆసరా, విద్యార్థులకు సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, ఐఎస్‌ఎల్ మరుగుదొడ్ల నిర్మాణం వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యపరచాలన్నారు. మరో నెలరోజుల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీ అయిన ఇంటింటికి నల్లా పథకం ప్రారంభం కాబోతుందన్నారు. ఎంపీడీవో ఆళ్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈనెల 21 నాటికి మండలంలో పెండింగ్‌లో ఉన్న మరుగుదొడ్లను పూర్తిచేయించాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. సాగర్‌నీటిని రబీపంటకు సరిపడా విడుదల చేయాలని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సమావేశంలో కోరారు. మండల పరిషత్ మరమ్మతుల కోసం రూ.2.30 లక్షలు కేటాయిస్తూ తీర్మానం చేశారు. కార్యక్రమంలో పీఆర్ ఏఈ అశోక్, ఈవోఆర్డీ సుందర్‌రెడ్డి, ఎన్‌ఎస్పీ ఏఈ రాంబాబు, ఐబీ ఏఈ రవికుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సత్యవతి, ఏపీవో కోటయ్య, ఏపీఎం శ్రీనివాసరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

Endowment policy

- It runs only for a limited period or up to a particular is the policy money becomes due at the end of the period ossified in the policy any case however the accused dies before the specified time the policy money is paid at the time of death the Premium have to be paid till the date of maturity the timer time when the policy becomes payable this type of life policy convince the advantages of investment for old age with that of protection for the accused family in the event of his premature death under pure endowment policy the policy money becomes payable only if I should services the endowment terms if he died before the endowment I'm nothing is payable.

For Feedback...
vijetha.nt@gmail.com
విజేత

What are the merits of road transport?



K. NARESH GOUD
COMMERCE
Sr. FACULTY
HYDERABAD
9542564256



INTER SPECIAL
Sr. COMMERCE

Powers and functions of IRDA

1. Protection of interest of policyholders in matters concerning assigning a policy nomination by policyholders insurable interest settlement of Insurance claim surrender value of policy and other terms and conditions of contract of insurance.
2. Specifying the request qualifications and practical training for insurance intermediate or agents.
3. Specifying the code of conduct for surveyors and loss assessors.
4. Promoting efficient in the conduct of insurance business.
5. Promoting and regulating professional organisations connected with the insurance free insurance business leveling fee and other charges for carrying out the purposes of IRDA Act.
6. Calling for information from undertaking inspection of conducting enquiries and litigations including audit of Insurers, insurance intermediates and other organisations connected with the insurance business.
7. Regulating investment of funds by insurance companies regulating maintenance of margin of solvency.
8. Adjudication of disputes between insurers and intermediaries or insurance intermediaries.
9. Supervising The functioning of the trash advisory committee.
10. Exercising search other powers as may be prescribed.

- **From the following recipes and payments accounts prepare income and expenditure account of a sports club Naziabad.**

RECEIPTS AND PAYMENTS A/C

RECEIPTS	AMT	PAYMENTS	AMT
To	15000	By Land	10000
Subscriptions	50000	By Building	40000
To Donations	10000	By Furniture	10000
To Legacies	5000	By Sports	5000
To Entrance	3000	material	6000
Fee	17000	By Sports	
To Life	5000	expenditure	4000
membership fee	500	By General	28000
To Sports		expenses and	
income		maintenance	
To Sundries		By Balance c/d	
To Sale of old			
newspapers	105000		105000

Additional information:

1. Capitalize 50% of the donations, legacies, entrance fee and life membership fee.
2. Subscriptions still outstanding amount to 5000.
3. Depreciate sports material by 10%.

Income and expenditure a/c

Expenditure	AMT	income	AMT
To General expenses	1000	By Subscriptions	20000
	6000	(15000+5000)	25000
To Sports expenditure	4000	By Donations 50%	5000
			1500
To Ground expenses and maintenance	500	To Legacies 50%	
			2500
To Sports material depreciation	63500	To Life membership fee50%	17000
5000X10/100		To Entrance fee 50%	5000
To Surplus		By Sports income	500
		By Sundries	
	76500	By Sale of old newspapers	76500

- **What are the merits and demerits of road transport?** This is the ancient form of transport event today it remains the commonest form of transport

Merits

1. **Cheapness**
   - All forms of animal driven and man and motor driven transport are cheaper compared to the other forms on account of less maintenance expenses of the way the lying and maintenance expenses roads are the responsibility of the state.
2. **Safety**
   - Damage due to the handling of goods to lessen this form of transport.
3. **Flexibility**
   - Disadvantages could be climate only by road transport it may go near to near place of loading and delivery the goods at the place of use that to do services is one of the most attractive feature of road transport.

Demerits

1. **Irregular operation**
   - Most of the transporting System Operating on road or not coordinated therefore they play according to their convenience.
2. **Limited carrying capacity**
   - Limited load carrying capacity is one of the drawbacks of road transport there is a limit beyond which they cannot carry.
3. **Slow speed**
   - Speech is an Essential elements in marketing of goods and services especially in the present day comparative market the rule of first come first succeed applies.
4. **Rates**
   - The rate structure is obtained oscillating in character hence it creates problems for companies that consider permanency of physical distribution cost a Prestige.

Mixed policy

- It is also known as time and voyage policy is Dev sheets to ensure the object matter on a particular voyage for a specific period of time is it may be insured for you voyage between Chennai to Tokyo for a period of 6 months under a mixed policy.

- **From the following recipes and payments accounts prepare income and expenditure account of a Sri kala nilayam medak as on 31/03/2015**

RECEIPTS AND PAYMENTS A/C

RECEIPTS	AMT	PAYMENTS	AMT
To	4000	By Salaries	3000
Subscriptions		By	
To	2080	Entertainment	1600
Entertainment	120	expenses	600
receipts		By General	2000
To Sale of old		expenses	1400
furniture		By Investments	600
(Book value :	3000	By Printing	600
200)		By Furniture	
To Donations		By Balance c/d	
	9800		9800

Additional information:

1. Outstanding salaries 500.
2. Subscriptions still outstanding amount to 500.
3. Depreciate Furniture by 10%.

Income and expenditure a/c

Expenditure	amt	income	amt
To Salaries (3000+500)	3500	By Subscriptions (4000+1000)	5000
To Entertainment expenses	1600		2080
		By Entertainment receipts	160
To General expenses	600	By Deficit	
To printing	1400		
To DEP on furniture (600X10/100)	60		
To loss of old furniture sold(200-120)	80		
	7240		7240

రూ.1700 కోట్లతో పనులు..



మాదిరిపురం వద్ద మిషన్ భగీరథ పనులు పరిశీలిస్తున్న మంత్రి తుమ్మల పక్కన ఎమ్మెల్యే మదన్‌లాల్



మంత్రి తుమ్మల, ప్రశాంత్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్

- రూ.21 వేల కోట్లతో 24 వేల గ్రామాలకు తాగునీరు
- ఈనెల చివరిలోపు మొదటి దశ గ్రామాల్లో తాగునీటి సరఫరా
- మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి

తిరుమలాయపాలెం : పల్లెల్లో ప్రతీ ఇంటా తాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన మిషన్ భగీరథ పనులు ముమ్మరంగా సాగుతున్నట్లు మిషన్ భగీరథ ప్రాజెక్టు వైస్ చైర్మన్ వేముల ప్రశాంతరెడ్డి తెలిపారు. మండలంలోని మాదిరిపురంలో శనివారం ఖమ్మం, వరంగల్ జిల్లాలకు సాగునీరు అందించే మిషన్ భగీరథ పనులపై రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుతో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రూ.21వేల కోట్లతో 24 వేల గ్రామాల్లో మిషన్ భగీరథ మొదటి దశ పనులు జరుగుతున్నట్లు వివరించారు. మొదటి దశ గ్రామాల్లో పనులు పూర్తికావస్తున్న నేపథ్యంలో 75శాతం గ్రామాల్లో ఈనెల 20తేదీ లోపు తాగునీరు అందించనున్నట్లు చెప్పారు. మిగతా 25శాతం గ్రామాల్లో ఫిబ్రవరి లోపు అందిస్తామన్నారు. వరంగల్ జిల్లాలోని 17 మండలాలు, ఖమ్మం జిల్లాలోని తిరుమలాయపాలెం మండలానికి పాలేరు రిజర్వాయర్ నుంచి తాగు నీరు అందించేందుకు రూ.1700 కోట్లతో మాదిరిపురం వద్ద మిషన్ భగీరథ పనులు చేపట్టినట్లు చెప్పారు. రెండు జిల్లాల్లో 1708 గ్రామాలకు తాగునీరు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఇంటింటా నల్లా నీరు అందించకపోతే మళ్లీ ఓట్ల కోసం ప్రజల ముందుకు రామనే సవాలుగా తీసుకొని సీఎం కేసీఆర్ మిషన్ భగీరథ పనులు చేపట్టినట్లు చెప్పారు. మాదిరిపురం భగీరథ ప్రాజెక్టు పనులపై సూక్ష్మస్థాయిలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టు ఇంటేక్‌వెల్స్ నిర్మాణం, పంపింగ్‌వెల్స్, ట్యాంకులు, గ్రామాల్లో పైపులైన్ నిర్మాణాలను సమీక్షించారు. మాదిరిపురం భగీరథ పనుల తీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు నత్తనడకగా సాగడపై అధికారులను నిలదీశారు. ఏజెన్సీలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు చేయలేకపోతే వెళ్లిపోవాలని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితిలో ఈనెల 20 తేదీలోపు పనులు పూర్తిచేయాలని ఆదేశించారు.

తిరుమలాయపాలెం పనులు పూర్తి చేయండి : మంత్రి తుమ్మల

మిషన్ భగీరథ ద్వారా తిరుమలాయపాలెం మండలానికి తాగునీరు అందించే పనులు ఈనెల 14 తేదీలోపు పూర్తిచేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరావు అధికారులను ఆదేశించారు. వచ్చే సంక్రాంతి లోపు మండలంలోని గ్రామాలకు తాగునీరు సరఫరా చేయాలని చెప్పారు. రాష్ట్రంలో ఒక్క మాదిరిపురం మిషన్ భగీరథ ప్రాజెక్టు పనులు మాత్రమే నత్తనడక ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డోర్నకల్, వైరా ఎమ్మెల్యేలు డీఎస్ రెడ్యానాయక్, మదన్‌లాల్, సీఎం కార్యాలయం చీఫ్ సెక్రటరీ స్మితాసబర్‌వాల్, ఈఎన్‌సీ సురేందర్‌రెడ్డి, భువనగిరి కలెక్టర్ అనితరామచంద్రన్, జడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సీఎం కార్యాలయ చీఫ్ సెక్రటరీ స్మితాసబర్వాల్



ఇన్‌టేక్‌వెల్ వద్ద భగీరథ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పక్కన భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, సీఎంవో కార్యదర్శి స్మితాసబర్వాల్, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు..



పాములపల్లి వద్ద పైపులైన్ పనులు పరిశీలిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి

స్పీడ్ పెంచండి..

- మిషన్ భగీరథ పనులు అత్యంత వేగంగా పూర్తి చేయాలి..
- మణుగూరు, అశ్వాపురం మండలాల్లో మిషన్ భగీరథ పనుల పరిశీలన..
- ఈనెల 25 కల్లా పనులు పూర్తి కావాలని ఆదేశం..
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి..

అశ్వాపురం రూరల్, జనవరి 6 : అత్యంతం వేగంగా మిషన్ భగీరథ పనులు పూర్తి చేయాలని, ఇన్‌టేక్‌వెల్, పైపులైన్ పనులు త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డితో పాటుగా ముఖ్యమంత్రి కార్యదర్శి స్మితాసబర్వాల్, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పనులను పరిశీలించారు. తొలుత హైదరాబాద్ నుంచి వారు ప్రత్యేక హెలీక్యాప్టర్‌లో మణుగూరు చేరుకొని అక్కడ నుంచి అశ్వాపురం మండలంలోని కుమ్మరిగూడెంలో గోదావరి ఒడ్డున నిర్మిస్తున్న ఇంటేక్‌వెల్ పనులను పరిశీలించారు. అనుకున్న గడువులోపు పనులు పూర్తి చేసేందుకు అధికారులు రోజువారి ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. పనులు ఆలస్యంగా నడుస్తుండటంతో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనులు త్వరతగతిన పూర్తయ్యేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈనెల 25వ తేదీ కల్లా ఇంటేక్‌వెల్ నిర్మాణాన్ని పూర్తిచేయాలన్నారు. ముఖ్యమంత్రి కార్యదర్శి స్మితా సబర్వాల్ అధికారులతో మాట్లాడుతూ.. రోజు వారీ ప్రణాళికలు సిద్ధం చేసుకొని ఆలక్ష్యంతో ముందుకెళ్ళాలన్నారు. ఆలస్యం జరగకుండా ఉండేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం వారు రథం గుట్టవద్ద ఇప్పటికే 95 శాతం పనులు పూర్తయినటువంటి 40 ఎంఎల్‌డీ వాటర్‌ట్రీట్‌మెంట్ ప్లాంట్ పనులను, 900 కేఎల్, 3900 కేఎల్ సామర్థ్యం గల రెండు స్టోరేజ్ రిజర్వాయర్లను పరిశీలించారు. అనంతరం ఫేజ్–2కు సంబంధించిన పైపులైన్ పనుల స్థితిగతులపై ఆరా తీశారు. అంతేకాక ఇంట్రా విలేజ్‌కు సంబంధించి అంతర్గత పైపులైన్, ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మాణ పనులు అనుకున్న సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు కాస్త ఆలస్యంగా నడుస్తున్నాయని మరింత వేగవంతం చేయాలని గుత్తేదార్లను, అధికారులను ఆదేశించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న మిషన్ భగీరథ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని, జిల్లాలో 2250 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నామన్నారు. ఉగాది వరకు ప్రతీ ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందజేస్తామన్నారు. ఈనెల 25 కల్లా పనులు పూర్తి చేసి ట్రైయల్ రన్‌కు సిద్ధం చేయాలని అధికారులను అదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, మిషన్ భగీరథ ఈఎన్‌సీ సురేందర్‌రెడ్డి, సీఈ విజయపాల్‌రెడ్డి, మిషన్ భగీరథ కన్సల్టెంట్ సురేష్, ఎస్ఈ కే.శ్రీనివాస్, ఖమ్మం జేసీ వినయ్‌క్రిష్ణారెడ్డి, భద్రాద్రి సబ్ కలెక్టర్ పమేలా సత్పతి, భూర్గపాడు ఏఎంసీ చైర్‌పర్సన్ సూరపాక విజయనిర్మల, జడ్పీటీసీలు తోకల లత, బట్టా విజయ్‌గాంధీ, మిషన్ భగీరథ ఈఈలు రవీందర్, కిరణ్‌కుమార్, శ్యాంరావు, డీఈలు ఏసుబాబు, మాణిక్యారావు, నలిని, వాణిశ్రీ, ప్రసాద్, ఏఈలు, అశ్వాపురం ఎంపీడీవో శ్రీదేవి, మణుగూరు తహసీల్దార్ నాగప్రసాద్., అశ్వాపురం, భూర్గంపాడు, మణుగూరు మండలాల అధికారులు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ఇన్‌టేక్‌వెల్ వద్ద అధికారులతో మాట్లాడుతున్న సీఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్



రథంగుట్ట వద్ద సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పక్కన భగీరథ వైస్ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యే పాయం, సీఎంవో కార్యదర్శి స్మితాసబర్వాల్ భద్రాద్రి కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు..

ప్రతి ఇంటికీ సురక్షిత నీరు..

రాష్ట్ర ప్రభుత్వ మహాయజ్ఞం మిషన్ భగీరథ..

- మిషన్ భగీరథతో 24 వేల ఆవాసాలకు తాగునీరు...
- రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ప్రతీ ఇంటికి స్వచ్ఛమైన మంచినీరు సీఎం కేసీఆర్ సంకల్పం...
- భగీరథ పనులు అత్యంత వేగంగా పూర్తయ్యేలా చర్యలు..
- ఈనెల 25లోగా పనులు పూర్తిచేయాలి...
- మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి
- మణుగూరు, అశ్వాపురం మడలాల సరిహద్దులోని రథంగుట్ట వద్ద పనుల పురోగతిపై ప్రత్యేక సమీక్ష

మణుగూరు, నమస్తేతెలంగాణ : ప్రతీ ఇంటింటికి స్వచ్ఛమైన నల్లా నీరు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో పనిచేస్తుందని, అద్భుతంగా భగీరథ పనులు నడుస్తున్నాయని, ప్రతీ ఇంటికీ నల్లా ద్వారా సురక్షిత నీరు అందజేయాలనేదే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పమని, రాష్ట్ర ప్రభుత్వం మహాయజ్ఞంలా చేపట్టిన మిషన్ భగీరథతో 24 వేల ఆవాసాలకు తాగు నీరందిస్తున్నట్లు రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డితో పాటు సీఎంవో ప్రత్యేక అధికారి కార్యదర్శి స్మితాసబర్వాల్, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరు, అశ్వాపురం మండలాల్లో మిషన్ భగీరథ పనులను పరిశీలించారు. తొలుత హైదరాబాద్ నుంచి వారు ప్రత్యేక హెలీక్యాప్టర్‌లో మణుగూరు చేరుకొని అక్కడ నుంచి నేరుగా అశ్వాపురం మండలంలోని కుమ్మరిగూడెం గ్రామంలోని గోదావరి ఒడ్డున నిర్మిస్తున్న మిషన్ భగీరథ ఇన్‌టెక్‌వెల్, పైపులైన్ పనులు పరిశీలించారు. అనంతరం మణుగూరు, అశ్వాపురం మండలాల సరిహద్దు రథంగుట్ట వద్ద మిషన్ భగీరథ అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని దుమ్ముగూడెం, పూసూరు, పాలేరు, వైరాల్లో ప్రాజెక్టులు చేపట్టామని పనులు పూర్తయ్యేదశలో ఉన్నాయన్నారు. ఖమ్మం జిల్లాలోని వైరా, పాలేరు ప్రాజెక్టులు పూర్తికాగా ముడినీటిని గ్రామాలకు చేరవేసేందుకు ట్రయల్ రన్ నిర్వహిస్తామన్నారు. అనుకున్న సమయానికి నీళ్ళు ఇవ్వాలని అధికారులందరూ సమిష్టిగా పని చేస్తున్నారన్నారు. అధికారులు, ఏజెన్సీలు కలిసి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. దుమ్ముగూడెం వద్ద నిర్మిస్తున్న ప్రాజెక్టు అతి పెద్దదని 1480 గ్రామాలకు నీరందించే పథకం అన్నారు. పనులు శరవేగంగా కొనసాగేందుకే ఈ పర్యవేక్షణ చేపట్టామన్నారు. అత్యంతం వేగంగా మిషన్ భగీరథ సిద్ధం చేయాలని, ఇన్‌టెక్‌వెల్, పైపులైన్ పనులు త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. రథంగుట్టపైన రిజర్వాయర్ల నిర్మాణం పనులు స్పీడ్‌గా జరుగుతున్నాయన్నారు. అన్ని గ్రామాలకు ఇంటింటికి నీరందించే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మిషన్‌భగీరథ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, సీఎం కేసీఆర్ భగీరథ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు.

అనంతరం భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణాలో ఏ ఆడబిడ్డ తాగునీటి కోసం రోడ్డెక్కరాదనే సదుద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి పనులు స్వయంగా పరిశీలిస్తున్నారన్నారు. రూ. 42 వేల కోట్లతో చేపట్టిన ఈ పథకానికి ఇప్పటి వరకు రెండు సంవత్సరాల కాలంకు గానూ రూ.21 వేల కోట్లు ఖర్చు చేయటం జరిగిందన్నారు. మంత్రి సారథ్యంలో ఫేజ్–1లో బల్క్ వాటర్‌ను గ్రామాలకు అందించే దిశగా శరవేగంగా పనులు కొనసాగిస్తున్నామన్నారు. పూసూరు నుంచి 147 గ్రామాలకు జనవరి 10 వతేదీ నాటికి అందించేందుకు ప్రణాళిక రూపొందించామని, అదేవిధంగా ఖమ్మం జిల్లాలోని పాలేరు నుంచి 370 గ్రామాలకు జనవరి 20 వతేదీన వైరా ప్రాజెక్టు నుంచి 460 గ్రామాలకు ఈనెల 25న ట్రయల్‌రన్ నిర్వహిస్తున్నామన్నారు. 4 నియోజక వర్గాలలోని 20 మండలాల్లోని 1480 గ్రామాలకు నీరందించేందుకు పనులు శరవేగంగా కొనసాగిస్తున్నామన్నారు. అందులో భాగంగానే నేడు ఇక్కడ పనులు పర్యవేక్షించడం జరిగిందన్నారు. దాదాపు పూర్తి కావచ్చాయని, అధికారులు ఎంతగానో శ్రమిస్తున్నారన్నారు. అధికారులను, ఏజెన్సీలను అప్రమత్తం చేయటం జరిగిందన్నారు. అటవీ అనుమతులన్ని వచ్చాయని పనులను వేగిర పరచాల్సి ఉందన్నారు. ఈ నెల 25లోగా సాధ్యమైనంత వరకు పూర్తిచేయాలని మిగిలిన పనులను వచ్చే నెల మొదటి వారంలోగా పూర్తి చేసేందుకు అధికారులను ఆదేశించామన్నారు. రాష్ట్రంలోనే 21వేల ఆవాసాలకు తాగు నీరందించే ఈ మిషన్ భగీరథకు ఏది సాటిరాదన్నారు. ప్రతి ఇంటికీ నల్లా ద్వారా సురక్షిత నీరు అందజేయాలనేదే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పమని, అత్యంతం వేగంగా మిషన్ భగీరథ పనులు త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎంవో ప్రత్యేక అధికారి కార్యదర్శి స్మితాసబర్వాల్, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఈఎన్‌సీ సురేందర్‌రెడ్డి, భద్రాద్రి కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, జేసీ వినయ్‌క్రిష్ణారెడ్డి, భద్రాద్రి సబ్ కలెక్టర్ పమేలా సత్పతి, సీఈ విజయపాల్‌రెడ్డి, మిషన్ భగీరథ కన్సల్టెంట్ సురేష్, ఎస్ఈ కే. శ్రీనివాస్, భూర్గంపాడు ఏఎంసీ చైర్‌పర్సన్ సూరపాక విజయనిర్మల, జడ్పీటీసీలు తోకల లత, బట్టా విజయ్‌గాంధీ, మిషన్ భగీరథ ఈఈలు రవీందర్, కిరణ్‌కుమార్, శ్యాంరావు, డీఈలు ఏసుబాబు, మాణిక్యారావు, నలిని, వాణిశ్రీ, ప్రసాద్, ఏఈలు, అశ్వాపురం ఎంపీడీవో శ్రీదేవి, మణుగూరు తహసీల్దార్ నాగప్రసాద్. అశ్వాపురం, భూర్గంపాడు, మణుగూరు మండలాల అధికారులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో పాల్గొన్న అధికారులు...

రూ.1700 కోట్లతో పనులు..



మాదిరిపురం వద్ద మిషన్ భగీరథ పనులు పరిశీలిస్తున్న మంత్రి తుమ్మల పక్కన ఎమ్మెల్యే మదన్‌లాల్



మంత్రి తుమ్మల, ప్రశాంత్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్

- రూ.21 వేల కోట్లతో 24 వేల గ్రామాలకు తాగునీరు
- ఈనెల చివరిలోపు మొదటి దశ గ్రామాల్లో తాగునీటి సరఫరా
- మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి

తిరుమలాయపాలెం : పల్లెల్లో ప్రతీ ఇంటా తాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన మిషన్ భగీరథ పనులు ముమ్మరంగా సాగుతున్నట్లు మిషన్ భగీరథ ప్రాజెక్టు వైస్ చైర్మన్ వేముల ప్రశాంతరెడ్డి తెలిపారు. మండలంలోని మాదిరిపురంలో శనివారం ఖమ్మం, వరంగల్ జిల్లాలకు సాగునీరు అందించే మిషన్ భగీరథ పనులపై రోడ్డు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుతో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రూ.21వేల కోట్లతో 24 వేల గ్రామాల్లో మిషన్ భగీరథ మొదటి దశ పనులు జరుగుతున్నట్లు వివరించారు. మొదటి దశ గ్రామాల్లో పనులు పూర్తికావస్తున్న నేపథ్యంలో 75శాతం గ్రామాల్లో ఈనెల 20తేదీ లోపు తాగునీరు అందించనున్నట్లు చెప్పారు. మిగతా 25శాతం గ్రామాల్లో ఫిబ్రవరి లోపు అందిస్తామన్నారు. వరంగల్ జిల్లాలోని 17 మండలాలు, ఖమ్మం జిల్లాలోని తిరుమలాయపాలెం మండలానికి పాలేరు రిజర్వాయర్ నుంచి తాగు నీరు అందించేందుకు రూ.1700 కోట్లతో మాదిరిపురం వద్ద మిషన్ భగీరథ పనులు చేపట్టినట్లు చెప్పారు. రెండు జిల్లాల్లో 1708 గ్రామాలకు తాగునీరు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఇంటింటా నల్లా నీరు అందించకపోతే మళ్లీ ఓట్ల కోసం ప్రజల ముందుకు రామనే సవాలుగా తీసుకొని సీఎం కేసీఆర్ మిషన్ భగీరథ పనులు చేపట్టినట్లు చెప్పారు. మాదిరిపురం భగీరథ ప్రాజెక్టు పనులపై సూక్ష్మస్థాయిలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టు ఇంటేక్‌వెల్స్ నిర్మాణం, పంపింగ్‌వెల్స్, ట్యాంకులు, గ్రామాల్లో పైపులైన్ నిర్మాణాలను సమీక్షించారు. మాదిరిపురం భగీరథ పనుల తీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు నత్తనడకగా సాగడపై అధికారులను నిలదీశారు. ఏజెన్సీలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు చేయలేకపోతే వెళ్లిపోవాలని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితిలో ఈనెల 20 తేదీలోపు పనులు పూర్తిచేయాలని ఆదేశించారు.

తిరుమలాయపాలెం పనులు పూర్తి చేయండి : మంత్రి తుమ్మల

మిషన్ భగీరథ ద్వారా తిరుమలాయపాలెం మండలానికి తాగునీరు అందించే పనులు ఈనెల 14 తేదీలోపు పూర్తిచేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరావు అధికారులను ఆదేశించారు. వచ్చే సంక్రాంతి లోపు మండలంలోని గ్రామాలకు తాగునీరు సరఫరా చేయాలని చెప్పారు. రాష్ట్రంలో ఒక్క మాదిరిపురం మిషన్ భగీరథ ప్రాజెక్టు పనులు మాత్రమే నత్తనడక ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డోర్నకల్, వైరా ఎమ్మెల్యేలు డీఎస్ రెడ్యానాయక్, మదన్‌లాల్, సీఎం కార్యాలయం చీఫ్ సెక్రటరీ స్మితాసబర్‌వాల్, ఈఎన్‌సీ సురేందర్‌రెడ్డి, భువనిగిరి కలెక్టర్ అనితరామచంద్రన్, జడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సీఎం కార్యాలయ చీఫ్ సెక్రటరీ స్మితాసబర్వాల్



ఇన్‌టేక్‌వెల్ వద్ద భగీరథ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పక్కన భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, సీఎంవో కార్యదర్శి స్మితాసబర్వాల్, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు..



పాములపల్లి వద్ద పైపులైన్ పనులు పరిశీలిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి

స్పీడ్ పెంచండి..

- మిషన్ భగీరథ పనులు అత్యంత వేగంగా పూర్తి చేయాలి..
- మణుగూరు, అశ్వాపురం మండలాల్లో మిషన్ భగీరథ పనుల పరిశీలన..
- ఈనెల 25 కల్లా పనులు పూర్తి కావాలని ఆదేశం..
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి..

అశ్వాపురం రూరల్, జనవరి 6 : అత్యంతం వేగంగా మిషన్ భగీరథ పనులు పూర్తి చేయాలని, ఇన్‌టేక్‌వెల్, పైపులైన్ పనులు త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డితో పాటుగా ముఖ్యమంత్రి కార్యదర్శి స్మితాసబర్వాల్, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పనులను పరిశీలించారు. తొలుత హైదరాబాద్ నుంచి వారు ప్రత్యేక హెలీక్యాప్టర్‌లో మణుగూరు చేరుకొని అక్కడ నుంచి అశ్వాపురం మండలంలోని కుమ్మరిగూడెంలో గోదావరి ఒడ్డున నిర్మిస్తున్న ఇంటేక్‌వెల్ పనులను పరిశీలించారు. అనుకున్న గడువులోపు పనులు పూర్తి చేసేందుకు అధికారులు రోజువారి ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. పనులు ఆలస్యంగా నడుస్తుండటంతో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనులు త్వరతగతిన పూర్తయ్యేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈనెల 25వ తేదీ కల్లా ఇంటేక్‌వెల్ నిర్మాణాన్ని పూర్తిచేయాలన్నారు. ముఖ్యమంత్రి కార్యదర్శి స్మితా సబర్వాల్ అధికారులతో మాట్లాడుతూ.. రోజు వారీ ప్రణాళికలు సిద్ధం చేసుకొని ఆలక్ష్యంతో ముందుకెళ్ళాలన్నారు. ఆలస్యం జరగకుండా ఉండేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం వారు రథం గుట్టవద్ద ఇప్పటికే 95 శాతం పనులు పూర్తయినటువంటి 40 ఎంఎల్‌డీ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పనులను, 900 కేఎల్, 3900 కేఎల్ సామర్థ్యం గల రెండు స్టోరేజ్ రిజర్వాయర్లను పరిశీలించారు. అనంతరం ఫేజ్-2కు సంబంధించిన పైపులైన్ పనుల స్థితిగతులపై ఆరా తీశారు. అంతేకాక ఇంట్రా విలేజ్‌కు సంబంధించి అంతర్గత పైపులైన్, ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మాణ పనులు అనుకున్న సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు కాస్త ఆలస్యంగా నడుస్తున్నాయని మరింత వేగవంతం చేయాలని గుత్తేదార్లను, అధికారులను ఆదేశించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న మిషన్ భగీరథ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని, జిల్లాలో 2250 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నామన్నారు. ఉగాది వరకు ప్రతీ ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందజేస్తామన్నారు. ఈనెల 25 కల్లా పనులు పూర్తి చేసి ట్రైయల్ రన్‌కు సిద్ధం చేయాలని అధికారులను అదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, మిషన్ భగీరథ ఈఎన్‌సీ సురేందర్‌రెడ్డి, సీఈ విజయపాల్‌రెడ్డి, మిషన్ భగీరథ కన్సల్టెంట్ సురేష్, ఎస్ఈ కే.శ్రీనివాస్, ఖమ్మం జేసీ వినయ్‌క్రిష్ణారెడ్డి, భద్రాద్రి సబ్ కలెక్టర్ పమేలా సత్పతి, భూర్గపాడు ఏఎంసీ చైర్‌పర్సన్ సూరపాక విజయనిర్మల, జడ్పీటీసీలు తోకల లత, బట్టా విజయ్‌గాంధీ, మిషన్ భగీరథ ఈఈలు రవీందర్, కిరణ్‌కుమార్, శ్యాంరావు, డీఈలు ఏసుబాబు, మాణిక్యారావు, నలిని, వాణిశ్రీ, ప్రసాద్, ఏఈలు, అశ్వాపురం ఎంపీడీవో శ్రీదేవి, మణుగూరు తహసీల్దార్ నాగప్రసాద్., అశ్వాపురం, భూర్గంపాడు, మణుగూరు మండలాల అధికారులు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ఇన్‌టేక్‌వెల్ వద్ద అధికారులతో మాట్లాడుతున్న సీఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్



రథంగుట్ట వద్ద సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పక్కన భగీరథ వైస్ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యే పాయం, సీఎంవో కార్యదర్శి స్మితాసబర్వాల్ భద్రాద్రి కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు..

ప్రతి ఇంటికీ సురక్షిత నీరు..

రాష్ట్ర ప్రభుత్వ మహాయజ్ఞం మిషన్ భగీరథ..

- మిషన్ భగీరథతో 24 వేల ఆవాసాలకు తాగునీరు...
- రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ప్రతీ ఇంటికి స్వచ్ఛమైన మంచినీరు సీఎం కేసీఆర్ సంకల్పం...
- భగీరథ పనులు అత్యంత వేగంగా పూర్తయ్యేలా చర్యలు..
- ఈనెల 25లోగా పనులు పూర్తిచేయాలి...
- మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి
- మణుగూరు, అశ్వాపురం మడలాల సరిహద్దులోని రథంగుట్ట వద్ద పనుల పురోగతిపై ప్రత్యేక సమీక్ష

మణుగూరు, నమస్తేతెలంగాణ : ప్రతీ ఇంటింటికి స్వచ్ఛమైన నల్లా నీరు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో పనిచేస్తుందని, అద్భుతంగా భగీరథ పనులు నడుస్తున్నాయని, ప్రతీ ఇంటికీ నల్లా ద్వారా సురక్షిత నీరు అందజేయాలనేదే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పమని, రాష్ట్ర ప్రభుత్వం మహాయజ్ఞంలా చేపట్టిన మిషన్ భగీరథతో 24 వేల ఆవాసాలకు తాగు నీరందిస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డితో పాటు సీఎంవో ప్రత్యేక అధికారి కార్యదర్శి స్మితాసబర్వాల్, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరు, అశ్వాపురం మండలాల్లో మిషన్ భగీరథ పనులను పరిశీలించారు. తొలుత హైదరాబాద్ నుంచి వారు ప్రత్యేక హెలీక్యాప్టర్‌లో మణుగూరు చేరుకొని అక్కడ నుంచి నేరుగా అశ్వాపురం మండలంలోని కుమ్మరిగూడెం గ్రామంలోని గోదావరి ఒడ్డున నిర్మిస్తున్న మిషన్ భగీరథ ఇన్‌టెక్‌వెల్, పైపులైన్ పనులు పరిశీలించారు. అనంతరం మణుగూరు, అశ్వాపురం మండలాల సరిహద్దు రథంగుట్ట వద్ద మిషన్ భగీరథ అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని దుమ్ముగూడెం, పూసూరు, పాలేరు, వైరాల్లో ప్రాజెక్టులు చేపట్టామని పనులు పూర్తయ్యేదశలో ఉన్నాయన్నారు. ఖమ్మం జిల్లాలోని వైరా, పాలేరు ప్రాజెక్టులు పూర్తికాగా ముడినీటిని గ్రామాలకు చేరవేసేందుకు ట్రయల్ రన్ నిర్వహిస్తామన్నారు. అనుకున్న సమయానికి నీళ్ళు ఇవ్వాలని అధికారులందరూ సమిష్టిగా పని చేస్తున్నారన్నారు. అధికారులు, ఏజెన్సీలు కలిసి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. దుమ్ముగూడెం వద్ద నిర్మిస్తున్న ప్రాజెక్టు అతి పెద్దదని 1480 గ్రామాలకు నీరందించే పథకం అన్నారు. పనులు శరవేగంగా కొనసాగేందుకే ఈ పర్యవేక్షణ చేపట్టామన్నారు. అత్యంతం వేగంగా మిషన్ భగీరథ సిద్ధం చేయాలని, ఇన్‌టెక్‌వెల్, పైపులైన్ పనులు త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. రథంగుట్టపైన రిజర్వాయర్ల నిర్మాణం పనులు స్పీడ్‌గా జరుగుతున్నాయన్నారు. అన్ని గ్రామాలకు ఇంటింటికి నీరందించే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మిషన్‌భగీరథ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, సీఎం కేసీఆర్ భగీరథ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు.

అనంతరం భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణాలో ఏ ఆడబిడ్డ తాగునీటి కోసం రోడ్డెక్కరాదనే సదుద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి పనులు స్వయంగా పరిశీలిస్తున్నారన్నారు. రూ. 42 వేల కోట్లతో చేపట్టిన ఈ పథకానికి ఇప్పటి వరకు రెండు సంవత్సరాల కాలంకుగానూ రూ.21 వేల కోట్లు ఖర్చు చేయటం జరిగిందన్నారు. మంత్రి సారథ్యంలో ఫేజ్-1లో బల్క్ వాటర్‌ను గ్రామాలకు అందించే దిశగా శరవేగంగా పనులు కొనసాగిస్తున్నామన్నారు. పూసూరు నుంచి 147 గ్రామాలకు జనవరి 10 వతేదీ నాటికి అందించేందుకు ప్రణాళిక రూపొందించామని, అదేవిధంగా ఖమ్మం జిల్లాలోని పాలేరు నుంచి 370 గ్రామాలకు జనవరి 20 వతేదీన వైరా ప్రాజెక్టు నుంచి 460 గ్రామాలకు ఈనెల 25న ట్రయల్‌రన్ నిర్వహిస్తున్నామన్నారు. 4 నియోజక వర్గాలలోని 20 మండలాల్లోని 1480 గ్రామాలకు నీరందించేందుకు పనులు శరవేగంగా కొనసాగిస్తున్నామన్నారు. అందులో భాగంగానే నేడు ఇక్కడ పనులు పర్యవేక్షించడం జరిగిందన్నారు. దాదాపు పూర్తి కావచ్చాయని, అధికారులు ఎంతగానో శ్రమిస్తున్నారన్నారు. అధికారులను, ఏజెన్సీలను అప్రమత్తం చేయటం జరిగిందన్నారు. అటవీ అనుమతులన్ని వచ్చాయని పనులను వేగిర పరచాల్సి ఉందన్నారు. ఈ నెల 25లోగా సాధ్యమైనంత వరకు పూర్తిచేయాలని మిగిలిన పనులను వచ్చే నెల మొదటి వారంలోగా పూర్తి చేసేందుకు అధికారులను ఆదేశించామన్నారు. రాష్ట్రంలోనే 21వేల ఆవాసాలకు తాగు నీరందించే ఈ మిషన్ భగీరథకు ఏది సాటిరాదన్నారు. ప్రతి ఇంటికీ నల్లా ద్వారా సురక్షిత నీరు అందజేయాలనేదే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పమని, అత్యంతం వేగంగా మిషన్ భగీరథ పనులు త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎంవో ప్రత్యేక అధికారి కార్యదర్శి స్మితాసబర్వాల్, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఈఎన్‌సీ సురేందర్‌రెడ్డి, భద్రాద్రి కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, జేసీ వినయ్‌క్రిష్ణారెడ్డి, భద్రాద్రి సబ్ కలెక్టర్ పమేలా సత్పతి, సీఈ విజయపాల్‌రెడ్డి, మిషన్ భగీరథ కన్సల్టెంట్ సురేష్, ఎస్ఈ కే. శ్రీనివాస్, భూర్గంపాడు ఏఎంసీ చైర్‌పర్సన్ సూరపాక విజయనిర్మల, జడ్పీటీసీలు తోకల లత, బట్టా విజయ్‌గాంధీ, మిషన్ భగీరథ ఈఈలు రవీందర్, కిరణ్‌కుమార్, శ్యాంరావు, డీఈలు ఏసుబాబు, మాణిక్యారావు, నలిని, వాణిశ్రీ, ప్రసాద్, ఏఈలు, అశ్వాపురం ఎంపీడీవో శ్రీదేవి, మణుగూరు తహసీల్దార్ నాగప్రసాద్. అశ్వాపురం, భూర్గంపాడు, మణుగూరు మండలాల అధికారులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో పాల్గొన్న అధికారులు...


లాటరీ పద్ధతిన డబుల్‌బెడ్‌రూం లబ్ధిదారుల ఎంపిక

చింతకాని, జనవరి 6 : మండల పరిధిలోని బస్వాపురంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూం లబ్ధిదారులను రెవెన్యూ అధికారులు లాటరీ పద్ధతిన శనివారం ఎంపిక చేశారు. గ్రామంలో మొత్తం 20 డబుల్‌బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను రెవెన్యూ అధికారులు ప్రజల వద్ద నుంచి స్వీకరించిన దరఖాస్తులలో అర్హుల ఎంపిక కోసం తహసీల్దార్ కారుమంచి శ్రీనివాసరావు, ఎంపీడీఓ నవాబ్‌పాషా ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. గ్రామంలోని అన్ని పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి నిస్పక్షపాతంగా అర్హుల జాబితా సిద్ధం చేశారు. గ్రామంలో కనీసం నివసించటానికి గుడిసెగాని, స్థలంగాని లేని వారిని లబ్ధిదారులుగా గుర్తించి గ్రామ సభల ద్వారా ఎంపిక చేశారు. డబుల్‌బెడ్‌రూం ఇండ్ల కేటాయింపులో కృషి చేసిన తహసీల్దార్ కారుమంచి శ్రీనివాసరావు, ఎంపీడీఓ నవాబ్‌పాషా, ఆర్‌ఐ రఘు, వీఆర్‌ఓ కృష్ణంరాజులను అన్ని పార్టీల నాయకులు,గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బొడ్డు సుగుణమ్మ, రఘు, కృష్ణంరాజు, రమేష్, సోమా నాగేశ్వరరావు, ఆవుల తిరుపతిరావు, బుర్రా ముత్తయ్య, మామిడాల యాలాద్రి, చంద్రకాని రాంమూర్తి, రాసాల మోహన్‌రావు, బొడ్డు కొండలు, కె శ్రీను, కె గోపి తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారులను ఎంపిక చేస్తున్న అధికారులు

నిరుపేదలకు సొంతిల్లే సీఎం కేసీఆర్ లక్ష్యం
పెంట్యాల పుల్లయ్య, మండల పార్టీ అధ్యక్షుడు

నిరుపేదలకు సొంత ఇల్లు ఉండాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య తెలిపారు. గ్రామం లో నిర్వహించిన 20 డబుల్‌ఇండ్లను నిరుపేదలను లబ్ధిదారులుగా ఎంపిక చేయటం ద్వారా సీఎం కల సాకారమైందన్నారు.గ్రామానికి 20 డబుల్ బెడ్‌ఇండ్లను కేటాయించినందుకు సీఎం కేసీఆర్‌కు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.


పెంట్యాల పుల్లయ్య

లబ్ధిదారుల ఎంపిక నిష్పక్షపాతం
బొడ్డు సుగుణమ్మ, సర్పంచ్

గ్రామంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూం లబ్ధిదారుల ఎంపిక నిష్పక్షపాతంగా జరిగిందని సర్పంచ్ బొడ్డు సుగుణమ్మ తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక కోసం రెవెన్యూ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి నిలువ నీడకూడా లేని నిరుపేదలను ఎంపిక చేశారు. లబ్ధిదారుల ఎంపికలో సర్పంచ్‌గా తనవంతు కృషి చేశానని, ఈ ఎంపికలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇచ్చినందుకు సీఎం కేసీఆర్‌కు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు గ్రామస్తుల తరుపున కృతజ్ఞతలు

రేపు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ నూతన భవనం ప్రారంభం

మధిర, నమస్తే తెలంగాణ, జనవరి 6: మండల పరిధిలోని సిద్ధినేనిగూడెం ప్రాథమిక సహకార పరపతి సంఘం నూతన భవనాన్ని ఈ నెల 8వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ బాబు ప్రారంభిస్తారని సిద్ధినేనిగూడెం పీఏసీఎస్ అధ్యక్షుడు కటికల వెంకటసత్యనారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రోడ్లు భవనాలు, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మధిర ఎమ్మెల్యే మల్లు భట్టివిక్రమార్క, డీసీసీబీ డైరెక్టర్ బోజెడ్ల అప్పారావు, ఎంపీపీ వేమిరెడ్డి వెంకట్రావమ్మ, జడ్పీటీసీ మూడ్ ప్రియాంక, సిద్ధినేనిగూడెం ఎంపీటీసీ తోక చిన్నపుల్లయ్య, సర్పంచ్ సూరంశెట్టి ఉషారాణి, నాగవరప్పాడు సర్పంచ్ చావలి రామరాజు, ఖమ్మం డీసీవో బీ.ఝుంకిలాల్, డీసీసీబీ సీఈవో వీ.వసంతరావులు హాజరవుతారని, ఈ కార్యక్రమంలో ప్రజలు, రైతులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఆటో స్టార్టర్లను తొలగించాలి



బోనకల్లు, జనవరి 6: విద్యుత్ ఆటోమ్యాటిక్ స్టార్టర్లను రైతులు తొలగించాలని మండల వ్యవసాయశాఖ అధికారి పీ.వాహిని, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బంధం శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని రావినూతల గ్రామంలో రైతులు మోటార్లకు ఏర్పాటు చేసిన ఆటోమ్యాటిక్ స్టార్టర్లను తొలగింపు కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ వేమూరి ప్రసాద్, జిల్లా సమితి సభ్యులు మందడపు తిరుమలరావు, మండల రైతు సమన్వయ సమితి సభ్యులు చావా హనుమంతరావు, ఉమ్మనేని కృష్ణ, టీఆర్‌ఎస్ నాయకులు కొమ్మినేని సత్యనారాయణ, తోట చలపతి, ముక్కపాటి వీరయ్య, ఇరుగు నాగభూషణం, బోయినపల్లి మురళీ, ఆదూరి ప్రసాద్, తాల్లూరి డేవిడ్, బాణోతు కృష్ణ, బంధం రజిత, బంధం కళ్యాణితదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి

బోనకల్లు, జనవరి 6 : రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ముష్టికుంట్ల టీఆర్‌ఎస్ పార్టీ గ్రామఅధ్యక్షుడు, మండల రైతు సమన్వయసమితి సభ్యుడు బోయినపల్లి మురళీ అన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా వినియోగంపై రైతులకు వ్యవసాయ విస్తరణ అధికారుల సమక్షంలో శనివారంఆయన మాట్లాడుతూ పంటల సాగుకు ఏర్పాటు చేసుకున్న విద్యుత్ మోటార్లు సక్రమంగా ఉపయోగించుకోవాలని, రైతాంగం మోటార్లకు అమర్చిన స్టార్టర్లను తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

చింతకాని, జనవరి 6 : మండల పరిధిలోని బొప్పారం గ్రామ పంచాయతి గాంధీనగర్ కాలనీలో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీటీసీ బూరగడ్డ జ్యోతి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల నుంచి సీసీ రోడ్లను నిర్మిస్తున్నారని, నిబంధనల ప్రకారం నాణ్యతగా నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాళంగి చలమయ్య, సభ్యులు వజీర్, యస్‌కె సిలార్ సాహెబ్, కూరపాటి రాము, ఓర్సు వీరభద్రం, బూరుగడ్డ లక్ష్మినారాయణ, బత్తిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

9, 10 తేదీల్లో ఓడీఎఫ్ గ్రామాల గుర్తింపు

బోనకల్లు, జనవరి 6: మలవిసర్జన రహిత గ్రామాల(ఓడీఎఫ్)ను ఈ నెల 9, 10 తేదీల్లో గుర్తించనున్నట్లు ఎంపీడీవో విద్యాలత ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వంద శాతం మరుగుదొడ్లు పూర్తయిన గ్రామాలను గుర్తించి ఆ గ్రామాలను ఓడీఎఫ్ గ్రామాలుగా ప్రకటించబోతున్నట్లు తెలిపారు. 9న ముష్టికుంట్ల, రావినూతల, జానకీపురం, కలకోట, 10న చొప్పకట్లపాలెం, బోనకల్లు, పెద్దబీరవల్లి, చిన్నబీరవల్లి, గోవిందాపురం-ఎ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తామని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డుమెంబర్లు, గ్రామస్థాయి అధికారులు, ఉపాధి, ఐకేపీ సిబ్బంది పూర్తిస్థాయిలో పాల్గొనాలని సూచించారు.

ప్రతి పౌరుడు హక్కులతో పాటు బాధ్యతలు గుర్తెరగాలి

మధిర, నమస్తేతెలంగాణ, జనవరి 6: ప్రతి పౌరుడు తమ హక్కులతో పాటు బాధ్యతలను గుర్తెరగాలని మధిర మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రధాన జడ్జీ బీ.రాజేష్ అన్నారు. మండల పరిధిలోని వంగవీడు గ్రామంలో మండల న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు అధ్యక్షతన శనివారం నిర్వహించిన న్యాయచైతన్య సదస్సులో జడ్జీ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ప్రజలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. అనంతరం న్యాయవాదులు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్జీ ఎం.మధుమతి, మధిర బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు వాసంశెట్టి కోటేశ్వరరావు, జడ్పీటీసీ మూడ్ ప్రియాంక, న్యాయవాదులు దిరిశాల జగన్మోహన్‌రావు, కోట జ్ఞానేష్, అవ్వా విజయలక్ష్మీ, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న జడ్జీ రాజేష్

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

బోనకల్లు, జనవరి 6: ప్రతిఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా లీగల్ సెల్ అథారిటీ చైర్మన్ కే.వినోద్‌కుమార్ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు న్యాయ చైతన్య సదస్సులో శనివారం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు, చట్టాలు, పోలీసు వ్యవస్థ, సెక్షన్లపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు ఆ రకంగా అవగాహన కలిగి ఉన్నప్పుడే మానసిక స్థైర్యం కలుగుతుందన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, లైంగిక వేధింపులను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించేందుకు అన్ని కోర్టులలో లోక్‌అదాలత్‌లు ఏర్పాటు చేసి వాటికి పరిష్కార మార్గాలు చూపుతున్నట్లు పేర్కొన్నారు. ఎన్ని చట్టాలు ఉన్నప్పటికీ మహిళలపై లైంగిక వేధింపులు, అత్యాచారాలు రోజురోజుకు పెరిగిపోతూనే ఉన్నాయన్నారు. మహిళలకు కూడా సమాన హక్కు కావాలని పోటీపడుతున్న ఈ రోజుల్లో చట్టాలపై అవగాహన లేకపోవడం వల్లనే వేధింపులకు గురికావాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ ఏడునూతల శ్రీనివాసరావు, ఎస్సై ఇంద్రసేనారెడ్డి, ప్రిన్సిపాల్ రవిబాబు, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వినోద్‌కుమార్

రాయితీపై రైతులకు బిందు సేద్యం పరికరాలు

ఎర్రుపాలెం, జనవరి6: రైతులు రాయితీలపై బిందుసేద్యం పరికరాలు అందించడం జరుగుతుందని జిల్లా ఆత్మా ఉప సంచాలకులు పీడీ మణిమాల, ఉద్యాన వనశాఖ జిల్లా అధికారి శ్రీనివాసరావులు తెలిపారు. మండల పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో కృషివిజ్ఞాన కేంద్రం వైరా శాస్త్రవేత్త జే.హేమంతకుమార్ ఆత్మా వారి సౌజన్యంతో కందిక్షేత్ర దినోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ రైతులకు బిందుసేద్యం పరికరాలను 100 శాతం రాయితీపై ఇస్తున్నామని, బీసీ, ఓసీలకు 90 శాతం రాయితీ ఉందని తెలిపారు. మామిడితోటలలో పూత త్వరగా రావటానికి మల్టీ-కే ద్రావణాన్ని స్ప్రే చేసుకోవాలని సూచించారు. మధిర వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త డీ.శివానీ మాట్లాడుతూ అపరాల సాగు గురించి రైతులకు వివరించారు. రైతులు బయోఉత్పత్తులను, ఎరువులు అధికంగా వినియోగించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ అధ్యక్షుడు శీలం వెంకట్రామిరెడ్డి, జిల్లా రైతు సమన్వయ సభ్యురాలు వేమిరెడ్డి త్రివేణి, వ్యవసాయ విస్తరణ అధికారులు వై.బాలకృష్ణ, డీ.ధాత్రి, టీ.జిష్ణు, సుష్మ, సాధన, గ్రామరైతులు పాల్గొన్నారు.


వరిక్షేత్ర ప్రదర్శన నిర్వహిస్తున్న వ్యవసాయశాఖాధికారులు

8న ఎంపీ పొంగులేటి రాక

బోనకల్లు, జనవరి 6:మండలంలోని మోటమర్రి గ్రామంలో రూ.23.50 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన సహకార సంఘం భవనాన్ని ఎంపి పొంగులేటి ప్రారంభిస్తారని డీసీసీబీ చైర్మన్ బోజడ్ల అప్పారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం ఎంపీతో పాటు డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయబాబు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావులతో పాటు, స్థానిక ఎమ్మెల్యే మల్లు భట్టివిక్రమార్క హాజరవుతారని, ఉదయం 10.30 గంటలకు జరిగే కార్యక్రమానికి మండల రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

శ్రీవేంకటేశ్వరాలయాల్లో అన్నదానం

మధిర, నమస్తే తెలంగాణ, జనవరి 6: స్థానిక వర్తకసంఘంలో వేంచేసి ఉన్న శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో నామాని సమ్మయ్య జ్ఞాపకార్థం ధర్మపత్ని మణిమాల, ఆర్.వీ.ఎన్.రెడ్డి జ్ఞాపకార్థం ధర్మపత్ని రాజేశ్వరి, పబ్బతి వెంకట మోహన్‌రావు, శ్రీదేవి, దొడ్డా ధనుంజయ్, శ్రీకృష్ణ, విజయలక్ష్మీదేవి, పాలెం యశ్వంత్, కీర్తిశ్రీ, పంతంగి నాగేశ్వరరావు, సరోజినిల వితరణతో శనివారం అన్నదానం నిర్వహించారు. అదేవిధంగా బంజారాకాలనీలో వేంచేసి ఉన్న శ్రీలక్ష్మీపద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో దాతల వితరణతో అన్నదానం నిర్వహించారు. ఆయా ఆలయాల అర్చకులు సంపత్‌కుమార్‌చార్యులు, శ్రీనివాసులఅనంతాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వామి సతీష్, కపిలవాయి జగన్మోహన్‌రావు, గొండేల సూర్యప్రకాశ్‌రావు, రాఘవేంద్ర, కళ్యాణపు పుల్లారావు, గంగవరపు వీరారెడ్డి, తల్లపురెడ్డి నాగిరెడ్డి, కటకం నరసింహారావు పాల్గొన్నారు.



జమలాపురం వెంకన్నకు ప్రత్యేక పూజలు

ఎర్రుపాలెం, జనవరి 6: తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో శనివారం పెద్ద ఎత్తున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు తెల్లవారుజామునే సుప్రభాత సేవతో స్వామివారిని మేలుకొలిపి పంచామృతాలతో అభిషేకించి నూతనవస్త్రాలు ధరింప చేసి పూలమాలలు, తులసిమాలలతో స్వామివారిని అలంకరించి భక్తులకు దర్శింప చేశారు. మహిళా భక్తులు పాలపొంగల్లు చేసి స్వామివారికి నివేదించారు. భక్తులు స్వామివారికి భక్తకళ్యాణం నిర్వహించారు. శ్రీవేంకటేశ్వర భక్తబృందం వారిచే పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అయ్యప్పస్వామి ఆలయంలో శ్రీవేంకటేశ్వరసేవాసమితి ఆధ్వర్యంలో దాత పుల్లూరి సీతరామయ్య వితరణతో భక్తులకు అన్నదానం చేశారు. తులాభార సేవలో భక్తులు తమ బరువుకు సమానమైన బెల్లంను స్వామివారికి సమర్పించారు. డీఆర్‌వో జమ్మలమడుగు శివశ్రీనివాస్, ట్రైనింగ్ ఆఫీసర్ అంబల అశోక్‌కుమార్, తహసీల్దారి అన్సారీ, ఆర్‌ఐ కోటి లింగాచారి, గంటా శ్రీనివాసరావు, చంద్రన్నగౌడ్‌లు ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఏ.వీ.రమణమూర్తి, ప్రధాన అర్చకులు శ్రీనివాసశర్మ, విజయదేవశర్మ, సుదర్శన్‌శాస్త్రీ, రామకృష్ణశాస్త్రీ, సిబ్బంది విజయకుమారి, ఆంజనేయులు, సోమయ్య, భక్తులు పాల్గొన్నారు.

గిరిజనుల జీవితాల్లో

వెలుగులు నింపుతాం..

- కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీలో ఎంపీ, ఎమ్మెల్యే
- మల్లేపల్లిలో పాల్గొన్న ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి


జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పాల్గొన్న ఎమ్మెల్యే అజయ్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు

రఘునాథపాలెం, జనవరి 6: గిరిజనలు తండాలకే పరిమితమై అభివృద్ధికి ఆమడదూరంలో ఉంటూ కడుదుర్భర జీవితాలు గడుపుతున్నారు. ప్రత్యేక తెలంగాణలోనైనా గిరిజనుల బతుకు చిత్రం మారాలి. ఉద్యమ నేతగా గిరిజనుల కష్టాలు చూసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో గిరిజనుల బతుకుల్లో వెలుగులు నింపుతామని ఖమ్మం పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్‌లు అభయమిచ్చారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ కులాల్లో పుట్టిన పేదింటి యువతుల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం చేసేందుకు ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఆ ఆడబిడ్డలను కన్న తల్లిదండ్రులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయి. మంచి ఉద్దేశంతో చేపట్టిన పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలనే సంకల్పంతో సీఎం మంజూరు చేసిన చెక్కులను ఇంటింటికీ తీసుకెళ్లి అందించే బృహత్ కార్యానికి ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ తలపెట్టారు. ఈ మేరకు రఘునాథపాలెం మండలంలో చేపట్టిన ఈ ఇంటింటికీ చెక్కుల పంపిణీ కార్యక్రమం శనివారం రెండో రోజుకు చేరుకుంది. తొలుత మండలంలోని మల్లేపల్లి పంచాయతీలో చేపట్టిన ఈ చెక్కుల పంపిణీని ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రారంభించారు.

- గిరిజనుల కష్టాలు తెలిసిన మహానేత సీఎం కేసీఆర్..: ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

బంగారు తెలంగాణ సాధన ఉద్యమనేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యమౌతుందని ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఉద్యమనేతగా అట్టడుగు వర్గాల సమస్యలను నేరుగా చూసిన మహావ్యక్తిగా ఆయన అభివర్ణించారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల కళ్లల్లో ఆనందాలు వెల్లివిరియాలన్నదే సీఎం కేసీఆర్ ఆశయమని పేర్కొన్నారు. రాష్ట్ర ఏర్పాటు తరువాత తెలంగాణ ముఖచిత్రం పూర్తిగా మారిందని, సీమాంధ్ర పాలకుల హయాంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ రాష్ట్రం ప్రస్తుతం మన నిధులు, మన వనరులను మనమే వినియోగించుకుంటూ అభివృద్ధిలో దూసుకుపోతున్నామన్నారు. విజన్ ఉన్న మహానేత సీఎం కేసీఆర్ అని, 24గంటల ఉచిత కరెంటు ఎలా సాధ్యమౌతుందని ప్రశ్నించిన కాంగ్రెస్ నేతల కళ్లు చమరేలా వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత కరెంటును నిరంతరాయంగా అందించే మహాకార్యాన్ని నూతన సంవత్సరం రోజున ప్రారంభించి సత్ఫలితాలను పొందుతున్నారన్నారు. అసాధ్యాలను సైతం సుసాధ్యం చేయడమే కేసీఆర్‌కే సాధ్యమన్నారు.

- దరఖాస్తుదారులందరికీ చెక్కులు మంజూరు చేయిస్తా..: ఎమ్మెల్యే అజయ్

ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల్లో ఆడ బిడ్డ వివాహం అనగానే వారి తల్లిదండ్రులు కలవరపాటుకు గురవుతుంటారు. అందినకాడ అప్పులు తెచ్చి పెళ్లిల్లు చేస్తారు. ఆయా పరిస్థితులన్నింటినీ ఉద్యమసమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దగ్గరుండీ చూసి, ఆ ఆడబిడ్డ పెళ్లి నిరుపేద కుటుంబానికి భారం కాకూడదని భావించిన ఆయన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని అమల్లోకి


మోటార్‌సైకిల్ ర్యాలీలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే

తీసుకువచ్చారని ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. మొదట్లో ఈ పథకం కింద ఒక్కొక్కరికి రూ.50వేలు అందించిన సీఎం, గత ఆర్థిక సంవత్సరం నుంచి రూ. 75,116లకు పెంచారని పేర్కొన్నారు. కాగా సీఎం ఆశయాన్ని వందశాతం నెరవేర్చాలనే ఉద్దేశ్యంతో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో వివాహం జరిపించుకుని దరఖాస్తు చేసుకున్న ప్రతీ కుటుంబానికి నిధులు మంజూరు చేయిస్తున్నానని చెప్పారు. భవిష్యత్‌లో కూడా కూతురు పెళ్లిచేసి దరఖాస్తు చేసిన వారందరికీ న్యాయం జరిగేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు

కాగా రఘునాథపాలెం మండలంలో అత్యంత కోలాహలంగా కొనసాగిని ఈ చెక్కుల పంపిణీ రెండవ రోజుకు చేరుకుంది. శనివారం మండలంలోని మల్లేపల్లి, రాంక్యాతండా, ఈర్లపూడి పంగిడి పంచాయతీల పరిధిలో గల అన్ని గ్రామాల్లో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే అజయ్ స్థానిక నాయకులు, రెవెన్యూ అధికారులతో కలిసి మొత్తం 37 కుటుంబాల లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఆయా పంచాయితీ పరిధిలో టీఆర్ఎస్ నాయకులు ఏర్పాటు చేసిన పార్టీ జెండాలను పండుగ వాతావరణంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యే రాక సందర్భంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున ద్విచక్ర వాహన ర్యాలీ చేపట్టారు. పలు ప్రాంతాల ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాళోతు శాంత, జెడ్పీటీసీ అజ్మీరా వీరూనాయక్, ఖమ్మం డివిజన్ ఆత్మ చైర్మన్ మెంటెం రామారావు, ఏఎంసీ వైస్ చైర్మన్ మందడపు నర్సింహారావు, టీఆర్ఎస్ నాయకులు మాదంశెట్టి హరిప్రసాద్, గుత్తా రవి, పిన్ని కోటేశ్వరరావు, మందడపు సుధాకర్, మాళోతు హరిలాల్, టీఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు బానోతు ప్రమీల, వీవీ పాలెం సొసైటీ అద్యక్షుడు రావెళ్ల శ్రీను, ఉపాధ్యక్షుడు ధరావత్ రామ్మూర్తి నాయక్, బానోతు రాంచందర్ రాథోడ్, బానోతు శివలాల్, బానోతు దస్త్రాం, తేజావత్ తారాచంద్, తేజావత్ పవన్ నాయక్, శ్రీను, దరావత్ హరి, దరావత్ దేవసింగ్, నూనావత్ లక్‌పతినాయక్, విజయదుర్గ, మూడ్ చిన్నా, అజ్మీరా రవి, రామోజుల వెంకన్న, నూనావత్ వీరూనాయక్, రాంక్యాతండా గ్రామశాఖ అధ్యక్షుడు రవి. సర్పంచ్‌లు ధరావత్ ఝాన్సీ, చల్లా స్వరూప, జర్పుల మనూరి, ఎంపీటీసీలు నూనావత్ చోక్లీ తదితరులు పాల్గొన్నారు. చెక్కుల పంపిణీలో తహసీల్దార్ డీ.తిరుమలాచారి, ఎంపీడీవో ఏలూరి శ్రీనివాసరావు, గిర్దావర్ నర్సింహారావు, నాగేంద్రబాబు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.


తిరుమలాయపాలెం మండలంలో మిషన్ భగీరథ పరిశీలనకు వచ్చిన ప్రశాంత్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే మదన్‌లాల్ -వైరారూరల్

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15
Enjoy 4k Digital projection & Dolby atmos sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00
ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00
విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00
ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25, 7.15, 10.30 PM
ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.,15, 4.15, 7.20 PM
పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
పివిఆర్ ఇనార్బిట్‌మాల్-మాదాపూర్ 10.45, 11.50, 7.35, 10.40PM
పివిఆర్ -పంజాగుట్ట 10.35, 4.25, 7.45, 10.50PM
పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM
బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 1.30, 7.45, 10.45 PM
బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 10.30 PM
సినీప్లానెట్ - కొంపల్లి 1.25, 7.25, 10.10PM
టివోళి - సికింద్రాబాద్ 4.00PM, 7.30 PM
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 1.50, 7.30, 10.20 PM
జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.40, 7.20, 10.30PM
సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.15, 7.10, 10.10 PM
సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.15, 1.15, 7.15, 10.15PM
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 6.15PM
మంత్రామాల్ -అత్తాపూర్ 10.00, 1.00, 9.30 PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.40, 7.20, 10.30 PM
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.,15, 8.00, 10.45
రాధిక- కాప్రా 10.30, 1.40, 7.20, 10.30 PM
M CUBE - అత్తాపూర్ 10.40, 4.50, 7.20 PM
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.15PM, 6.15 PM
శ్రీదేవి మాల్ - హన్మకొండ 1.25, 7.05, 10.15PM
ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.20, 4.20, 7.15, 10.10
ఎస్2 సినిమాస్ - వరంగల్

ప్రతిమా - కరీంనగర్
దేవి - జనగాం
రామకృష్ణ - షాద్‌నగర్
నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
మెహర్ రంగ - పస్ర

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
లక్ష్మి - యాదగిరిగుట్ట
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
మల్లీశ్వరి - తిరుమలగిరి
సత్యనారాయణ - చండూర్
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల- సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ల

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
అపర్ణ- మాన్వి

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీ ప్రేమ- తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీదేవి- చిలకలగూడ 11.30, 2.30, 6.30, 9.30
స్వప్న 70 - కాటేదాన్ 11.15, 9.00PM
SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
సూపర్- బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00
విమల్- బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00
అంబ- మెహదీపట్నం 11.15, 2.15, 6.15, 9.15

సంక్రాంతి శుభాకాంక్షలతో... ఈ వారమే బ్రహ్మాండమైన విడుదల




సంధ్య 35 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
శివపార్వతి - కూకట్‌పల్లి
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్

ఎన్.టి.ఆర్. గార్డెన్స్
ఐనాక్స్ - బంజారాహిల్స్
ఐనాక్స్ MP MALL - కాచిగూడ
బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
సినీప్లానెట్ - కొంపల్లి
సినీపోలిస్-కూకట్‌పల్లి
సినీపోలిస్-మల్కాజ్‌గిరి
మంత్రామాల్ -అత్తాపూర్
పివిఆర్ - బంజారాహిల్స్
పివిఆర్ ఇనార్బిట్‌మాల్-మాదాపూర్
పివిఆర్ -పంజాగుట్ట
పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
జిపిఆర్-కూకట్‌పల్లి
సినీ స్క్వేర్ - ఉప్పల్
రాధిక- కాప్రా
టివోళి - సికింద్రాబాద్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
M CUBE - అత్తాపూర్
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
లక్ష్మీకళ - మూసాపేట్
సినీటౌన్ - మియాపూర్
శ్రీకృష్ణ 70MM A/C- ఉప్పల్
మరియు మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ నెల 12న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

భ్రమరాంబ 70 ఎంఎం - కూకట్‌పల్లి | కోణార్క్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మికళ సినీప్రైడ్ -మూసాపేట్ | ASIAN LAXMIKALA CINEPRIDE శశికళ సినీప్రైడ్ -మూసాపేట్

సత్యం 70 ఎంఎం - అమీర్‌పేట్ | ప్రశాంత్ 70 ఎంఎం - సికింద్రాబాద్ | స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్

ASIAN GPR MULTIPLEX జిపిఆర్-కూకట్‌పల్లి	ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్	ASIAN RADHIKA MOVIEPLEX రాధిక- కాప్రా	ASIAN CINEMAS ATTAPUR M CUBE - అత్తాపూర్
ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్	INOX BANJARA HILLS ఐనాక్స్ - బంజారాహిల్స్	BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్	MULTIPLEX VIJAYA LAKSHMI L.B.NAGAR విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి	INOX M.P.MALL - KACHIGUDA ఐనాక్స్ MP MALL - కాచిగూడ	BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్	Cinetown MIYAPUR సినీటౌన్ - మియాపూర్
PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్	PVR CINEMAS పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్	Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి	T2 తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
PVR CINEMAS పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి	PVR CINEMAS పివిఆర్ -పంజాగుట్ట	Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి	ASIAN SHAH SHAHENSHAH షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
PVR CINEMAS పివిఆర్ - బంజారాహిల్స్	MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్	ASIAN CINEMAS శ్రీదేవి మాల్ - హన్మకొండ
			GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్	అంబ - మెహదీపట్నం	సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్
రంగ - జీడిమెట్ల	శ్రీదేవి - ఆర్.సి.పురం	ఆరాధన - తార్నాక	SVC మహాలక్ష్మి - కొత్తపేట్
విమల్ - బాలానగర్	రాజ్యలక్ష్మి - ఉప్పల్	నాగేంద్ర - కర్మన్‌ఘాట్	కుమార్ 70- కాచిగూడ
విష్ణు - వనస్థలిపురం	సంతోష్ 70- అబిడ్స్	మెట్రో - బహదూర్‌పుర	రుక్మిణి - పటాన్‌చెరు
	శివరంజని - ఇస్నాపూర్	శ్రీ సాయిపూజ - సూరారం	లక్ష్మి 70- శంషాబాద్

మరియు మీ అభిమాన థియేటర్లలో... GLOBAL CINEMAS **GLOBAL CINEMAS LLP**

శతచండీ మహాయాగం ప్రారంభం



ఖమ్మం కల్చరల్, జనవరి 6 : నగరంలోని గాయత్రి భవన్‌లో శనివారం శ్రీరుద్ర స్వాహాకార పూర్వక శతచండీ మహా యాగాన్ని అత్యంత వైభవంగా ప్రారంభించారు. గాయత్రి భవన్ ఆవరణలో ఏర్పాటు చేసిన హోమగుండాల వద్ద వేద పండితుల వేద మంత్రోచ్ఛరణలతో శ్రీమాధవానంద సరస్వతీ స్వామి పర్యవేక్షణలో అత్యంత శాస్త్రోక్తంగా చండీ యాగాన్ని నిర్వహించారు. తొలుత గురుపూజ, గణపతి పూజ, పుణ్యాహవచనం, రుత్విక్ వరణము, మంటపారాధన, అఖండ దీపారాధన క్రతువులను నిర్వహించారు. యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ట, రుద్ర, సూర్య నమస్కారాలు చేశారు. అనంతరం భక్తులు భక్తి ప్రపత్తులతో చండీ పారాయణం, హవనాదులు చేశారు. సాయంత్రం నిర్వహించిన త్యాగరాయ పంచరత్న కీర్తనల గోష్టి భక్తులను ఓలలాడించింది. కార్యక్రమంలో నిర్వాహకులు సర్వదేవభట్ల సోమశేఖర్, డాక్టర్ సోమరాజు రామకిషన్‌రావు, జమలాపురం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

24గంటల విద్యుత్ సరఫరాకు రైతులు సహకరించాలి





కూసుమంచి: గైగొళ్లపల్లిలో ఆటో స్టార్టర్లను తొలగిస్తున్న అధికారులు, ఖమ్మం రూరల్: చింతపల్లిలో ఆటో స్టార్టర్లను తొలగిస్తున్న రైతులు, నేలకొండపల్లి: బుద్దారంలో ఏఈవో శిరీష

ఖమ్మం రూరల్/నేలకొండపల్లి, జనవరి 6: తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 1 నుంచి రైతాంగానికి ఉచితంగా ఇస్తున్న 24గంటల విద్యుత్ సరఫరాకు రైతులు తమ మోటార్లకు ఉన్న ఆటో స్టార్టర్లను స్వచ్ఛందంగా తొలగించుకుని సహకరించాలని టీఆర్‌ఎస్ నాయకుడు సాధు రమేష్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చింతపల్లి గ్రామంలో రైతు సమన్వయ సమితి ఆధ్వర్యంలో రైతులు పాల్గొని తమ మోటార్లకు ఉన్న స్టార్టర్లను తొలగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చీకట్లో ఉన్న తెలంగాణను వెలుగుల తెలంగాణగా మార్చినట్లు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కృషితో నియోజకవర్గంలో బంగారు సిరులు పండుతున్నాయన్నారు. రాబోవు కాలంలో మూడు పంటలకు సాగునీరు ఇచ్చేందుకు మంత్రి ప్రాజెక్టులకు రూపకల్పన చేసినట్లు తెలిపారు. మండలఅధ్యక్షుడు బెల్లం వేణు, మండల రైతు సమితి కన్వీనర్ తోట వీరభద్రం,సర్పంచి తోట జగన్, తోట వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్ మంకెన నాగేశ్వరరావు, సురేష్, ఏవో నాగేశ్వరరావు, ఏఈవోలు ఆదర్శ్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

స్టార్టర్ల తొలగించేందుకు ముందుకొస్తున్న రైతులు

నేలకొండపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆటోస్టార్టర్ల తొలగింపుపై అవగాహన కల్పిస్తుండటంతో రైతులు వాటిని స్వచ్ఛందంగా తొలగించుకునేందుకు ముందుకు వస్తున్నారు. గ్రామాల్లో ఏఈవోలు, రైతు సమన్వయ సమితి కోఆర్డీనేటర్లు కలిసి రైతులకు ప్రభుత్వం అందిస్తున్న 24 గంటల కరెంటు సరఫరాపై అవగాహన కల్పిస్తున్నారు. మండలంలోని బుద్ధారం, కొంగర, అనాసాగరం, ముజ్జుగూడెం, గువ్వలగూడెం, మండ్రాజుపల్లి, కోనాయిగూడెం, చెన్నారం, సుర్ధేపల్లి, పైనంపల్లి గ్రామాల్లో శనివారం రైతులతో సమావేశాలు నిర్వహించి ఆటోస్టార్టర్ల తొలగించే పని చేపట్టారు. కార్యక్రమంలో ఏఈవోలు శిరీష, దుర్గాభవాని, వెంకటేష్, ఉదయ్ కుమార్‌లు పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్లు ఏటుకూరి రవి, అమ్మెటి సత్యావతి, మేళ్లచెరువు నాగేశ్వరరావు, వేగినాటి లక్ష్మీనర్సయ్య, రంగారావు, నెల్లూరి అంబారావు, పెంటి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మోటర్లకు ఆటో స్టార్టర్లు తొలగించాలి

కూసుమంచి, నమస్తే తెలంగాణ: తెలంగాణ ప్రభుత్వం 24గంటల విద్యుత్‌ను అందిస్తున్న సందర్భంలో రైతులందరు తమ వ్యవసాయ మోటర్లకు ఉన్న ఆటో స్టాటర్లను తొలగించాలని వ్యవసాయ విస్తరణ అధికారి ఎండీ.జానిబాబా, టీ.రవితేజలు కోరారు. శనివారం కూసుమంచి మండలంలోని గైగొళ్లపల్లి, చౌటపల్లి, పోచారం, ముత్యాలగూడెం తదితరపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రైతులకు అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. వ్యవసాయ మోటర్లకు స్టార్టర్లు అవసరం లేదని, తద్వారా భూగర్భ జలాలు పడిపోయే ప్రమాదం ఉందని, విద్యుత్ ఓవర్‌లోడు పడి మోటర్లు, ట్రాన్స్‌పార్మర్లు కాలిపోయే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచులు కందాల రవి, ముల్కూరి మౌనిక, రైతులు మల్కూరి శ్యామ్‌సుందర్‌రెడ్డి, నందిపాటి రాములు, రామిరెడ్డి, పాల్గొన్నారు.

ఎంపీ పొంగులేటిని కలిసిన మినీ అంగన్‌వాడీ టీచర్లు



ముదిగొండ, జనవరి 6: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలంలోని మినీ అంగన్‌వాడీ టీచర్లు టీఆర్‌ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసారు. మెయిన్ అంగన్‌వాడీ టీచర్లతో సమానంగా పనిచేస్తున్నా వేతనాల్లో వ్యత్యాసం ఉందని, ముఖ్యమంత్రి కేసీఆర్ అందరి వేతనాలు పెంచినట్లే మాకు కూడా పెంచి మా కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు. ఎంపీ పొంగులేటికి వారు వినతిపత్రం సమర్పించారు. టీఆర్‌ఎస్ నాయకులు లింగాల కమలరాజు, మండల యువజన విభాగం అధ్యక్షుడు తోట ధర్మారావు, నాయకులు మందరపు వెంకన్న, ముదిగొండ సొసైటీ అధ్యక్షుడు బత్తుల వెంకట్రావు ఆద్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు షహనాజ్, టీ కుమారి, జీ శాంత, జీ సునీత తదితరులు ఉన్నారు.

నేడు బాణాపురంలో ముగ్గుల పోటీలు

ముదిగొండ , జనవరి 6: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని బాణాపురంలో ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు వాసవీ వనితా క్లబ్ మండల కార్యదర్శి పాల్వాయి సంధ్యారాణి తెలిపారు. మహిళలకు ఇష్టమైన ముగ్గుల కళ పట్ల మహిళల్లో దాగిఉన్న కళను వెలికి తీయటానికి తమ క్లబ్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమాల్లో భాగంగా విజేతలకు బహుమతులు అందజేస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ పోటీలకు మండలంలోని మహిళలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సంధ్యారాణి కోరారు.

ప్రగతి స్కూల్‌లో స్వయంపరిపాలన



కూసుమంచి, నమస్తే తెలంగాణ: స్థానిక ప్రగతి స్కూల్‌లో శనివారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఒక్క రోజుపాటు ఉపాధ్యాయులుగా మారి పాఠాలను బోధించారు. అనంతరం కలెక్టర్‌గా, డీఈవోగా, ఎంఈవోగా, మంత్రులుగా, మీడియా ప్రతినిధులుగా విద్యార్థులు వేషదారణలతో నటించి పలువుర్ని మెప్పించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వై.వెంకట్‌రెడ్డి మాట్లాడారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగాచారి, నాగరాజు, నరేష్, విజయ్, మానస, ఉమ, సోని, వాణి, నాగమణి, సునిత, స్రవంతి, శైలజ విద్యార్థులు హాజరయ్యారు.

సేవా దృక్పదంతో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పనిచేయాలి



మాట్లాడుతున్న సర్పంచ్ బత్తుల వీరారెడ్డి

ముదిగొండ: సేవా దృక్పదంతో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పనిచేయాలని డీఆర్‌ఎస్ డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ వీ మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని కమలాపురం గ్రామంలో నిర్వహిస్తున్న శీ తాకాల శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ముదిగొండ మండలాన్ని ఓడీఎఫ్‌గా ప్రకటించటం అభినందనీయమని అదే విధంగా ప్రతి ఒక్క వలంటీరు తమ శిబిరంలో భాగంగా ఇంటింటా తిరిగి మరుగుదొడ్లు ఉపయోగించుకొనేలా కృషి చేయాలని సూచించారు. పాఠశాలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం శ్రమదానంతో కార్యక్రమాన్ని సర్పంచ్ బత్తుల వీరారెడ్డి ప్రారంబించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బోస్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ విజయ్, ప్రదానోపాద్యాయురాలు రజని, సర్పంచ్ బత్తుల వీరారెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు వాకా రామతారకం పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్

నేలకొండపల్లి, జనవరి 6: ఉపాధిహామీ పథకం ద్వారా మంజూరైన రూ.10 లక్షల రూపాయాలతో నిర్మిస్తున్న సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ కుక్కల పుష్పమ్మ శంకుస్థాపన చేశారు. మండలంలోని పైనంపల్లి గ్రామంలో శనివారం జరిగిన సిమెంటు నిర్మాణ పనులకు ఆమె ప్రారంభించారు. అభివృద్ధి పనుల్లో భాగం గా రోడ్డు నిర్మాణం చేపడుతున్న తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ యడవల్లి శ్రీదేవి, సొసైటీ చైర్మన్ నల్లాని మల్లిఖార్జున్‌రావు, డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కుక్కల సామేలు, కుక్కల ఆదాం, గ్రామస్తులు పాల్గొన్నారు.

సబ్సిడీపై జింక్ సల్ఫేట్ పంపిణీకి సిద్ధం

ముదిగొండ: రబి సీజన్‌లో రైతులకు పంపిణీ చేయడానికి జింక్ సల్ఫేట్ సబ్సిడీపై అందిస్తున్నట్లు వ్యవసాయశాఖ అధికారి రాధ తెలిపారు. రైతులకు 10 కిలోల ప్యాకెట్‌లో జింక్ లభ్యమవుతుందన్నారు. కావాల్సిన రైతులు తమ పాస్‌బుక్, ఆధార్‌కార్డు జిరాక్స్‌ను తీసుకొని నేరుగా మండల వ్యవసాయ శాఖ కార్యాలయానికి వచ్చి పొందాలని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా ఆమె కోరారు.

నవ చండీయాగం పూజలు ప్రారంభం



నేలకొండపల్లి, జనవరి 6: మండలంలోని ఆరెగూడెం గ్రామంలో శ్రీసీతా రామచంద్రస్వామి, శ్రీఆంజనేయస్వామి వారి దేవాలయాలలో ఈనెల 8వరకు నవ చండీయాగం పూజలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈసందర్భంగా శనివారం జరిగిన పూజల్లో గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇంగువ రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో జరిగే చండీయాగం పూజల్లో నక్షత్ర, నవగ్రహ, మహామృత్యుంజయ, రుద్రహోమం, మహాశాంతియాగం నిర్వహించనున్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొన్నారు.

ఐఐటీ కళాశాలను సందర్శించిన నవోదయ విద్యార్థులు



కూసుమంచి, నమస్తే తెలంగాణ: హైదరాబాద్‌లోని ఐఐటీ కళాశాలను మండలంలోని పాలేరు జవహర్ నవోదయ విద్యాలయ ప్లస్-1 విద్యార్థులు సందర్శించారు. రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా ఇంజనీరింగ్ విభాగంలో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు, వాటిపై అవగాహణ కల్పించేందుకు గాను నవోదయ విద్యాలయంలో ప్లస్‌వన్ చదువుతున్న 10మంది విద్యార్థులను ఎంపిక చేశారు. వారిని గణిత ఉపాధ్యాయుడు శంకర్ ఆధ్వర్యంలో విద్యార్థులను ఐఐటీ కళాశాలకు పంపించారు. తిరిగి వచ్చిన విద్యార్థులకు నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ వి.వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ స్వర్ణలత సర్టిఫికెట్స్ అందించారు.

ఉన్నత పాఠశాలకు క్రీడా సామగ్రి అందజేత



నేలకొండపల్లి, జనవరి 6: నేలకొండపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఖమ్మం లయన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ వారి ఆధ్వర్యంలో రూ.12 వేల విలువైన క్రీడాసామగ్రిని శనివారం హెచ్‌ఎం లక్ష్మీకి అందజేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో జోన్ చైర్మన్ యలమద్ది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసాన్ని కలిగించడంతో పాటుగా స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలకు ప్రత్యేకంగా క్రీడామమాగ్రిని అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ పురుషోత్తమరావు, క్లబ్ అధ్యక్షుడు లక్ష్మణమూర్తి, రాము, అరుణశ్రీ, శ్రీరామమూర్తి, శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన మానిటరింగ్ బృందం



కూసుమంచి: జీళ్ళచెరువు ఉన్నత పాఠశాలను పరిశీలిస్తున్న మానేటరింగ్ టీమ్

కూసుమంచి, నమస్తే తెలంగాణ, జనవరి 6: ప్రభుత్వ పాఠశాలల పనితీరు, విద్యార్థులకు అందే సౌకర్యాలపై రాష్ట్ర మానిటరింగ్ బృందం శనివారం మండలంలోని జీళ్లచెరువు ఉన్నత, ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. వై.రాంబాబు, ఈ.వెంకట్రామిరెడ్డితో కూడిన ప్రత్యేక బృందం గత కొద్ది రోజులుగా ఖమ్మం జిల్లాలో పర్యటిస్తున్న మానేటరింగ్ బృందం శనివారం జీళ్ళచెరువులోని ఉన్నత, ప్రాథమిక స్కూల్‌ను పరిశీలించారు. పాఠశాలలో ప్రార్థన విధానం, పాఠశాల నిర్వహాణ, స్వఛ్ఛాభారత్, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరుశాతం, విద్యాబోధన, విద్యార్థులు నేర్చుకున్న పాఠాలు, మెరుగైన సౌకర్యాలు తదితర అంశాలపై సర్వే చేశారు. అలాగే అభ్యసనాభివృద్ధి కార్యక్రమంఆలు, నిరంతరంసమగ్ర మూల్యాంకనం, స్కూల్ బాగు బరువులపై సమగ్రమైన సమాచారాన్ని తీసుకున్నారు. తరగతి గదుల్లోకి వెళ్తే విద్యార్థులను పలు ప్రశ్నలను విద్యార్థులను అడిగి వారి నుంచి వచ్చే సమాధానాల పరంగా శాతాన్ని తెలుసుకున్నారు. మరుగుదొడ్ల నిర్వాహణను పరిశీలించి తాగునీటి సౌకర్యం, మధ్యాహ్న భోజనంను పరిశీలించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అయితే రెండు పాఠశాలలో విద్యార్థుల క్రమశిక్షణకు మానిటరింగ్ కమిటీ ఫిదా అయ్యింది. ఈ సందర్భంగా పాఠశాలల నిర్వాహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలను నడిపిస్తే కచ్చితంగా అభివృద్ధి చెందడం ఖాయమని బృందం సభ్యులు రాంబాబు తెలిపారు. కార్యక్రమంలో కూసుమంచి ఎంఈవో వెంకటరామాచారి, హెచ్‌ఎం ఏ.జీ.ప్రమీల వెంకటేశ్వర్లు, సీఆర్‌పీలు ఎం.రవి, డి.మైసయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం మండలంలో...

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను శనివారం రాష్ట్ర పరిశీలన బృందం సభ్యులు సందర్శించారు. మండలంలోని తెట్టెలపాడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, బచ్చోడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను రాష్ట్ర బృందం సందర్శించింది. ఆయా పాఠశాల్లో విద్యార్థుల సామార్థ్యాన్ని పరీక్షించారు. ఎఫ్1, ఎఫ్2 పరీక్ష పేపర్లను పరిశీలించారు. కార్యక్రమంలో రాష్ట్ర బృందం సభ్యులు వెంకటరెడ్డి, వీరస్వామి, శ్రీనివాసరావు, ఎంఈవో ఇటికాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

9న రైట్ ఛాయిస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 6: త్వరలో వెలువడనున్న ఎస్సై, కానిస్టేబుల్, గ్రూప్-4, వీఆర్వో తదితర పోటీ పరీక్షలకు జిల్లా విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు ఈ నెల 9న ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో పోటీ పరీక్షల అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు రైట్ ఛాయిస్ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ తెలిపారు. ఈసదస్సుకు సంబంధించిన గోడపత్రికను శనివారం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు నాణ్యమైన కోచింగ్ అందించి గత ఏడాది సుమారు 324 మంది కానిస్టేబుల్స్, 11 మంది ఎస్సైలు, 16మంది గ్రూప్-2 ఇంటర్వ్యూలకు తీర్చిదిద్దారన్నారు. ఈ ఏడాది కూడా వందలాది మందిని ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దాలని మెండెం కిరణ్‌కు సూచించారు. రైట్ ఛాయిస్ చైర్మన్ మెండెం కిరణ్ మాట్లాడుతూ జిల్లా విద్యార్థులను రానున్న నోటిఫికేషన్లకు సమాయత్తం చేసేందుకే.. ఈ అవగాహన సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈసదస్సులో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలంటే విద్యార్థులు ఎలాంటి లక్షణాలను అలవర్చుకోవాలి.? ఎలాంటి పుస్తకాలను అధ్యయనం చేయాలి..? ఆయా సబ్జెక్టులపై పట్టు పెంచుకోవాలంటే ఎలాంటి మెళకువలు పాటించాలనే అంశాలపై.. రాష్ట్ర స్థాయిలో నిపుణులైన ఫ్యాకల్టీచే అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. వ్యక్తిత్వ వికాస నిపుణులు గంపా నాగేశ్వరరావు ప్రత్యేక సెమినార్‌లో పాల్గొంటారని వివరించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమౌతున్న అభ్యర్థులందరూ ఈఅవకాశాన్ని ఉపయోగించుకోవాలని అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్‌కుమార్ కోరారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

24 గంటల విద్యుత్ దేశానికే ఆదర్శం: పిడమర్తి

తల్లాడ: 24 గంటలు విద్యుత్ అందించడంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శమని రాష్ట్ర ఎస్సీకార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. శనివారం తల్లాడలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ వస్తే అంధకారం అవుతుందన్న నాయకులకు మూడేళ్ల తెలంగాణ పాలన వారికి చెంప పెట్టు అన్నారు. చీకటి తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ వెలుగుల తెలంగాణను నడిపిస్తూ బంగారు తెలంగాణ సాధన వైపు దూసుకెళ్తున్నామన్నారు. ఈనెల నుంచి మే నెల వరకు తెలంగాణలో అద్భుతమైన పథకాలు ప్రారంభం కానున్నాయన్నారు. ఈనెలలో రైతులకు వరమైన 24 గంటలు విద్యుత్, ఫిబ్రవరి, మార్చిలో మిషన్‌కాకతీయ మూడోదశ, ఏప్రిల్‌లో ఇంటింటికి నల్లా ద్వారా తాగునీరు అందించే మిషన్‌భగీరథ, మే నెలలో రైతును రాజు చేసేందుకు చారిత్రాత్మకంగా ప్రవేశపెట్టనున్న పంటకు రూ.4 వేలు చొప్పున రెండు పంటలకు రూ.8 వేలను అందించే బృహత్తర పథకాలను ప్రవేశపెట్టనున్నారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కరీంనగర్, భూపాల్‌పల్లితో పాటు, మరికొన్ని జిల్లాలు సస్యశ్యామలం చేసేందుకు సీఎం కేసీఆర్ అహర్నిషలు కృషిచేస్తున్నారన్నారు. పాలనను మరింత వేగవంతం చేసేందుకు నెలకు 10 జిల్లాల చొప్పున ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని జిల్లాలను సందర్శించి అభివృద్ధి పనులను పర్యవేక్షించనున్నట్లు పేర్కొన్నారు. ఉద్యమాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణ సాధనలో ముందడుగు వేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షుడు కోడూరి వీరకృష్ణ, కొమ్మినేని వెంకటేశ్వర్లు, వైరా మార్కెట్ కమిటీ డైరెక్టర్ శీలం కోటారెడ్డి, సర్పంచ్ పోట్రు శరత్‌బాబు, పోడూరి రాము, లాజర్, తదితరులు పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న పిడమర్తి రవి

నేడు కవయిత్రి శిలాలోలితకు సాహితీ మాణిక్యం అవార్డు ప్రదానం

కారేపల్లి రూరల్, జనవరి 6: రొట్టమాకురేవు గ్రామానికి చెందిన ప్రముఖ కవి యాకూబ్ సహచరి కవయిత్రి శిలాలోలితను సాహితీ మాణిక్యం పురస్కారానికి ఎంపిక చేశారు. ప్రముఖ కవి సీతారాం తల్లిగారి పేరిట నెలకొల్పిన సాహితీ మాణిక్యం స్మారక అవార్డును ఆదివారం సాయంత్రం ఖమ్మంలో నిర్వహించే కార్యక్రమంలో శిలాలోలితకు ప్రదానం చేయనున్నారు. తెలుగు సాహిత్యంలో ఎంఏ, ఎంఫిల్, పీహెచ్‌డీ పూర్తి చేసిన శిలాలోలిత తెలుగు అధ్యాపకురాలిగా పని చేసి ఇటీవలే రిటైరయ్యారు. పంజాన్ని నేనే పక్షినీ నేనే, ఎంతెంత దూరం, గాజునది తదితర కవితా సంపుటులు శిలాలోలితను ప్రముఖ కవయిత్రిగా పేరొందేలా చేశాయి. అనేక పుస్తకాలకు సంపాదకత్వ భాధ్యతలను వహించడమే కాక, భూమిక స్త్రీవాద పత్రికకు కొన్నేళ్ళుగా సహసంపాదకురాలుగా ఉన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం నుంచి వాసిరెడ్డి సీతాదేవి కీర్తి పురస్కారం, రమ్యభారతి పురస్కారం, హృదయభారతి పురస్కారం, ద్వానాశాస్త్రి ఉత్తమ పరిశోధన గ్రంథం పురస్కారం, నూతలపాటి గంగాధరం అవార్డు లను గతంలో అందుకున్నారు. 2008 సంవత్సరంలో ఆకాశవాణి జాతీయ కవిగా తెలుగునుంచి ఎన్నుకోబడి భువనేశ్వర్‌లో లోగిలి బయట అనే తన కవితను వినిపించారు. కేరళలోని తుంచన్ స్మారక కవితోత్సవంలో తెలుగుకవిగా పాల్గొని తెలుగు సాహిత్యాన్ని ప్రపంచానికి చాటేలా అనేక రచనలు చేశారు. కవి యాకూబ్ స్వగ్రామమైన రొట్టమాకురేవులో కేవల్ పుస్తకసంగమం పేరుతో నిర్మించిన గ్రంథాలయం, ప్రతీ ఏడూ ప్రధానంచేసే రొట్టమాకురేవు కవిత్వ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాల్లో కవయిత్రి శిలాలోలిత కీలక భూమిక పోషిస్తున్నారు.


శిలాలోలిత

'కిట్స్' కళాశాలలో క్యాంపస్ ఎంపికలు

ఖమ్మం రూరల్: మండలంలోని పొన్నెకల్లు పరిధిలో గల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ప్రముఖ ఎమ్ఎన్‌సీ, 'కార్వే', 'ఏఈజీఐఎస్' కంపెనీలు నిర్వహించిన క్యాంపస్ నియమకాల్లో కళాశాలకు చెందిన బీటెక్ ఫైనల్ యర్ విద్యార్థులు 85మంది ఎంపికయ్యారు. కార్వే హెచ్‌ఆర్ మేనేజర్ గ్రూప్ డిస్కర్షన్, మౌఖిక పరీక్షలు నిర్వహించి 76 మందిని ఎంపిక చేశారు. ఎంపికైన వారికి వార్షిక వేతనం రూ. 1.44లక్షల వేతనం ఇవ్వనున్నట్లు కళాశాల కరస్పాండెంట్ కోటా అప్పిరెడ్డి తెలిపారు. ఏఈజీఐఎస్ కంపెనీ నిర్వహించిన ఆన్ క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 9మంది విద్యార్థు లు కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్స్‌గా ఎంపికయ్యారు. వీ రికి వార్షిక వేతనం రూ. 1.80లక్షలు ఉంటుందన్నా రు. కళాశాల్లో విద్యనభ్యసించిన విద్యార్థులకు ఉద్యో గ అవకాశాలు కల్పించడమే మా లక్ష్యం అన్నారు. ఉద్యోగాలకు ఎంపికయిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ కోటా అప్పిరెడ్డి, చైర్మన్ నిరంజన్‌రెడ్డి, దుర్గప్రసాద్, దేవేందర్, మాధవ్‌లు అభినందించారు.


విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

జాగృతి ఆధ్వర్యంలో మూడు జిల్లాల కబడ్డీ పోటీలు

బయ్యారం: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈనెల 9, 10, 11 తేదీల్లో మానుకోట, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల కబడ్డీ పోటీలు బయ్యారం మండలంలోని కొత్తపేట గ్రామంలో నిర్వహించనున్నట్లు జాగృతి మండల అధ్యక్షుడు మురళి కృష్ణ తెలిపారు. విజేతలకు మొదటి బహుమతి 20 వేలు, ద్వితీయ 15 వేలు, తృతీయ 10వేలు నాలుగవ బహుమతి 5వేలు ఇస్తామన్నారు. ఈక్రీడలను ఎంపీ సీతారాంనాయక్, ఎమ్మెల్యేలు కనకయ్య, శంకర్‌నాయక్‌లు ప్రారంభిస్తారని అర్గనైజర్లు భద్రయ్య, రసూల్, బాలకృష్ణ, సతీష్, సాంబశివరావు తెలిపారు. వివరాల కోసం 9553867332 నెంబర్ సంప్రదించాలని కోరారు.

సినిమాలు

ఖమ్మం

వినోద	ఎంసీఏ
ఆదిత్య	ఒక్క క్షణం
శ్రీనివాస	హలో
నర్తకి	చిలుకూరి బాలాజీ
శ్రీతిరుమల	టైగర్ జిందా హై
శ్రీసుందర్‌మ్యాక్స్	ప్రాజెక్ట్-జడ్
కిన్నెరసాని	2 కంట్రీస్
సాయిరాం	...

మధిర

వాసవి	---
లక్ష్మీశ్రీనివాస	హలో
శాంతి	ఎంసీఏ

సత్తుపల్లి

శ్రీసాయిబాలాజీ	ఎంసీఏ
శ్రీబాలాజీ	హలో
శ్రీనివాస	ఒక్క క్షణం



జాగృతి కరుణను సన్మానించిన ఎంపీ పొంగులేటి

మయూరి సెంటర్, జనవరి 6: తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలు కరుణకు ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి శాలువాతో సత్కరించారు. శనివారం ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీ పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణ జాగృతి సంస్థలో విశేష సేవలందిస్తూ మహిళా సాధికారతకు, తెలంగాణ సంస్కృతి పరిరక్షణకు చేస్తున్న సేవా కార్యక్రమాలకు సావిత్రిబాయిపూలే అవార్డు లభించిందన్నారు. ఆమె అవార్డు రావడం పట్ల ఎంపీ పొంగులేటి, టీఆర్ఎస్ నాయకులు ఆమెను అభినంధించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నగర మహిళా కార్యదర్శి కీసర పద్మజారెడ్డి, కార్పొరేటర్ దోరేపల్లి శ్వేత, కొంగర జ్యోతిర్మయి, కనకదుర్గా, షర్మిలాసంపత్ తదితరులు పాల్గొన్నారు.




'ఇన్ఫోటెక్'కు ఎస్‌బీఐటీ విద్యార్థుల ఎంపిక

ఖమ్మం ఎడ్యుకేషన్: నగరంలోని ఎస్‌బీఐటీ ఇంజనీరింగ్ కళాశాల క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ప్రతిభ కనబర్చి ఉద్యోగాలు సాధించారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చింతనిప్పు లాలయ్య తెలిపారు. బెంగుళూర్‌కి చెందిన ఇన్ఫోటెక్ సంస్థ కళాశాలలో నిర్వహించిన నియామకంలో 10మంది విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ట్రెజరర్ పోన్నం వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పన్నాల కృష్ణమూర్తి అభినందించారు.


విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

ఫొటోగ్రాఫర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా వేముల

పెనుబల్లి, జనవరి 6: వీయం బంజరుకు చెందిన వేముల నర్సింహరావు రాష్ట్ర ఫొటోగ్రాఫర్స్ సంఘం ఉపాధ్యక్షునిగా శనివారం ఎన్నికయ్యారు. గత మూడు పర్యాయాలుగా ఫొటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడుగా ఎన్నిక కావడంతో ఆయన విశిష్ట సేవలను రాష్ట్ర కార్యవర్గానికి వినియోగించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించారు. వీయం బంజరులో సుజాత ఫొటోస్టూడియో నడుపుతూ జిల్లా సంఘం ఏర్పాటు చేసి జిల్లావ్యాప్తంగా ఫొటోగ్రాఫర్లను ఒకేతాటిపై తీసుకొచ్చి పలు సమస్యలపై పోరాడిన వేముల నర్సింహారావును రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎంపిక చేయడం పట్ల మండల ఫొటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు జిల్లెల ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. అలాగే జిల్లా సభ్యులు వేముల రవికుమార్, వత్సవాయి కనకచారి, గోదా శ్రీనులతో పాటు మండలంలోని పలు సంఘాల బాధ్యులు, పలు పార్టీల నాయకులు హర్షం వెలిబుచ్చారు.


వేముల నర్సింహారావు

వికలాంగ విద్యార్థుల ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

మామిళ్లగూడెం, జనవరి 6: జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదువుతున్న వికలాంగుల విద్యార్థుల నుంచి ఉపకార వేతనాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిణి ఆర్ వరలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2017-18 సంవత్సరానికి గాను 1నుంచి 10వ తరగతి చదువుతున్న అన్ని కులాలకు చెందిన శారీరక, అంధులు, చెవిటి, మూగ వికలాంగుల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు ఫారంతో పాటు సదరం ధ్రువీకరణ పత్రం, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు జిరాక్స్‌లతో పాటు 4పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, సంబంధిత హెచ్‌ఎం ద్వారా కార్యాలయంలో ఈనెల 20వ తేదిలోగా అందజేయాలన్నారు. 1 నుంచి 5వ తరగతి చదివే విద్యార్థులకు సంవత్సరానికి రూ. 700, 6నుంచి 8వ తరగతి వారికి రూ 1000, 9,10 వ తరగతి చదివే విద్యార్థులకు గాను రూ 1820 చొప్పున ఉపకార వేతనాలు అందించడం జరుగుతుందన్నారు. దరఖాస్తుల కోసం నగరంలోని జిల్లా స్త్రీ శిశు, వయోవృద్ధుల, వికలాంగులశాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

కస్తూర్బా గాంధీ పాఠశాలలో అటెండర్ తొలగింపు

కూసుమంచి, నమస్తే తెలంగాణ, జనవరి 6: మండలంలోని కస్తూర్భాగాంధీ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న అటెండర్ రాంబాయిని తొలగిస్తున్నట్లు డీఈవో వాసంతి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గతేడాది కస్తూర్భాగాంధీ పాఠశాలలో ఖాళీగా ఉన్న అటెండర్ పోస్టుకు దరఖాస్తు చేసుకున్న వారిలో రాంబాయిని ఎంపిక చేయగా, స్కూల్ యజమాన్యం కమిటీ సభ్యులు ఆమె ఎంపిక పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఎంసీ కమిటీ తెలియకుండా ఎంపిక జరిగిందని, ఆమె ఎంపిక విషయంలో అవకతవకలు జరిగాయని ఎస్ఎంసీ కమిటీ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన కలెక్టర్ విచారణ చేపట్టాలని డీఈవోకు ఆదేశించారు. దీంతో డీఈవో రాంబాయి ఎంపిక విషయంపై విచారణ చేపట్టారు. దీంతో రాంబాయి ఎంపిక విషయంలో తప్పిదాలు జరిగాయని నిర్ధారించిన డీఈఓ ఆమెను విధుల నుంచి తొలగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేస్తూ కస్తూర్బా గాంధీ పాఠశాలకు లేఖ రాశారు.

రిటైర్ ఉద్యోగులు జీవనప్రమాణ పత్రం అందజేయాలి

సత్తుపల్లి రూరల్: సత్తుపల్లి ఎస్టీఓ పరిధిలోని ప్రభుత్వ పింఛనర్లు, కుటుంబ పింఛనుదారులందరూ గతంలో సమర్పించిన లైఫ్ సర్టిఫికెట్ విధంగా కాకుండా ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన బయోమెట్రిక్ విధానం ద్వారా ఫిబ్రవరి నెలాఖరు లోపు ప్రమాణ పత్రాన్ని స్థానిక ఎస్టీఓలో సమర్పించాలని రిటైర్డు ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డీవీ.రాఘవులు, ఎంఎస్ఆర్.శర్మలు తెలిపారు. పింఛను దారులందరూ మీ సేవా కేంద్రానికి వెళ్ళి బయోమెట్రిక్ విధానం ద్వారా వేలిముద్ర వేసి ఈసేవా వారు ఇచ్చే జీవనప్రమాణ పత్రాన్ని ఎస్టీఓలో సమర్పించాలని వారు తెలిపారు.

ప్రతిష్టాత్మకంగా పువ్వాడ ప్రీమియర్ లీగ్..

- ఖమ్మంలో టీ-ట్వంటీ ఫార్మట్ క్రికెట్ టోర్నీ
- జనవరి 9వ తేదీ నుంచి 17వరకు పోటీలు
- ఫ్లడ్ లైట్ల వెలుగుల్లో డే అండ్ నైట్ మ్యాచ్‌లు
- ఖమ్మం,భద్రాద్రి జిల్లాల నుంచి బరిలోకి 12జట్లు

ఖమ్మం స్పోర్ట్స్ జనవరి 6 : ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ దివంగత సోదరుడు పువ్వాడ ఉదయ్‌కుమార్ జ్ఞాపకార్థం ఖమ్మంలో 'పువ్వాడ ప్రీమియర్ లీగ్' (పీపీఎల్) క్రికెట్ పోటీలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. టీ-ట్వంటీ ఫార్మట్‌లో ఈ టోర్నీ జరగనుంది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సహకారంతో ఖమ్మం జిల్లా క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న ఈపోటీలకు 'పువ్వాడ ప్రీమియర్ లీగ్' అని నామకరణం చేశారు. జనవరి 9నుంచి 17వ తేదీ వరకు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల స్థాయి క్రికెట్ లీగ్ పోటీలు జరుగనున్నాయి. నగరంలోని సర్ధార్ పటేల్ స్టేడియంలో ఫ్లడ్‌లైట్ల వెలుగుల్లో డే అండ్ నైట్ మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల నుంచి 12స్థాయిగల జట్లు పోటీ పడనున్నారు. ఆయా జట్లకు పలు ప్రయివేట్ కంపెనీలు ప్రాంచైజీలుగా వ్యవహరిస్తున్నారు. ఖమ్మం, కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం, ఇల్లెందు జోన్లకు చెందిన జట్లను ఇప్పటికే ఎంపిక చేసారు. ఒక్కో జట్టుకు మొత్తం 16మంది క్రీడాకారులు ప్రాతినిధ్యం వహిస్తారు. ఖమ్మం, భద్రాద్రి జిల్లాల జట్లలో పదిమంది క్రీడాకారులు తప్పనిసరిగా స్థానికులే ఉండాలి, మిగతా ఆరుగురు క్రీడాకారులు ఇతర జిల్లాల నుంచి ఆయా జట్లుకు ప్రాతినిధ్యం వహించవచ్చు. మ్యాచ్ జరిగే సందర్భంలో మొత్తం 11 మంది క్రీడాకారుల్లో ఏడుగురు స్థానికులు, మిగిలిన నలుగురు స్థానికేతరులు జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారు. ఖమ్మంలోని సర్ధార్ పటేల్ స్టేడియంలో తొమ్మిది రోజులపాటు లీగ్ కమ్ నాకౌట్ మ్యాచ్‌లు జరుగుతాయి. పోటీల్లో గెలుపొందిన జట్లకు నగదు బహుమతులు, ప్రతిమ్యాచ్‌లో క్రీడాకారులకు మ్యాన్‌ఆఫద మ్యాచ్ అవార్డు ఇవ్వబడుతుంది. ఖమ్మం, కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం, ఇల్లెందు పట్టణాల ప్రజలకు పీపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లను టీవీల్లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా అందించేందుకు నిర్వహకులు ప్రయత్నిస్తున్నారు.



క్రీడాకారులకు ఇచ్చే దుస్తులను ప్రదర్శిస్తున్న అతిథులు

క్రీడాకారులకు దుస్తులు బహుకరించిన నిర్వాహకులు...

ఖమ్మం జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనవరి 9 నుంచి 17వ తేదీ వరకు ఖమ్మం సర్ధార్ పటేల్ స్టేడియంలోజరగనున్న డే అండ్ నైట్ క్రికెట్ మ్యాచ్‌ల్లో ప్రాతినిధ్యం క్రీడాకారులకు శనివారం క్రీడా దుస్తులను బహుకరించారు. టోర్నీ నిర్వాహకులు మసూద్ నేతృత్వంలో ఖమ్మం ఆర్అండ్‌బీ గెస్టహౌస్‌లో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏసీపీ గణేష్, కేంఎసీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళీప్రసాద్, కార్పోరేటర్లు కమర్తపు మురళీ, పగడాల నాగరాజు, 'స్పర్శ' భాస్కర్, కమిటీ సభ్యులు ఫారూక్, సందీప్, రాము, నాని, మమ్ము, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాములోరి ముక్కోటి ఆదాయం రూ.40 లక్షలు

భద్రాచలం, నమస్తే తెలంగాణ, జనవరి 6 : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం సన్నిధిలో నిర్వహించిన శ్రీవైకుంఠ ఏకాదశి అధ్యయన మహోత్సవాల్లో ఈ ఏడాది రాములోరి ఆదాయం బాగా పెరిగింది. గత ఏడాదితో పోల్చితే అదనపు ఆదాయం లభించడం గమనార్హం. ఈఏడాది రూ.40.29 లక్షల ముక్కోటి ఆదాయం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానానికి లభించింది. 2016-17 సంవత్సరంలో రూ.33లక్షల 26వేల 595లు ముక్కోటి ఆదాయం లభించగా, ఈ ఏడాది అదనంగా రూ.7,03,085 ఆదాయం వచ్చింది. శ్రీవైకుంఠ అధ్యయన మహోత్సవాల్లో భాగంగా డిసెంబర్ 28న తెప్పోత్సవం. 29న శ్రీవైకుంఠ ఉత్తర ద్వారదర్శనం నిర్వహించారు. ఈవేడుకలో ముక్కోటికి విక్రయించిన టికెట్ల ద్వారా రూ.21,52,250 ఆదాయం లభించింది. రూ.1000 వీవీఐపీ టికెట్లు మొత్తం 1100 విక్రయించారు. దీనిద్వారా రూ.11 లక్షల ఆదాయం వచ్చింది. రూ.500 టికెట్లు 1843 విక్రయించగా వాటిద్వారా రూ.9,21,500 ఆదాయం లభించింది. రూ.250 విలువగల 523టికెట్లు విక్రయించగా రూ.88 వేల ఆదాయం వచ్చింది. డిసెంబరు 27నుంచి 29వరకు మూడురోజుల పాటు ప్రసాదాల విక్రయం ద్వారా రూ.18,77,430 ఆదాయం లభించింది. ఈ ఏడాది ముక్కోటి ఆదాయం గణనీయంగా పెరగడం దేవస్థానానికి కలిసొచ్చింది. ముక్కోటికి ఖర్చు కూడా దేవస్థానం బాగానే చేసింది.

రంగురంగుల ముగ్గులు...
ఆనందాల హరివిల్లులు

పలు డివిజన్‌లలో విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన ఎంపీ, ఎమ్మెల్యే



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ దంపతులు

ఖమ్మం సిటీ, జనవరి 6 : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 17, 18, 19, 20, 21 డివిజన్‌లలో నిర్వహించిన ముగ్గులపోటీల్లో మహిళలు పెద్దఎత్తున హాజరై ఇలపై వేసిన ముగ్గులు రంగురంగుల ఆనందాల హరివిల్లులుగా దర్శనమిచ్చాయి. ఈ మేరకు నాల్గవ రోజు 17నుంచి 21వ డివిజన్‌లలో ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్యే సతీమణి పువ్వాడ వసంతలక్ష్మిలు పాల్గొన్నారు. అనంతరం ముగ్గుల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి డివిజన్‌లో మహిళలు ఎంతో ఉత్సాహంగా ముగ్గుల పోటీల్లో పాల్గొనటం చూసి ఎంతో ఆనందంగా ఉందన్నారు. ముగ్గులు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల్లో భాగంగా తెలంగాణకు కట్టుబొట్టును అందించే ప్రాచీన గుర్తింపుగా నిలిచిందన్నారు. ముగ్గులు తెలంగాణకు ప్రత్యేకత ఉందన్నారు. దాన్ని కొనసాగింపుగా నేడు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్న తరుణంలో తెలంగాణ సంప్రదాయాలు ముందుకు తీసుకుపోతున్నారని అందులో భాగంగానే బతుకమ్మలు, ముగ్గులు తదితర అంశాలను ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. అనంతరం ఆయా డివిజన్‌లలో విజేతలుగా నిలిచిన మొదటి, రెండవ, మూడవ బహుమతులతో పాటు ప్రతి డివిజన్‌లో 150మందికి కన్సోలేషన్ బహుమతులు అందజేస్తున్నట్లు చెప్పారు. వివిధ డివిజన్‌లలో గెలుపొందిన అభ్యర్థులు ఈనెల 12వ తేదీన మెగా ముగ్గుల పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా ద్విచక్ర వాహనం(స్కూటీ), రెండవ బహుమతి బంగారు గొలుసు, మూడవ బహుమతి వెండి డిన్నర్ సెట్‌ను ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, హనుమాన్, దాదె ధనలక్ష్మి, పునుకొల్లు నీరజ, మీరాబేగం, మహిళా నగర అధ్యక్షురాలు కొల్లు పద్మ, కీసర పద్మజారెడ్డి, బచ్చు విజయ్‌కుమార్, గోళ్ల వెంకట్, సతీష్, మహిబూబ్‌అలీ, సాయి తదితరులు పాల్గొన్నారు.